# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక

ప్రచురణ:కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 342 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, బుదవారం 28-01-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




**సంతోష్ కుమార్‌కు నోటీసులు.. రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు ఫైర్**



**బీసీ కార్డు వాడినంత మాత్రాన అమాయకుడైపోతాడా?**

## కోట్ల రూపాయల యాడ్ ను
# తిరస్కరించిన పవన్ కల్యాణ్

**రూ. 40 కోట్ల ఆఫర్ ఇచ్చిన కంపెనీ**

పవన్ ను బ్రాండ్ అంబాసడర్ గా తీసుకోవాలనుకున్న టొబాకో కంపెనీ

ఆఫర్ ను తిరస్కరించిన పవన్ కల్యాణ్

పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ అంటే... లక్షలాది మంది యువతకు మోటివేషన్, ఆదర్శప్రాయమైన వ్యక్తి.



పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ అంటే... లక్షలాది మంది యువతకు మోటివేషన్, ఆదర్శప్రాయమైన వ్యక్తి. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా మిగతా 2లో

## ప్రభుత్వ ఆదాయానికి
# దారుణంగా గండి కొడుతున్నారు

**ఉచిత ఇసుక పథకం పచ్చి బూటకం**

రాత్రింబవళ్లూ ఇసుక దోపిడీ

అయిదు రెట్లకు మించి అధికధరలు

ఇసుక దోపిడీదారులకు ని పోలీసుల రక్షణ!

ప్రభుత్వ ధర కన్నా 5రెట్లకు పైగా అధిక వసూలు

యథేచ్ఛగా దోచుకుంటున్న కూటమి నాయకులు

ఆధారాలతో చూపిన కాకాణి గోవర్ధన్‌రెడ్డి



కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు ఆర్భాటంగా ప్రచారం చేసుకునే ఉచిత ఇసుక హామీ పెద్ద బూటకమని, ఆ పేరుతో కూటమి నాయకులు సహజ వనరులను దోచుకుని జేబులు నింపుకుంటున్నారని నెల్లూరు జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా 2లో

## ఏవియేషన్ చరిత్రలో ఒక మైలురాయి




- దేశీయ విమానయాన రంగంలో ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంగా మరో కీలక ముందడుగు పడింది.
- భారత్‌లోనే ప్రాంతీయ రవాణా విమానాలను తయారు చేయడానికి, దేశీయంగా సమగ్ర విమానయాన పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడానికి బ్రెజిల్‌కు చెందిన ప్రముఖ విమాన తయారీ సంస్థ ఎంబ్రేయర్ మరియు అదానీ డిఫెన్స్ ఏరోస్పేస్ సంస్థలు చేతులు కలిపాయి.
- ఈ మేరకు ఇరు సంస్థలు మంగళవారం ఒక కీలక అవగాహన ఒప్పందం పై సంతకం చేశాయి.

దేశీయ విమానయాన రంగంలో ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంగా మరో కీలక ముందడుగు పడింది. భారత్‌లోనే ప్రాంతీయ రవాణా విమానాలను తయారు చేయడానికి, దేశీయంగా సమగ్ర విమానయాన పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడానికి బ్రెజిల్‌కు మిగతా 2లో

## జోగి సోదరులను తప్పుడు
# కేసులతో అరెస్ట్ చేశారు

జోగి రమేష్, జోగి రామును తప్పుడు కేసులతో అరెస్ట్ చేశారని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అన్నారు.

"ధర్మవరంలో 70 శాతం కల్తీ మద్యం దొరుకుతోంది.

కల్తీ మద్యం తయారు చేసేది నీ జిల్లా నుంచే చంద్రబాబు.

జోగి రమేష్, జోగి రామును తప్పుడు కేసులతో అరెస్ట్ చేశారని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అన్నారు.



జోగి రమేష్, జోగి రామును తప్పుడు కేసులతో అరెస్ట్ చేశారని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అన్నారు. ఆయన మాజీ మంత్రి జోగి రమేష్‌ను కలిశారు. ఈ సందర్భంగా కేతిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం తప్పులను ఎత్తిచూపుతున్నందుకు 83 రోజులు జైల్లో పెట్టారని.. మిగతా 2లో

## పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేద్దాం...
# పడగొట్టినవి నిలబెడదాం

**పాలనలో టెక్నాలజీ వినియోగం పెంచాలి**


**డేటా ఆధారిత పాలనే లక్ష్యం**

**పూర్వోదయ నిధులతో సమగ్రాభివృద్ధి**

**గ్రామీణ రహదారుల నెట్ వర్క్, లాజిస్టిక్స్ అభివృద్ధిపై దృష్టి**

**500 లక్షల మెట్రిక్ టన్నుల ఉద్యాన ఉత్పత్తుల లక్ష్యంగా ప్రణాళికలు**

- 10 జిల్లాల్లో 20కు పైగా ఇరిగేషన్ ప్రాజెక్టుల పూర్తికి ప్రతిపాదనలు
- రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో ఉద్యానరంగ అభివృద్ధిపై సీఎం చంద్రబాబు సమీక్ష
- 2026ను 'టెక్నాలజీ డ్రివెన్ డిసిషన్ మేకింగ్ ఇయర్'గా మార్చాలని పిలుపు
- ప్రభుత్వ సేవల్లో కృత్రిమ మేధ వినియోగం పెంచాలని సీఎం ఆదేశం
- 'మన మిత్ర' ద్వారా ఇప్పటివరకు 1.43 కోట్ల మందికి సేవలు
- పాలనలో సాంకేతికతను విస్తృతంగా ఉపయోగించి, క్షేత్రస్థాయి ఉద్యోగులపై పని భారాన్ని తగ్గించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు.



గ్లోబల్ మార్కెట్లో డిమాండ్ కు అనుగుణంగా ఉద్యాన ఉత్పత్తులు పండించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు.

పాలనలో సాంకేతికతను విస్తృతంగా ఉపయోగించి, క్షేత్రస్థాయి ఉద్యోగులపై పని భారాన్ని తగ్గించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. డేటా ఆధారిత పాలనపై మరింత దృష్టి సారిస్తామని, 2026వ సంవత్సరాన్ని 'టెక్నాలజీ డ్రివెన్ డిసిషన్ మేకింగ్ ఇయర్'గా మార్చాలని ఆయన ఆకాంక్షించారు. అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో ఆర్టీజీఎస్?పై వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... సామర్థ్యం లేని ఉద్యోగులకు సరైన శిక్షణ ఇచ్చి, వారి పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ప్రభుత్వ పాలనలో ఎదురయ్యే అనేక సమస్యలను టెక్నాలజీతో సులభంగా పరిష్కరించవచ్చని అన్నారు. ముఖ్యంగా, ప్రభుత్వ సేవల్లో కృత్రిమ మేధ (ఏఐ) వినియోగాన్ని పెంచాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను (గ్రీవెన్సులు) ఏఐ ద్వారా వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. మిగతా 2లో

## రిపబ్లిక్ డే వేడుకల్లో రాహుల్, ఖర్గేలకు అవమానం జరిగింది



- బీజేపీ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యాన్ని గౌరవించడం చేతకాదన్న వైఎస్ షర్మిల
- దేశంలో బీజేపీ అనే చీకటి నుంచి కాంగ్రెస్ అనే వెలుగు ప్రజలకు కనిపిస్తుందని వ్యాఖ్య

రిపబ్లిక్ డే వేడుకల్లో ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలను అవమానించారని ఏపీపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రంగా విమర్శించారు. సోమవారం ఇందిరాభవన్?లో నిర్వహించిన సంఘటన్ సృజన్ అభియాన్ సమావేశంలో మిగతా 2లో

## బద్రీనాథ్, కేదార్‌నాథ్ ఆలయాల్లోకి హిందువులు కానివారిపై నిషేధం!


బద్రీనాథ్, కేదార్‌నాథ్, గంగోత్రి ఆలయాల్లోకి హిందువులు కానివారు ప్రవేశించకుండా నిషేధించే ప్రతిపాదన ఈ వారం చివరిలో ఆమోదం పొందే అవకాశం ఉందని ఆలయ కమిటీ అధికారి జనవరి 26న తెలిపారు.



బద్రీనాథ్, కేదార్‌నాథ్, గంగోత్రి ఆలయాల్లోకి హిందువులు కానివారు ప్రవేశించకుండా నిషేధించే ప్రతిపాదన ఈ వారం చివరిలో ఆమోదం పొందే అవకాశం ఉందని ఆలయ కమిటీ అధికారి జనవరి 26న తెలిపారు.అయితే, నాలుగు పవిత్ర క్షేత్రాలలో మిగతా 2లో


## ట్రంప్ 'టారిఫ్' పిడుగు: మరో దేశంపై ప్రతీకారం?

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో దేశంపై 'టారిఫ్' పిడుగు కురిపించారు. దక్షిణ కొరియా నుండి దిగుమతి అయ్యే ఆటోమొబైల్స్, కలప, ఫార్మాస్యూటికల్స్ ఉత్పత్తులపై టారిఫ్‌లను 25 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించారు.



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో దేశంపై 'టారిఫ్' పిడుగు కురిపించారు. దక్షిణ కొరియా నుండి దిగుమతి అయ్యే ఆటోమొబైల్స్, కలప, ఫార్మాస్యూటికల్స్ మిగతా 2లో

## 'మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అత్యంత దుర్మార్గం'



- రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం అత్యంత దుర్మార్గం
- పేద ప్రజలను వైద్య విద్యకు దూరం చేసేందుకు చంద్రబాబు ప్రైవేటీకరణ చేస్తున్నారు. మిగతా 2లో

## విజయవాడ కార్పొరేషన్ లో రాక్షసపాలన



- కూటమి ప్రభుత్వ ఏర్పాటుతో రాష్ట్రంలో రాక్షస పాలన ముగిసింది. కానీ విజయవాడలో మాత్రం ఇంకా కొనసాగుతోందని విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని (శివనాథ్) అన్నారు.
- విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొవులైన శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్లను కుటుంబ సమేతంగా ఆయన మంగళవారం దర్శించుకున్నారు.

కూటమి ప్రభుత్వ ఏర్పాటుతో రాష్ట్రంలో రాక్షస పాలన ముగిసింది. కానీ విజయవాడలో మాత్రం ఇంకా మిగతా 2లో

## కలిసికట్టుగా పనిచేస్తే దేశంలోనే ఆదర్శ
# నియోజకవర్గంగా మంగళగిరి

**టీడీపీ బలం, బలగం కార్యకర్తలే : మంత్రి నారా లోకేశ్**

**బ్రాండ్ అంబాసిడర్ సీబీఎన్**

**కలిసికట్టుగా ముందుకు తీసుకెళ్తున్నారు**

**మై టీడీపీ యాప్ వినియోగించాలి**

- ఆత్మకూరులో నూతనంగా నిర్మించిన లూథరన్ చర్చిని ప్రారంభించిన మంత్రి
- దేవుడు పెట్టే పరీక్షలను జయించే శక్తిని కూడా ఇస్తాడని ఉద్బోధ
- కులమతాలకు అతీతంగా ఐక్యంగా పనిచేసి అభివృద్ధి సాధిద్దామన్న లోకేశ్
- కష్టాల్లో ఉన్న తోటివారికి అండగా నిలవాల్సిన బాధ్యత మనపై ఉందని వ్యాఖ్య

టీడీపీ బలం.. బలగం కార్యకర్తలేనని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్లమెంట్ కమిటీ వర్క్ షాప్‌లో ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం ఎన్టీఆర్ ఏ ముహూర్తంలో పార్టీ స్థాపించారో కానీ..దేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తలు ఒక్క తెలుగుదేశానికే సొంతం అన్నారు.

పుంగనూరు నియోజకవర్గంలో నామినేషన్ వేసేందుకు వెళితే పత్రాలు లాక్కున్నా కూడా మీసాలు మెలేసి, తొడగొట్టిన అంజిరెడ్డి తాత తనకు స్ఫూర్తి అన్నారు.

మాచర్ల నియోజకవర్గంలో వైసీపీ నాయకుల దాడిలో గాయపడి రక్తమోడుతున్నా చివరి ఓటు పడే వరకు పోలింగ్ బూత్ లో తెగువ చూపిన మంజుల, విజయవాడలో వైసీపీ గూండాల దాడిలో కంటిచూపు కోల్పోయినా జై తెలుగుదేశం అని నినదించిన చెన్నుపాటి గాంధీ తనకు ఆదర్శమన్నారు.




దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది టీడీపీనే అని మంత్రి అన్నారు. రూ. 2కే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, పటేల్, పట్వారీ వ్యవస్థ రద్దు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అన్న ఎన్టీఆర్ ప్రవేశపెట్టారని పేర్కొన్నారు.

టీడీపీ బలం.. బలగం కార్యకర్తలేనని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్లమెంట్ కమిటీ వర్క్ షాప్‌లో ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం ఎన్టీఆర్ ఏ ముహూర్తంలో పార్టీ స్థాపించారో కానీ..దేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తలు ఒక్క తెలుగుదేశానికే సొంతం అన్నారు. పుంగనూరు నియోజకవర్గంలో నామినేషన్ వేసేందుకు వెళితే పత్రాలు మిగతా 2లో

## బద్రీనాథ్, కేదార్‌నాథ్ ఆలయాల్లోకి హిందువులు కానివారిపై నిషేధం!

ఒకటైన యమునోత్రి ఆలయ కమిటీ ఈ విషయంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు.బద్రీనాథ్ కేదార్‌నాథ్ ఆలయ కమిటీ ఛైర్మన్ హేమంత్ ద్వివేది మాట్లాడుతూ.. ఆలయ ప్రాంతాలలోకి హిందువులు కాని వారి ప్రవేశాన్ని నిషేధించడంపై సాధువులు, తీర్థయాత్ర పూజారులు, స్థానికులు సహా అందరి మధ్య కమిటీ ఏకాభిప్రాయానికి వచ్చిందని చెప్పారు. గంగోత్రి ఆలయ కమిటీ ఇప్పటికే తన నిర్ణయాన్ని తీసుకుంది."ఈ వారం చివర్లో జరిగే ఆలయ కమిటీ బోర్డు సమావేశంలో ఈ ప్రతిపాదన అధికారికంగా ఆమోదించబడుతుంది, ఆ తర్వాత బద్రీనాథ్, కేదార్‌నాథ్ పుణ్యక్షేత్రాలలో ఈ నియమం అమల్లోకి వస్తుంది" అని ద్వివేది చెప్పారు."ఆది శంకరాచార్యుల కాలం నుండి హిందువులు కాని వారి ప్రవేశంపై నిషేధం అమలులో ఉంది. మన రాజ్యాంగం మన మతపరమైన ప్రదేశాలను నిర్వహించే హక్కును కూడా ఇస్తుంది" అని ఆయన అన్నారు."బద్రీనాథ్, కేదార్‌నాథ్ పుణ్యక్షేత్రాలు పర్యాటక ప్రదేశాలు కావు, విశ్వాస కేంద్రాలు. ఇవి ఆది శంకరాచార్యులు స్థాపించిన వేద కేంద్రాలు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 26 ప్రతి వర్గానికి దాని మతపరమైన వ్యవహారాలను నిర్వహించే హక్కును ఇస్తుంది" అని ఆయన అన్నారు.

## ట్రంప్ 'టారిఫ్' పిడుగు: మరో దేశంపై ప్రతీకారం?

ఉత్పత్తులపై టారిఫ్‌లను 25 శాతానికి పెంచుతున్నట్టు ప్రకటించారు. అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాన్ని అమలు చేయడంలో దక్షిణ కొరియా విఫలమైందని ఆయన ఆరోపించారు. 2025 జూలై 30న అధ్యక్షుడు లీ జే మ్యుంగ్‌తో తాను కుదుర్చుకున్న ఒప్పందాన్ని, అలాగే అక్టోబర్ 29న తన పర్యటనలో తాను చెప్పిన అంశాలను అక్కడి పార్లమెంటు ఇంకా ఎందుకు ఆమోదించలేదని ట్రంప్ ప్రశ్నించారు. దీనికి ప్రతిచర్యగా తాను సుంకాలను 15శాతం నుండి 25 శాతానికి పెంచుతున్నట్లు ట్రంప్ వెల్లడించారు. అమెరికాకు వాణిజ్య ఒప్పందాలనేవి అత్యంత ముఖ్యమని, తాము కుదుర్చుకున్న ప్రతి డీల్‌లోనూ ఒప్పందం ప్రకారం సుంకాలను తగ్గించామని అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు. తమ వాణిజ్య భాగస్వాములు కూడా అదే విధంగా వ్యవహరించాలని ఆశిస్తున్నట్లు ఆయన తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు. కాగా వాషింగ్టన్‌తో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం తమ ఎగుమతులపై అమెరికా టారిఫ్‌లను తగ్గించేలా నవంబర్ నుండి దక్షిణ కొరియా చర్యలు చేపడుతోంది. మరోవైపు, డేటా లీక్ కారణంగా అమెరికాకు చెందిన ఈ కామర్స్ సంస్థ 'కూపాంగ్'పై జరుగుతున్న దర్యాప్తు విషయంలో కూడా సియోల్ అధికారులు అమెరికా ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నారు.అమెరికాకు దక్షిణ కొరియా కీలక వాణిజ్య భాగస్వామిగా వ్యవహరిస్తోంది. ఏటా సుమారు $150 బిలియన్ల(సుమారు రూ. 12.5 లక్షల కోట్లు) విలువైన వస్తువులు అమెరికాకు ఇక్కడి నుండే దిగుమతి అవుతాయి.

## ఏవియేషన్ చరిత్రలో ఒక మైలురాయి

చెందిన ప్రముఖ విమాన తయారీ సంస్థ ఎంబ్రేయర్ మరియు అదానీ డిఫెన్స్ ఏరోస్పేస్ సంస్థలు చేతులు కలిపాయి.ఈ మేరకు ఇరు సంస్థలు మంగళవారం ఒక కీలక అవగాహన ఒప్పందం పై సంతకం చేశాయి. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఈ ఒప్పందం కుదిరింది.'ఉడాన్' పథకానికి కొత్త రెక్కలు ఈ సందర్భంగా మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. ఎంబ్రేయర్, అదానీ గ్రూప్ మధ్య జరిగిన ఈ ఒప్పందం భారతీయ ఏవియేషన్ చరిత్రలో ఒక మైలురాయి అని అభివర్ణించారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఉడాన్' పథకం లక్ష్యాలకు అనుగుణంగా, ప్రాంతీయ కనెక్టివిటీని మెరుగుపరచడంలో ఈ భాగస్వామ్యం కీలక పాత్ర పోషిస్తుందని ఆయన ట్విట్టర్ (ఎక్స్) వేదికగా పేర్కొన్నారు. 'ఇది కేవలం వ్యాపార ఒప్పందం మాత్రమే కాదు, భారత్ మరియు బ్రెజిల్ దేశాల మధ్య బలపడుతున్న వ్యూహాత్మక సంబంధాలకు నిదర్శనం. అదానీ ఏరోస్పేస్, ఎంబ్రేయర్ రూపంలో ఒక సరైన జోడీ కుదిరింది' అని మంత్రి వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందం ద్వారా భారత్‌లో ప్రాంతీయ రవాణా విమానాల కోసం 'ఫైనల్ అసెంబ్లీ లైన్' ఏర్పాటు చేయనున్నారు. ప్రారంభంలో అసెంబ్లీ లైన్‌ను ఏర్పాటు చేసి, దశలవారీగా విడిభాగాల తయారీలో స్వదేశీ పరిజ్ఞానాన్ని పెంచడంపై దృష్టి పెట్టనున్నారు. దేశీయంగా విమాన భాగాల తయారీ, ఎంఆర్ఓ సేవల ద్వారా ప్రపంచ విమానయాన సరఫరా గొలుసులో భారత్ పాత్రను బలోపేతం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో బ్రెజిల్ రాయబారి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కాగా, ఈ తయారీ యూనిట్‌ను ఎక్కడ ఏర్పాటు చేస్తారు, మొదటి విమానం ఎప్పుడు అందుబాటులోకి వస్తుంది అనే వివరాలను సంస్థలు ఇంకా వెల్లడించలేదు.

## రిపబ్లిక్ డే వేడుకల్లో రాహుల్, ఖర్గేలకు అవమానం జరిగింది

పాల్గొన్న ఆమె, బీజేపీ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యాన్ని గౌరవించడం చేతకాదని, రాజ్యాంగ విలువలను విస్మరిస్తోందని మండిపడ్డారు. నిండు సభలో మహాత్మా గాంధీ, డా. బీఆర్ అంబేద్కర్‌లను అవమానించారని షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యం, సోదరభావం కోసం రాహుల్ గాంధీ మూడు వేల కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేశారని గుర్తు చేశారు.దేశంలో బీజేపీ అనే చీకటి నుంచి కాంగ్రెస్ అనే వెలుగు ప్రజలకు కనిపిస్తుందని ఆమె వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో రాహుల్ గాంధీని ప్రధానిగా చూడబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. నిన్న కొన్ని రాష్ట్రాల డీసీసీలతో సమావేశాలు జరిగాయని, పార్టీని బలోపేతం చేయడమే ప్రధాన అజెండాగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు.ఏపీలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. తర్వాత ఉపాధి హామీ పథకం పేరు మార్పుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ప్రకటించారు. ఎంజి నరేగా యథావిధిగా కొనసాగించాల్సిందేనని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై పోరాడేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్?కు మంచి రోజులు రాబోతున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీలోనే నిజమైన స్వేచ్ఛ, ప్రజాస్వామ్య విలువలు ఉన్నాయని షర్మిల పేర్కొన్నారు. డీసీసీ నియామకాల్లో ఏపీలోనే కాక దేశవ్యాప్తంగా కూడా కొన్ని ఇబ్బందులు ఉన్నాయని వెల్లడించారు. ఆ సమస్యలన్నింటినీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లామని, జిల్లా అధ్యక్షులు పని చేయకపోతే వెంటనే తొలగిస్తామని స్పష్టం చేశారు.

## విజయవాడ కార్పొరేషన్ లో రాక్షసపాలన

కొనసాగుతోందని విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని (శివనాథ్) అన్నారు.విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొవులైన శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్లను కుటుంబ సమేతంగా ఆయన మంగళవారం దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనం అనంతరం వేద పండితుల ప్రత్యేక ఆశీర్వచనం పొందారు. అమ్మవారి ప్రసాదం, చిత్రపటం స్వీకరించారు. అమ్మవారి అనుగ్రహం ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని కోరుకున్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని.. వారికి ఆయురారోగ్యాలు కలగాలని అమ్మవారిని ప్రార్థించామన్నారు. రాష్ట్రం, దేశం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని అమ్మవారిని వేడుకున్నట్లు వెల్లడించారు.విజయవాడను అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ఎంపీ కేశినేని చిన్ని (ఖవంఱఅవఅఱ జష్ట్రఱఅఅఱ) అన్నారు. ప్రాంత అభివృద్ధి కోసం ఏడాదది క్రితమే డీపీఆర్ సిద్ధం చేశామన్నారు. కానీ కౌన్సిల్ లో డీపీఆర్ కు ఆమోదం లభించలేదన్నారు.

## 'మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అత్యంత దుర్మార్గం'

రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం అత్యంత దుర్మార్గం. పేద ప్రజలను వైద్య విద్యకు దూరం చేసేందుకు చంద్రబాబు ప్రైవేటీకరణ చేస్తున్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్లమెంట్లో గళం విప్పుతాం?'అని వైఎస్సార్?సీపీ రాజ్యసభ ఫ్లోర్ లీడర్ పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు.రేపటి నుంచి పార్లమెంట్? సమావేశాలు ప్రారంభం కానున్న తరుణంలో మంగళవారం ఢిల్లీలో ఆల్? పార్టీ మీటింగ్? జరిగింది. ఈ సమావేశంలో ఫ్లోర్ లీడర్లు మిథున్ రెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్?లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లి సుభాష్? చంద్రబోస్? మీడియాతో మాట్లాడారు. 'అమరావతికి మేము వ్యతిరేకం కాదు.అమరావతికి భూములు ఇచ్చిన రైతుల ప్రయోజనాలు కాపాడాలని బిల్లులో పెడితే మద్దతు ఇస్తాం. రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం అత్యంత దుర్మార్గం. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్లమెంట్లో గళం విప్పుతాం. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును చంద్రబాబు మూలన పడేశారు. దానికి నిధులు కేటాయించకుండా రాయలసీమ ప్రజలను మోసం చేస్తున్నారు. ఏపీ అప్పుల కుప్పగా మారిపోయింది.నిర్దేశించిన సీలింగ్?కు మించి 69 శాతం ఎక్కువగా అప్పులు చేశారు.అప్పుల తెచ్చిన నిధులను ఏం చేస్తున్నారు.కనీసం సంక్షేమ పథకాలను కూడా అమలు చేయడం లేదు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్?మెంట్? చేయడం లేదు. 8 త్రైమాసిక ఫీజులు చెల్లించలేదు. కనీసం హాస్టల్ బిల్లులు చెల్లించకపోవడంతో విద్యార్థులు పస్తులు ఉంటున్నారు. రైతులకు పంటల భీమా అమలు చేయడం లేదు.మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రానికి తగ్గించిన నిధులను కేంద్ర నుంచి తీసుకురావాలి.

## సంతోష్ కుమార్‌కు నోటీసులు..
## రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు ఫైర్

ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ మాజీ ఎంపీ సంతోష్ కుమార్‌కు సిట్ నోటీసులు జారీ చేయడంపై ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో సిట్ నోటీసులను రాజకీయ కక్ష సాధింపు కోసం ఒక ఆయుధంగా వాడుకోవడం పరిపాటిగా మారిందని ఆయన ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, దోపిడీని ఆధారాలతో సహా బయటపెట్టేందుకు బీఆర్ఎస్ నేతల బృందం రేపు సాయంత్రం గవర్నర్?ను కలవనున్న నేపథ్యంలో, ప్రజల దృష్టిని మరల్చేందుకే ఇవాళ మధ్యాహ్నం 3 గంటలకు హడావుడిగా సంతోష్ కుమార్‌కు నోటీసులు ఇచ్చారని హరీశ్ రావు విమర్శించారు.

## బీసీ కార్డు వాడినంత మాత్రాన అమాయకుడైపోతాడా?

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిన కల్తీ మద్యం కేసులో వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేశ్ బెయిల్ పై విడుదలైన సంగతి తెలిసిందే. తాజాగా ఆయనపై ప్రస్తుత మంత్రి వాసంశెట్టి సుభాష్ తీవ్ర విమర్శలు గుప్పించారు. బెయిల్?పై బయటకు వచ్చిన తర్వాత... తాను తప్పు చేయలేదని, ఏ ప్రమాణానికైనా సిద్ధమని జోగి రమేశ్ చేసిన వ్యాఖ్యలపై సుభాష్ స్పందిస్తూ... "కేసులో అడ్డంగా దొరికిపోయి... దొంగ ప్రమాణాలు చేస్తే ఎలా?" అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జోగి రమేశ్ మంత్రిగా ఉండి, వీధి రౌడీలా వ్యవహరించారని మండిపడ్డారు.

# పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేద్దాం... పడగొట్టినవి నిలబెడదాం

'మన మిత్ర' - వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రస్తుతం 878 రకాల ప్రభుత్వ సేవలను అందిస్తున్నామని, ఇప్పటివరకు 1.43 కోట్ల మంది ఈ సేవలను వినియోగించుకున్నారని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం వైద్యం, వ్యవసాయం, రెవెన్యూ, రహదారులు, ఆర్టీఏ, అగ్నిమాపక శాఖల పనితీరుపై కూడా సీఎం సమీక్షించి, అధికారులకు పలు సూచనలు చేశారు.గ్లోబల్ మార్కెట్లో డిమాండ్ కు అనుగుణంగా ఉద్యాన ఉత్పత్తులు పండించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. దానికి అనుగుణంగా అభివృద్ధికి ప్రణాళికలు చేపట్టాలని ఆదేశించారు. రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో 500 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పతులను పండించడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం సూచించారు. 10 జిల్లాలను ఉద్యాన రంగానికి కేంద్ర బిందువుగా చేపట్టే సమీకృత అభివృద్ధి ప్రణాళికలపై మంగళవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. పూర్వోదయ, సాస్కి, రాష్ట్ర ప్రభుత్వ నిధుల వినియోగంలో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఇదే సమయంలో సీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లోని ఇరిగేషన్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఇరిగేషన్ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని... చాలా వరకు ప్రాజెక్టులను పెండింగులో పెట్టేసిందని మంత్రులు నిమ్మల, పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. 10 జిల్లాల పరిధిలో ప్రాధాన్యతల వారీగా ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలని... అలాగే తక్కువ నిధులను కేటాయిస్తే త్వరగా పూర్తయ్యే ప్రాజెక్టులను తొలుత చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఈ ఏడాదిలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అలాగే గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్ట్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. గాలేరు-నగరి ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలను కడప వరకు తీసుకెళ్లే అంశంపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ దిశగా సుమారు 20కు పైగా ప్రాజెక్టులను అభివృద్ధి చేయాల్సి ఉంటుందని అధికారులు వివరించారు. మొత్తంగా ఈ ప్రాజెక్టుల ద్వారా కొత్తగా 8.87 లక్షల ఎకరాల ఆయకట్టు, అలాగే 4.30 లక్షల ఎకరాల స్థిరీకరణకు నీళ్లు అందించవచ్చని అధికారులు సీఎంకు తెలిపారు. సీమ ప్రాజెక్టులతో పాటు... ఉత్తరాంధ్ర జిల్లాల్లో కూడా ప్రాజెక్టులను చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలవరం ఎడమ కాల్వ పనులు పూర్తి అయితే గోదావరి జలాలను ఉత్తరాంధ్ర వరకు తీసుకెళ్లవచ్చన్నారు. అప్పుడు పోలవరం-వంశధార నదుల అనుసంధానం ప్రాజెక్టు చేపట్టవచ్చని సూచించారు. ఈలోగా ఉత్తరాంధ్ర ప్రాంతంలోని ప్రాధాన్యతల వారీగా నిర్మాణం చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో ఉద్యాన పంటల సాగు అపారంగా పెరిగే అవకాశం ఉందని మంత్రి అచ్చెన్నాయుడు అభిప్రాయపడ్డారు. అలాగే ఉద్యాన సాగు విస్తీర్ణాన్ని మూడేళ్లల్లో 8.41 లక్షల హెక్టార్ల నుంచి 14.41 లక్షల హెక్టార్లకు విస్తరించేలా ప్రణాళికలు చేపట్టినట్టు వివరించారు. రాయలసీమ ప్రాంతం ఉద్యాన ఉత్పత్తుల విషయంలో దేశంలోనే అగ్ర స్థానంలో ఉందని... ప్రపంచంలోనే అతిపెద్ద క్లస్టర్ గా రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాలను అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. దుబాయికి చెందిన డీపీ వరల్డ్ సంస్థ ఏపీలో ఉద్యాన క్లస్టర్ ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిందని ముఖ్యమంత్రి సమావేశంలో వెల్లడించారు.

10 జిల్లాల్లో ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయనున్న ఇరిగేషన్ ప్రాజెక్టుల వివరాలు:

- వెలిగొండ ప్రాజెక్ట్
- కొరిశపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం
- పాలేరు రిజర్వాయర్
- మల్లెమడుగు లిఫ్ట్-రిజర్వాయర్
- శ్రీ బాలాజీ రిజర్వాయర్
- కుప్పం బ్రాంచ్ కెనాల్
- పుంగనూరు బ్రాంచ్ కెనాల్
- మూలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం
- హంద్రీ-నీవా ప్రధాన కాల్వ పనులు
- అట్లూరుపాడు-మెర్లపాక ఎస్ఎస్ఎల్సీ
- నీవా బ్రాంచ్ కెనాల్ పనులు
- జీడిపల్లి-భైరవానితిప్ప లిఫ్ట్ ఇరిగేషన్ పథకం
- జీడిపల్లి-అప్పర్ పెన్నార్ ఎత్తిపోతలు
- అనంతలో కమ్యూనిటీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్
- మడకశిర బ్రాంచ్ కెనాల్ విస్తరణ పనులు
- పేరూరు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం
- కడప, కోడూరు వరకు గాలేరు-నగరి సుజల స్రవంతి
- అన్నమయ్య ప్రాజెక్టు పునరుద్ధరణ పనులు
- పశ్చిమ కర్నూలుకు నీళ్లిచ్చేలా వేదవతి-అలగనూరు-గాజులదిన్నె ప్రాజెక్టులు
- ఏడు జిల్లాల్లో 1011 మైనర్ ఇరిగేషన్ చెరువుల అభివృద్ధి

# కలిసికట్టుగా పనిచేస్తే దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరి

లాక్కున్నా కూడా మీసాలు మెలేసి, తొడగొట్టిన అంజిరెడ్డి తాత తనకు స్ఫూర్తి అన్నారు. మాచర్ల నియోజకవర్గంలో వైసీపీ నాయకుల దాడిలో గాయపడి రక్తమోడుతున్నా చివరి ఓటు పడే వరకు పోలింగ్ బూత్ లో తెగువ చూపిన మంజుల, విజయవాడలో వైసీపీ గూండాల దాడిలో కంటిచూపు కోల్పోయినా జై తెలుగుదేశం అని నినదించిన చెన్నుపాటి గాంధీ తనకు ఆదర్శమన్నారు. మెడపై కత్తిపెట్టి తమ నాయకుడి పేరు చెప్పమంటే.. జై చంద్రబాబు, జై టీడీపీ అని నినదించి ప్రాణాలు కోల్పోయిన తోట చంద్రయ్య తనకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది టీడీపీనే అని మంత్రి అన్నారు. రూ.2కే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, పటేల్, పట్వారీ వ్యవస్థ రద్దు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అన్న ఎన్టీఆర్ ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. దేశంలో అభివృద్ధి, సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ సీబీఎన్ అని కొనియాడారు. 75 ఏళ్ల వయసులో కూడా యువకుడిలా పనిచేస్తున్నారన్నారు. ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు సేవ చేయాలని నిత్యం ఆలోచించే వ్యక్తి సీఎం చంద్రబాబు అని స్పష్టం చేశారు. టీడీపీ నాయకుడు సంక్షేమం, అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ అయితే.. టీం 11 కల్తీ నెయ్యి, కోడికత్తి, కల్తీ మద్యానికి బ్రాండ్ అంబాసిడర్లని విమర్శించారు.కేంద్రంలో నరేంద్ర మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు, పవనన్న కలిసికట్టుగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని మంత్రి లోకేశ్ అన్నారు. విశాఖ ఉక్కును కాపాడుకోగలిగామని, అమరావతి పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. పోలవరం పనులు పరిగెడుతున్నాయని, విశాఖకు పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని వివరించారు. రైల్వేజోన్ ఏర్పాటు చేసుకున్నామని చెబుతూ త్వరలోనే కర్నూలుకు హైకోర్టు బెంచ్ తీసుకువస్తాం అన్నారు. కేంద్ర సహకారం లేకపోతే మనం అనుకున్న కార్యక్రమాలు చేయలేమని అందరూ గుర్తుపెట్టుకోవాలన్నారు. అభివృద్ధికి ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరమని స్పష్టం చేశారు.పార్టీ వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఒక కార్యకర్తగా పనిచేస్తున్నానని మంత్రి లోకేశ్ అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం సాయంతో పనిచేసే వారిని గుర్తిస్తున్నామని పేర్కొన్నారు. మై టీడీపీ యాప్ ను అందరూ వినియోగించాలని.. యాప్ ద్వారానే పార్టీ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు.అందరూ ఐక్యంగా, కలిసికట్టుగా పనిచేస్తే మంగళగిరి నియోజకవర్గాన్ని దేశంలోనే ఒక ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకోవచ్చని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. సోమవారం నాడు మంగళగిరి పట్టణంలోని ఆత్మకూరులో ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన క్రీస్తు కరుణాలయం (లూథరన్ చర్చి) ప్రతిష్టా మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కట్ చేసి నూతన చర్చిని ప్రారంభించడంతో పాటు, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం చర్చి ప్రాంగణంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "దేవుడు మనకు పరీక్షలు పెడతాడు. కానీ, ఆ పరీక్షలను జయించే శక్తిని కూడా ఆయనే మనకు ప్రసాదిస్తాడు. ఎవరూ ఊహించని విధంగా ఈ మందిరాన్ని పునర్నిర్మించుకోవడం గొప్ప విషయం. కష్టాల్లో ఉన్న మన తోటివారిని ఆదుకోవడం, వారికి అండగా నిలవడం మనందరి బాధ్యత" అని ఉద్బోధించారు. ఏడాదిలోపే చర్చి నిర్మాణాన్ని పూర్తి చేయాలన్న సంకల్పం నెరవేరిందని, పట్టుదలతో పనిచేసిన పునర్నిర్మాణ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. చేయి చేయి కలిపితే ఏదైనా సాధించవచ్చనడానికి ఈ నిర్మాణమే ఒక ఉదాహరణ అని కొనియాడారు. ఈ మందిర నిర్మాణంలో పాలుపంచుకునే అవకాశం దేవుడు తనకు కల్పించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.ఈ రోజుల్లో చిన్న చిన్న విషయాలకే యువత, విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. "పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చాయని కొందరు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇది చాలా బాధాకరం. దేవుడు పెట్టే పరీక్షలను సంకల్ప బలంతో జయించాలి" అని ఆయన హితవు పలికారు. తన రాజకీయ జీవితాన్ని ఉదాహరణగా చూపుతూ, "2019లో మంగళగిరిలో పోటీ చేసి ఓటమి పాలయ్యాను. అయినా నేను భయపడలేదు. మరింత కసితో పనిచేసి ప్రజలకు దగ్గరయ్యాను. ఓటమిని ఒక పరీక్షగా స్వీకరించి ముందుకు సాగాను" అని గుర్తుచేశారు. కులాలు, మతాలు వేరైనా అందరం కలిసికట్టుగా ముందుకు సాగుతూ కష్టాలను ఎదుర్కొందామని, దేవుడి ఆశీస్సులతో మంగళగిరిని అభివృద్ధి చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, ఏపీఐఐసీ డైరెక్టర్ కనికళ్ల చిరంజీవి, ఏఈఎల్సీ అడ్మినిస్ట్రేటర్ పి.యస్ జోసఫ్, రైట్.రెవరెండ్ డాక్టర్ ఎస్.జే బాబూరావు, రెవరెండ్ డాక్టర్ కొడాలి విజయ్, రెవరెండ్ జే.ఏసురత్నం, సంఘ పెద్దలు, పాస్టర్లు, క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మంత్రి అందరితో కలిసి ఫోటోలు దిగారు.టీవీ సీరియల్‌లా సాగుతోందని ధ్వజమెత్తారు. అసలైన నిందితులను వదిలేసి కేసుతో సంబంధం లేని ప్రతిపక్ష నేతలను విచారణకు పిలవడం కేవలం రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని విమర్శించారు.

# కోట్ల రూపాయల యాడ్ ను తిరస్కరించిన పవన్ కల్యాణ్

భారీ ఫాలోయింగ్ ఉన్న ఆయన, తన నిర్ణయాల్లో ఎప్పుడూ జాగ్రత్తగా ఉంటారు. తన ఆలోచనలకు, నమ్మే సిద్ధాంతాలకు అనుగుణంగానే తాజాగా ఆయన రూ.40 కోట్ల టొబాకో బ్రాండ్ యాడ్ ఆఫర్?ను సింపుల్‌గా తిరస్కరించి అందరినీ మెప్పించారు.వివరాల్లోకి వెళితే, ఒక ప్రముఖ టొబాకో కంపెనీ పవన్ కల్యాణ్‌ను బ్రాండ్ అంబాసిడర్‌గా తీసుకోవాలని భావించి, ఆయనకు భారీ ఆఫర్ ఇచ్చింది. రూ.40 కోట్లు ఇవ్వడానికి సిద్ధపడింది. కానీ పవన్ కల్యాణ్ ఒక్క నిమిషం కూడా ఆలోచించకుండా "నో" చెప్పేశారు. ఆయనకు టొబాకో, సిగరెట్ వంటి హానికర ఉత్పత్తుల యాడ్‌లు చేయడం అసలు ఇష్టం లేదు. ఎందుకంటే ఆయన యువత ఆరోగ్యం, శ్రేయస్సు గురించి ఎప్పుడూ స్పృహతో ఉంటారు. ఈ నిర్ణయం తర్వాత సోషల్ మీడియాలో "మా హీరో కోట్లు ఇచ్చినా తప్పు చేయడు" అనే కామెంట్స్ వెల్లువెత్తుతున్నాయి. పవన్ కల్యాణ్ ఇప్పటికే ఆరోగ్యం, యోగా, ఫిట్?నెస్?పై అవగాహన కల్పించే కార్యక్రమాల్లో భాగస్వామి అవుతున్నారు.అక్రమాలను అడ్డుకోవడం! ఏసీ గదుల్లో కూర్చుని రాజకీయాలు నడిపే రోజులు పోయాయి.. ఇకపై ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో చురుగ్గా నిలబడాల్సిందే. బీజేపీని ఎదుర్కోవాలంటే కేవలం ప్రసంగాలు సరిపోవు.. బూత్ స్థాయి పోరాటమే శరణ్యం'అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. హరియాణాలోని కురుక్షేత్రలో జరిగిన పార్టీ శిక్షణ శిబిరంలో ఆయన 2029 ఎన్నిక లను దృష్టిలో ఉంచుకుని కార్యకర్తలకు తగు హెచ్చరి కలు చేశారు. బీజేపీ అధికార బలంతో వ్యవస్థలను హైజాక్ చేస్తోందంటూ ఆయన.. 'కాంగ్రెస్? నాయకులు ఇకపై యుద్ధం చేయాల్సింది వేదికలపై కాదు, ఓటరు జాబితాలపై'అని స్పష్టం చేశారు.బీజేపీ గెలుపు గురించి రాహుల్‌గాంధీ మాట్లాడుతూ, 'వాళ్లు కేవలం ప్రచారంతో గెలవడం లేదు. అధికార యంత్రాంగాన్ని వాడుకుని ఓటరు లిస్టుల ను ట్యాంపర్ చేస్తున్నారు. ప్రభుత్వ వ్యవస్థలను గుప్పెట్లో పెట్టుకున్నారు. అందుకే మన నిఘా బూత్ స్థాయి నుంచే మొదలుకావాలి. ప్రతీ గల్లీలో పహారా కాయాలి. నిరుద్యోగం, రైతు సమస్యలు, ధరల పెరు గుదల వంటి అంశాలను ఆయుధాలుగా మలుచు కుని జనంలోకి వెళ్లాలి'అని పిలుపునిచ్చారు. బీజేపీ పాలనా తీరుపై రాహుల్ గాంధీ నిప్పులు చెరిగారు. ప్రధాని మోదీ, బీజేపీ నేతలు ప్రజాస్వామ్యాన్ని కేవలం ప్రచారం, ఈవెంట్ల మయంగా మార్చేశారని ధ్వజమెత్తారు. 'ప్రకటనలు, ఆర్భాటాలతో ప్రజాస్వా మ్యం బతకదు. బీజేపీ ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని వాడుకుంటోంది. ఓటరు జాబితా నుంచి ఈవీఎంల నిర్వహణ వరకు ప్రతి చోటా వారి కనుసన్నల్లోనే పనులు జరుగుతున్నాయి. హరియా ణాలో ఓట్ల గల్లంతు, దొంగ ఓట్ల వ్యవహారమే ఇందుకు నిదర్శనం. అందుకే కాంగ్రెస్ కార్యకర్తలు ఇకపై ప్రతి గల్లీలో, ప్రతి బూత్‌లో కాపలాదారులుగా మారాలి. కేవలం ఓట్లు అడగడమే కాదు.. మన ఓట్లను కాపాడుకోవడం కూడా యుద్ధంలో భాగమే'అని రాహుల్? ఉద్బోధించారు.సొంత పార్టీలోని అంతర్గత కుమ్ములాటలు, పైరవీ రాజకీయాలపై రాహుల్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. వేదికపై ఉన్న సీనియర్? నేతలను ఉద్దేశించి పరోక్షంగా చురకలు అంటించారు. 'కొందరు నేతలు తమను తాము పార్టీ కంటే గొప్పవారని, తాము లేకపోతే పార్టీయే లేదని భ్రమపడుతున్నారు. అలాంటి వారి వెనుక తిరగడం, వారి కోటరీలలో చేరడం జిల్లా అధ్యక్షులు మానుకోవాలి.

# ఉచిత ఇసుక పథకం పచ్చి బూటకం

నెల్లూరులోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధరల కన్నా 5 రెట్లకు పైగా అధిక ధరలు వసూలు చేస్తూ ఒక్కో ఇసుక రీచ్? నుంచి కూటమి ఎమ్మెల్యేలు నెలకు రూ.3 కోట్లకు పైగా దోచుకుంటున్నారని ఆరోపించారు. సూరాయపాలెం ఇసుక రీచ్?పై సమగ్ర పరిశీలన తర్వాతే మాట్లాడుతున్నట్లు వెల్లడించారు. నిబంధనలను బేఖాతర్? చేస్తూ విరివూరు ఇసుక రీచ్?లో అర్థరాత్రి, వేకువ జామున ఇసుక తవ్వి తరలిస్తున్న ఫొటోలను ఈ సందర్భంగా కాకాణి గోవర్ధన్?రెడ్డి ప్రదర్శించారు. ఇసుక అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయాన్ని క్యూఆర్? కోడ్? ద్వారా ఎలా దోచేస్తున్నదీ ఆయన వివరించారు.సీఎం చంద్రబాబుకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, ప్రకృతి సంపదను కొల్లగొడుతున్న ఇలాంటి వారికి బేడీలు వేసి నడిరోడ్డుపై నడిపించి తీసుకెళ్లాలని కాకాణి గోవర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఇసుకను అక్రమంగా దోచుకుంటున్న వారు దొరికితే అరెస్ట్? చేసి శిక్షించాల్సిన పోలీసులు మంత్రి పర్మిషన్? అడగడం ఏమిటని మండిపడ్డారు. పైగా కూటమి నాయకుల ఇసుక దందాను బయటపెట్టడానికి వెళ్తుంటే పోలీసులు అడ్డుకోవడం చూస్తుంటే కూటమి నాయకుల దందాకు కలెక్టర్, ఎస్పీ లైసెన్స్? ఇచ్చినట్లుగా ఉందని కాకాణి గోవర్ధన్? రెడ్డి అన్నారు.అధికార పార్టీ నాయకుల ధన దాహానికి సహజ వనరులు అడుగంటిపోతున్నాయి. నెల్లూరులో పెన్నా నదీ గర్భం శోకంతో అల్లాడిపోతుంది. ఉచిత ఇసుక పేరుతో స్థానిక ఎమ్మెల్యేలు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ జేబులు నింపుకుంటున్నారు. నదీగర్భంలోనే రోడ్లు నిర్మించి భారీ యంత్రాలతో ఇసుకను అక్రమంగా తవ్వి లారీలతో తరలిస్తున్నారు. పగలూ రాత్రీ తేడా లేకుండా పెన్నా నదిలో 10 మీటర్ల లోతు వరకు ఇసుకను తవ్వి టిప్పర్లు, లారీలతో తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. సెమీ మెకనైజ్డ్? రీచ్?లకు పొక్లెయినర్లకు అనుమతి లేదని తెలిసినా నిబంధనలు ఉల్లంఘించి ఇసుకను తరలించడమే కాకుండా, ప్రభుత్వం నిర్ణయించిన ధర కన్నా ఐదు రెట్లు అధిక ధరలకు ఇసుకను అమ్మేసుకుంటున్నారు.వైయస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ఇసుక టెండర్లు నిర్వహించి ఏడాదికి రూ.700 కోట్ల చొప్పున అయిదేళ్లలో రూ.3500 కోట్ల ఆదాయం తీసుకొస్తే, కూటమి ప్రభుత్వం వచ్చాక ఉచిత ఇసుక పేరుతో ఆ మొత్తాన్ని కూటమి నాయకులు దోచుకుంటున్నారు. ఒక్క సూరాయపాలెం ఇసుక రీచ్? ద్వారానే ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్?రెడ్డి రూ.100 కోట్లు దోపిడీకి స్కెచ్? వేశారని గతంలో నేను ఆరోపిస్తే, ఆయన తోసిపుచ్చారు. కానీ, ఆయన ఇప్పుడు ఏకంగా సాయి శ్రీనివాస్? అనే వ్యక్తికి చెందిన బ్యాంక్? అకౌంట్?కి వెళ్లేలా క్యూఆర్? కోడ్? ఏర్పాటు చేసి నేరుగా కోట్లు కొల్లగొడుతున్నారు. ఇసుక కొనుగోలు చేసిన వారికి ట్రిప్? షీట్? పేరుతో చేత్తో రాసిన స్లిప్? చేతిలో పెట్టి పంపిస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం నాలుగున్నర టన్నులు లోడ్?తో వెళ్లే ఒక ట్రాక్టర్?కి టన్నుకి రూ.68 చొప్పున రూ.300 లోపు వసూలు చేయాల్సి ఉంటే ఐదు రెట్లు అధికంగా రూ.1,250 వసూలు చేస్తున్నారు. పైగా ఉ. 6 గం. నుంచి సా. 6 గం. మధ్య మాత్రమే ఇసుక తవ్వకాలు చేపట్టాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ రేయింబవళ్లు పొక్లెయినర్లతో తోడేస్తున్నారు. ఓపెన్ రీచ్‌లలో ఏకంగా రైతులకు సాగు నీరు వెళ్లే కాలువలకు అడ్డంగా గట్టు కట్టి మరీ గ్రావెల్?తో రోడ్డేసి ఇసుక లారీలను రప్పిస్తున్నారు. జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్జీటీ) ఆదేశాలను బేఖాతరు చేసి మరీ విచ్చలవిడిగా ఇసుక దోపిడీ చేస్తున్నారు. ఇసుక అక్రమ తవ్వకాలతో ఏర్పడిన గుంతల్లో పడి అమాయకుల ప్రాణాలు పోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. చంద్రబాబు నాయుడికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఇసుక దోపిడీకి పాల్పడుతున్న వారిని నడిరోడ్డు మీద బేడీలు వేసి నడిపించాలి. సూరాయపాలెం ఇసుక రీచ్‌ను కేస్‌స్టడీగా తీసుకుని తెలుగుదేశం నాయకుల ఇసుక దోపిడీపై మేం కూలంకషంగా స్టడీ చేశాం. ఇసుక రీచ్? మీద నెలకు ఏకంగా రూ.3 కోట్లు దోచేస్తున్నారు. రూ.1400 వసూలు చేయాల్సిన టిప్పర్?కి ఏకంగా రూ.8 వేలు వసూలు చేస్తున్నారు.

# జోగి సోదరులను తప్పుడు కేసులతో అరెస్ట్ చేశారు

చంద్రబాబు సర్కార్ వచ్చిన తర్వాత తప్పుడు కేసులు పెట్టి అందరినీ ఇబ్బంది పెడుతోందని మండిపడ్డారు."జోగి రమేష్‌ను కలిసేందుకు ఆసుపత్రికి వెళ్లిన కుటుంబ సభ్యుల పైనా కేసు పెట్టారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఎలా ఉందో అంతా చూస్తున్నారు. మర్డర్లు చేసిన వారిపై కేసులు పెట్టడం లేదు. కోడిని, గొర్రెలను కోసిన వారి పై తప్పుడు కేసులు పెడుతున్నారు. అక్రమంగా జైళ్లకు పంపిస్తే రెట్టించిన ఉత్సాహంతో మావాళ్లు పనిచేస్తారు. కూటమి ప్రభుత్వం తప్పిదాల పై జోగి రమేష్ పోరాటం చేస్తూనే ఉంటారు."ధర్మవరంలో 70 శాతం కల్తీ మద్యం దొరుకుతోంది. కల్తీ మద్యం తయారు చేసేది నీ జిల్లా నుంచే చంద్రబాబు. బెల్టుషాపులు లేకుండా చేస్తానన్నావ్. కానీ ఇప్పుడు ఊరికి నాలుగు బెల్టు షాపులు ఉన్నాయి. వేలంపాటలో బెల్ట్ షాపులు పాడుకుంటున్నారు. గిట్టుబాటు కావడం కోసం కల్తీ మద్యం అమ్ముతున్నారు. కొద్ది రోజుల క్రితం కడప జిల్లాలో ఇద్దరు చనిపోయారు. మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్స్ కింద తన పై ఉన్న కేసును కొట్టేయించుకోవాలని చంద్రబాబు చూస్తున్నాడు. కేసు పెట్టిన వాసుదేవ రెడ్డి మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్స్. అదే వాసుదేవ రెడ్డి మరో కేసులో అప్రూవర్ అవుతాడు. ఇది కేసును ప్రభావితం చేయడం కాదా?. చంద్రబాబుపై ఉన్న కేసులను మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్స్ అని ఎలా తొలగిస్తున్నారు?.కేసులు పెట్టిన మీరే ఆ కేసులు తీసేయాలని కలెక్టర్లు, ఎస్పీల మీటింగ్?లో లోకేష్ చెప్పాడు. లా అండ్ ఆర్డర్ ఎంత వరస్ట్?గా ఉందో ఇంతకంటే నిదర్శనం ఏముంది?. మీరు ఎంతమందిని జైల్లో వేస్తారో.. అంతకు పదింతలు ప్రశ్నిస్తాం. కేసులు.. అరెస్టులు.. జైళ్లు మాకు కొత్త కాదు...ఇలాంటివి మేం చాలా చూశాం. తప్పుడు కేసులు కట్టే అధికారులు ఆలోచన చేయండి. మీరు కూడా ఇబ్బంది పడే పరిస్థితులు వస్తాయి. సన్నిహితులుగా ఉన్నారు.. ఫోటోలు ఉన్నాయని కేసులు పెట్టడం కాదు. అత్యాచారాలు చేసిన వారు లోకేష్‌తో దిగిన ఫోటోలు కూడా ఉన్నాయి. అలాంటప్పుడు లోకేష్‌ను కూడా ముద్దాయిగా చేరుస్తారా?. చట్టం అందరికీ ఒకటే కేసులు తీయించుకోవాలని చూస్తున్న ప్రయత్నంపై అప్పీల్?కు వెళతాం. నాయకులు చెప్పారని అధికారులు అక్రమ కేసులు పెడితే ఇబ్బంది పడతారు. మీకు చేతనైతే నకిలీ మద్యం ఎక్కడ దొరుకుతుందో అరికట్టండి. ఈ రోజు లడ్డూలో అలాంటిదేమీ లేదని తేలింది. తాము ఒకటి చేయాలనుకుంటే మరొకటి జరిగిందని కూటమి నేతలు బాధపడుతున్నారు.

## వైయస్ఆర్ సీపీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి

పాడేరు ఎమ్మెల్యే , అల్లూరి జిల్లా అధ్యక్షులు విశ్వేశ్వర రాజు.



**జి.మాడుగుల, జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల మండలంలో వైసీపీ అధ్యక్షుడు మాత్యకొండబాబు అధ్యక్షతన వైయస్ఆర్ సీపీ సంస్థాగత నిర్మాణ సమావేశం మంగళ వారం నిర్వహించారు. శాసన సభ్యులు అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డి పార్టీ సంస్థాగత నిర్మాణం తీసుకున్న నిర్ణయం మనకు చాలా ముఖ్యమైన విషయం అని అన్నారు. కూటమి నాయకులు చేస్తున్న మోసాలు బండారం బయటపెడుతుంటే వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు. సోషల్ మీడియా మిత్రులకు భయభ్రాంతులకు గురి చేస్తూ లేని పోనీ కేసులు పెడుతూ రాష్ట్రం మొత్తం రాక్షస పరిపాలన చేస్తున్నారని అన్నారు. ఎవ్వరు భయపడకండి మళ్లీ వచ్చేది మన ప్రభుత్వం అని జోస్యం చెప్పారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు భవిష్యత్ లో తోడుగా ఉంటామని తెలియచేశారు. అలాగే కమిటీ నిర్మాణం పూర్తయిన తర్వాత అందరికి ఇన్సూరెన్స్ మరియు ఐడీ కార్డ్స్ అందించే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నుర్మాని మత్యకొండం నాయుడు, వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, పాడేరు అరకు నియోజకవర్గాల పరిశీలకులు ఏడువాక సత్యారావు, స్థానిక సర్పంచ్ కిముడు రాంబాబు, స్థానిక ఎంపీటీసీ మత్స్య రాస విజయ కుమారి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తెడబరికి సురేష్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి కూడా సురేష్ కుమార్, సర్పంచుల పోరం అధ్యక్షులు సురబంగి రామకృష్ణ,సోలభం సర్పంచ్ హనుమంతరావురావు తదితరులు పాల్గొన్నారు

## పవన్ కళ్యాణ్ ఆదర్శం గా తుమ్మలల్లి రమేష్ డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహణ

జగ్గంపేట లో ప్రతీ మంగళవారం తుమ్మలపల్లి రమేష్ సొంత ఖర్చులతో నిర్వహణ



**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట నియోజకవర్గం జగంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ కాంటీన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ జనసేన నాయకులతో కలిసి హాజరయ్యి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని ఆదర్శం గా తీసుకుని డొక్కా సీతమ్మ క్యాంటీన్ పేరుతో నిరుపేద ప్రజలకు భోజనాన్ని అందించే కార్యక్రమం నిర్వహిస్తున్నాను అని తుమ్మలపల్లి రమేష్ అన్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతుపవన్ కళ్యాణ్ గారిని స్ఫూర్తి గా తీసుకుని మా నాయకులు తుమ్మలపల్లి రమేష్ తన సొంత ఖర్చులతో ప్రతి మంగళవారం నిర్విరామంగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారని, సేవా కార్యక్రమాలను చేస్తున్నారని అన్నారు. ఈరోజు డొక్కా సీతమ్మ కాంటీన్ ద్వారా సుమారు 600 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మాదారపు వీరబాబు, కురుమల్ల నాగేశ్వరావు,అంకం ఓం కృష్ణ అడబాల వీరబాబు,తుమ్మల మనోజ్, స్వామి,సత్తి సోమరాజు, గాది నాగరాజు,రామకుర్తి శ్రీమన్నారాయణ, డ్రిల్ మాస్టారు,జగ్గంపేట నియోజకవర్గం జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అనంత లో 8వ అనంతపురం లో ఘనంగా షార్ట్ ఫిలిం ఫెస్టివల్ ప్రారంభ వేడుకలు





**అనంతపురం ( ఏబీ నెట్వర్క్) జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** అనంతపురం నగరంలోని ఖమీ ఫంక్షన్ హాల్?లో అనంతపురం షార్ట్ ఫిలిం ఫెస్టివల్ ఎనిమిదవ వార్షికోత్సవం ప్రారంభ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రూరల్ సీఐ శేఖర్, డాక్టర్ సుప్రజ, రవికాంత్ రమణ, రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మురళీధర్ రావు, రవీంద్రనాథ్ రెడ్డి, ప్రొఫెసర్ సుధాకర్ బాబు, ≂× హోన్నూరప్ప, తోట బాలన్న, నాగమల్లి ఓబులేసు తదితరులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ అవగాహనలో భాగంగా “నిర్లక్ష్యం” అనే లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. అలాగే సమాచార హక్కుపై రూపొందించిన లఘు చిత్ర పోస్టర్?ను ఆవిష్కరించారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ, అనంత షార్ట్ ఫిలిం ఫెస్టివల్ 8వ వార్షికోత్సవానికి దాదాపు 150 లఘు చిత్రాలు వచ్చినట్లు తెలిపారు. వివిధ కేటగిరీల్లో 50 వరకు బెస్ట్ షార్ట్ ఫిలిం అవార్డులు అందజేయనున్నట్లు నిర్వాహకులు రషీద్ భాష (అనంతపురం ఫిల్మ్ సొసైటీ అధ్యక్షులు) మరియు సభ్యులు, యాంకర్ రమేష్ వెల్లడించారు. అలాగే రెండు జిల్లాలకు చెందిన సోషల్ మీడియా తమ ప్రతిభను చాటుతున్న యూట్యూబర్ 20 మందికి, అత్యుత్తమ ప్రతిభ చూపించిన నటీనటులకు , సాంకేతిక నిపుణులకు 18 విభాగాల్లో ఈ నెల 31వ తేదీన అనంతపురం నగరంలోని రాంనగర్ 80 ఫీట్ రోడ్డులో ఉన్న రాజు గార్డెన్ నందు అవార్డు ఫంక్షన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లఘుచిత్ర నిర్మాతలు, దర్శకులు, నటీనటులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమంలో ఖమీ ఫంక్షన్ హాల్ అధినేత మేహేరాజ్ హుస్సేన్, రైస్ మిల్ భాష, ఘంటసాల రామయ్య, రాక్స్ రామాంజి, ఇంజనీర్ రిటైర్డ్ సుధాకర్ బాబు, జిల్లావ్యాప్తంగా సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఫైవ్ స్టార్,బజాజ్, ఇన్ఫినిటీ,ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల భారీ నుండి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బాధితులకు భద్రత కల్పించండి..!


ఫైనాన్స్ సంస్థలపై వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేయాలి...

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి.. ఎం.నాగేశ్వరరావు డిమాండ్...



**నందికొట్కూరు జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** సిపిఎం నాయకుడు డి. లక్ష్మణ్ పై దాడి చేసిన బజాజ్ ఫైనాన్స్ సమస్త సభ్యులపై వెంటనే కేసు నమోదు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. నాగేశ్వరావు డిమాండ్ చేశారు. మంగళవారం నందికొట్కూరు సిపిఎం కార్యాలయంలో సిపిఎం నాయకులు టి.గోపాలకృష్ణ తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఫైవ్ స్టార్, ఇన్ఫినిటీ,బజాజ్ ఫైనాన్స్ మరియు ఇతర ప్రవేట్ సంస్థలు పేదలు ఆర్థిక అవసరాల రిత్యా ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలను ఆశ్రయించి అప్పులు తీసుకున్న పాపానికి అప్పులు ఇచ్చిన మొత్తం కంటే పది రేట్లు అధిక వడ్డీలు వసూలు చేస్తున్నారని సకాలంలో కంతు చెల్లించకపోతే ఇండ్లకు తాళాలు వేయడం బెదిరించడం పోలీస్ స్టేషన్లో కేసు పెట్టడం దాడి చేయడం జరుగుతుందని ఇలాంటి అవమానాలు భరించలేక అనేకమంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వారు తెలియజేశారు. కావున కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం ప్రవేటు ఫైనాన్స్ సంస్థలపై ప్రభుత్వాలు స్పందించి క్రిమినల్ కేసులు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. నంద్యాలలో సిపిఎం పట్టణ కార్యదర్శి పి. లక్ష్మణ్ పై అన్యాయాన్ని ప్రశ్నించినందుకు దాడి చేయడం విచారకరమన్నారు.కావున దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని లేనియెడల ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు

## విద్య ఇంటర్నేషనల్ స్కూల్స్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుక




**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** చీరాల చల్లారెడ్డి పాలెం జాతీయ రహదారిలోని విద్య ఇంటర్నేషనల్ స్కూల్ లో గణతంత్ర దినోత్సవ వేడుక ఘనంగా జరిగింది కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్య విద్యాసంస్థల చైర్మన్ ఎన్ ప్రకాశరావు హాజరయ్యారు ఆత్మీయ అతిథులుగా గతంలో విద్యా విద్యా సంస్థలలో విద్యనభ్యసించి ఉన్నత స్థానంలో ఉన్న టిసిఎస్ సంస్థలో హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ విభాగాధిపతిగా పనిచేస్తున్న వి ,,భాను ప్రకాష్,, కాస్మటాలజిస్ట్ డాక్టర్. పి . శ్రీకాంత్ ,, రేణు ఫైబర్ ప్రైవేట్ లిమిటెడ్. ,,డైరెక్టర్ పి రవికుమార్ ,, వంశీ కన్స్ట్రక్షన్స్ అధినేత వి .మదన్ వంశీ , న్యాయవాది జీ.కే ఈశ్వరీ రెడ్డి లను ఆహ్వానించి,, సన్మానించారు ఈ కార్యక్రమంలో వారిని సన్మానించి పూర్వ విద్యార్థుల చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతుల అందచేశారు ఇటీవల నిర్వహించిన రంగవల్లుల పోటీలలో విజేతలు, ఒలంపియాడ్ పరీక్ష విజేతలు, ఇటీవల రాష్ట్రస్థాయిలో నిర్వహించిన కరాటే పోటీల్లో విజేతలకు పూర్వ విద్యార్థుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు కార్యక్రమంలో విద్య ఇంటర్నేషనల్ స్కూల్స్ చైర్మన్ ఎన్.ప్రకాశరావు, ఎం జె ఆర్ విద్య ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ రాధాకుమారి, ఎన్ పి ఆర్ ప్రిన్సిపాల్ అలీ సాహెబ్, మన ప్రిన్సిపాల్ షేక్ సుభాని, వైస్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, స్నేహలత, జాక్సన్, కోఆర్డినేటర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవడానికి ఉద్యమించుదాం

ఎం.కర్ణ సిపిఎం, నాయకులు, జూపాడు బంగ్లా.



**నందికొట్కూరు జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవడానికి మరో స్వసంత్ర పోరాటానికి పేదలు కష్టజీవులు శ్రామికులు సిద్ధం కావాలని సిపిఎం మండల కన్వీనర్ ఎం.కర్ణ పిలుపునిచ్చారు. మంగళవారం రోజు మండలంలోని పారుమంచాల,తంగడంచ తార్తురు.గ్రామాలలో ఉపాధి కూలీల వద్ద పోస్టర్ విడుదల చేసి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం సిపిఎం మండల కన్వీనర్ ఎం కర్ణ మాట్లాడుతూ 2005 కన్నా ముందు పేదలు కష్టజీవులు సిపిఎం వామపక్షాల నాయకత్వాన తిండైనా పెట్టాలి. పనైనా చూపాలి?అని పెద్ద ఎత్తున పోరాడుతున్న సందర్భంలో 2005లో సిపిఎం వామపక్షాల పార్లమెంటు సభ్యులు 64 ఎంపీలు ఉన్నందున పేదలకు కష్టజీవులకు శ్రామికులకు గ్రామీణ ప్రాంతాలలో 100 రోజుల గ్యారంటీ పని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం తీసుకురావడం జరిగిందని పేదలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఒక వరం లాంటిదని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి నేటి వరకు ఉపాధి పనులకు నిధులు తగ్గిస్తూ అనేక రకాల ఆంక్షలు విధిస్తూ రెండు పూటల పని విధానాన్ని తీసుకొస్తూ ఏకంగా 2025లో నూతనంగా మహాత్మా గాంధీని చంపిన వ్యక్తి జి రామ్ జి పేరుతో పథకంగా మార్పులు చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం రాష్ట్రాలపై బారాలు మోపుతూ పెత్తనం చెలాయిస్తుందని ఆరోపించారు పేదలకు శ్రామికులకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం మనిషికి గుండె ఎంత అవసరమో పేదలకు అంత అవసరం అని అందుకు ఈ చట్టాన్ని రక్షించుకోవాలని జి.రాంజీ నూతన చట్టాన్ని రద్దు చేయాలని ఇప్పటికే దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేదలను ఉపాధి శ్రామికులను కష్టజీవులను ఐక్యం చేసి కార్యక్రమాలు నిర్వహిస్తున్న మనీ.ఈ నిరసన కార్యక్రమాలలో పేదలో కష్టజీవులు ఉపాధి శ్రామికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎం రంగస్వామి,సీనియర్ నాయకులు ఎం బాలరాజు, సిఐటియు నాయకులు రాంబాబ, పుల్లయ్య ఉపాధి శ్రామికులు, పాల్గొన్నారు.

# పిసా చట్టం ఉల్లంఘనపై జాతీయ ఎస్టీ కమిషన్ జోక్యం రంగురాళ్ల క్వారీ లీజుపై విచారణకు ఆదేశాలు





**రంపచోడవరం, జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం బకులూరు గ్రామపంచాయతీ పరిధిలో పిసా చట్టాన్ని తుంగలో తొక్కుతూ రంగురాళ్ల క్వారీకి అనుమతి ఇవ్వడంపై జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ తీవ్రంగా స్పందించింది. ప్రజాభిప్రాయాన్ని పక్కన పెట్టి, గ్రామసభ తీర్మానం లేకుండానే సుమారు 95 ఎకరాల్లో రంగురాళ్ల క్వారీ నిర్వహణకు సత్యనారాయణ అనే వ్యక్తికి లీజు మంజూరు చేయడాన్ని సవాల్ చేస్తూ గ్రామస్తులు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీ లోని జాతీయ ఎస్టీ కమిషన్?కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన కమిషన్, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి ఏడు రోజుల్లో నివేదిక సమర్పించాలని అల్లూరి జిల్లా కలెక్టర్?కు, గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ (విజయవాడ) కు నోటీసులు జారీ చేసింది. నిర్ణీత గడువులో నివేదిక ఇవ్వకపోతే కమిషన్ ముందు హాజరు కావాల్సి ఉంటుందని కూడా స్పష్టం చేసింది. ఈ నోటీసులకు సంబంధించిన ప్రతులను పోస్టు ద్వారా అందుకున్నట్టు ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫిఫ్త్ షెడ్యూల్డ్ ప్రాంతాల్లో మైనింగ్ కార్యకలాపాలకు గ్రామసభ ఆమోదం, ఆదివాసుల అభిప్రాయ సేకరణ తప్పనిసరి అయినప్పటికీ, ఈ కేసులో ఆ నిబంధనలను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ప్రజలు ఏకగ్రీవంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ, స్థానిక మరియు జిల్లా స్థాయి అధికారులు రెవెన్యూ, మైనింగ్ శాఖల తప్పుడు నివేదికలతో ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టించారని విమర్శించారు. రంగురాళ్ల క్వారీ వల్ల పంట భూములు కోల్పోయే ప్రమాదం ఉందని, అటవీ ఆధారిత జీవన విధానంపై తీవ్ర ప్రభావం పడుతుందని బకులూరు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. కోట్ల రూపాయల విలువైన ఏజెన్సీ సంపదను నాన్? ట్రైబల్స్ బినామీ పేర్లతో దోచుకునే యత్నం జరుగుతోందన్న అనుమానాలను ఆయన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రజా వ్యతిరేక క్వారీ లీజును తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల అభిప్రాయాన్ని కాదని ప్రభుత్వాలు ముందుకెళ్తే, ప్రజాస్వామ్య మార్గంలో తగిన విధంగా బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. స్థానిక రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా పిసా చట్టాన్ని, ఏజెన్సీ నిబంధనలను గౌరవించాలని, లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించక తప్పదని కుంజ శ్రీను స్పష్టం చేశారు. బకులూరు పంచాయతీ ప్రజలకు అండగా ఆదివాసి సమాజం అంతా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

# శ్రీశైల లం మండలంలో ఓటు హక్కు ఉన్నవారికి పని కల్పించాలని ప్రజలు ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు!

**శ్రీశైలం మండలం జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** లింగాల గట్టు పరిధిలో కచ్చితంగా శ్రీశైలం మండల పరిధి అనా అధికారికంగా ఉన్నవారి ని గుర్తించి శ్రీశైలం మండలంలో! వీరి ఓట్లు ఉన్నాయా లేవా,పూర్తి వివరాలు తహసిల్దారు వారు తెలుసుకోవాల్సిందే? శ్రీశైలమండలం సున్నిపెంట లింగాల గట్టు శ్రీశైలం పరిధిలో ఆధార్ కార్డులు ఓటు హక్కు వేరేచోట ఉండి?ఇక్కడ భుక్తి కోసం పనిచేసే వ్యక్తులు అంతా ఇక్కడ శ్రీశైలం మండలం లో కాళీ చేయాల్సిందిగా ప్రజా సంఘాల నాయకులు ప్రజలు, కోరడమైనది!లింగాల గట్టు పరిధిలో కొంతమంది ఓటర్లు గా పేరు చెప్పుకొని లింగాల గట్టులో ఓటు హక్కు లేని వాళ్ళు కొంతమంది,!అదే కాకుండా సున్నిపెంట శ్రీశైలంలో కూడా కొంతమంది ఓటు హక్కు లేని వ్యక్తులు!అంతా,జీవనం కొనసాగిస్తున్నారు, కచ్చితంగా వీరి ఆధార్ కార్డులు పరిశీలించి వెంటనే వీరి గ్రామాలకు వీరిని తరలించే విధంగా చట్టానికి లోబడి వీరిపై రాజ్యాంగ,చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని స్థానిక ఎమ్మార్వో ని కోరడం జరుగుతుంది?, శ్రీశైల దేవస్థానంలో బ్రతుకుఉందని చెప్పి ఎవరంటే వారువస్తూనే ఉన్నారు కానీ ఓటు హక్కు శ్రీశైలం మండలంలో లేని వేల మంది,శ్రీశైలం మండలంలో ముఖ్యంగా లింగాల గట్టు ఫిషర్స్ రాజకీయాల పేరు చెప్పి జీవనం కొనసాగిస్తున్నారు, ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ గుర్తుపెట్టుకొని శ్రీశైలం మండలం లో ఓటు హక్కు కలిగిన వ్యక్తులకు శ్రీశైలం మండలంలో భూమి భుక్తి, లేదు కనుక ఇక్కడ ఓటు హక్కు ఉన్నవారే,జీవనం శ్రీశైలం మండలం లో కొనసాగించాలి ఇతర జిల్లాలు రాష్ట్రాల నుంచి నుంచి వచ్చే వారికి ఇక్కడ అవకాశం ఇవ్వము అనే ఒక సారాంశాన్ని,జిల్లా కలెక్టర్ మండల, తహసిల్దార్ శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే అట్లానే ఇది గమనించి జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే,వీరికి వీరి పరిధిలో భూములు ఓటు హక్కు అన్ని శ్రీశైలం పరిధిలో నే ఉన్నాయా లేదావేరే,ఊర్లలో ఉన్నా




య,మరి ఇక్కడ బ్రతికే ఎటువంటి భూమి లేని వ్యక్తి ఇక్కడ బ్రతకాల్సిన అవసరం ఉందా లేదా అని జిల్లా కలెక్టర్ శ్రీశైల దేవస్థానం ఈవో, అంతేకాకుండా స్థానిక ఎమ్మెల్యే కచ్చితంగా ఈ విషయాన్ని గమనించి ఓటు హక్కు శ్రీశైలమండలం లో ఉన్నవారికి ప్రాధాన్యత కలిగించాలని, ప్రజలు ప్రజా సంఘాల నాయకులు కోరడం జరుగుతుంది,

# గిరిజన సమస్యలపై అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించరా!

ఎం మాకవరం రోడ్డు సమస్య పరిష్కారం అయ్యేంతవరకు దీక్షలు

రెండో రోజుకు చేరిన సిపిఐ నిరాహార దీక్ష

అల్లూరి జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ



**కొయ్యూరు అల్లూరి జిల్లా జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** గిరిజన ప్రాంత సమస్యలపై అధికారులు యంత్రాంగం ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ అల్లూరు జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ డిమాండ్ చేశారు. మండలంలో నడుం పాలెం కూడలి లో ఎం మాకవరం రోడ్డు నిర్మాణానికి చేపట్టిన సిపిఐ పార్టీ నిరసన దీక్ష రెండవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో తాండవిస్తున్న వివిధ సమస్యలను గుర్తించి ప్రజా ఫిర్యాదులు పరిష్కార వేదికలో, ఉన్నతాధికారులు ప్రజా ప్రతినిధులు పర్యటనలో ఎన్నిసార్లు వారికి విన్నవించిన స్పందన శూన్యమని విమర్శించారు. గిరిజన ప్రాంతంలో డోలిమోహతలు లేని రహదారులు నిర్మిస్తామని ఈ ప్రాంతంలో పర్యటించిన పాలకులు హామీలు గుప్పిస్తున్నారు తప్ప అమలకు నోచుకోవడం లేదని దుయ్యబట్టారు. గిరిజన ప్రాంతంలో వారి అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేసిన నాయకులను అధికారులను గిరిజనులు ఎంతగానో గౌరవిస్తారని తెలిపారు కానీ నేటికీ మారుమూల ప్రాంతాల్లో రహదారులు లేని గ్రామాలు వందల సంఖ్యలో ఉన్నాయని వాటిని పట్టించుకునే నాధుడే కరువయ్యారని తెలిపారు. అలాగే గిరిజన ప్రాంతంలో విద్య వైద్యం రహదారులు త్రాగు సాగునీటికి గిరిజన ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. మండలంలో ఎం మాకవరం గ్రామానికి జాతీయ రహదారి నుండి 2 కి.మీ రోడ్డు నిర్మించాలని రెండు రోజులుగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తున్న అధికారుల్లోనూ పాలకుల్లోను స్పందన రాకపోవడం గిరిజన ప్రాంత ప్రజల పట్ల వారికున్న సిద్ధసుద్ధి ఏమిటో బయటపడిందని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి రహదారితో పాటు గిరిజన ప్రాంతంలోని మారుమూల గ్రామాల్లో రహదారులన్నీ తక్షణమే పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ నిరాహార దీక్షలో మండల సిపిఐ పార్టీ కార్యదర్శి బుల్లి సూరిబాబు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రవాడ దేముడు మాజీ ఎంపీటీసీ పొడుగు రత్నం మాకవరం సర్పంచ్ కూడా చిన్న తల్లి వైసిపి నాయకులు కూడా రాజబాబు పొడుగు సూరిబాబు, జీలుగు అచ్చురాజు వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు ధన్యము రాజు కనకరాజు ఆడాకుల మాజీ సర్పంచ్ కుడుముల రాజు మల్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## విద్యే మీ భవిష్యత్తుకు బలమైన పునాది : ఎమ్మెల్యే బుడ్డా







**వెలుగోడు, శ్రీశైలం జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం,వెలుగోడు విద్యే విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది అని శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. మంగళవారం వెలుగోడు మోడల్ స్కూల్ నందు జరిగిన వార్షికోత్సవ వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల జీవితం ప్రతి ఒక్కరి వ్యక్తిత్వంపైన పెద్ద ప్రభావం చూపుతుందని పుస్తకాలతో పాటు క్రీడలు, ఇతర విభాగాల్లోనూ సమాన ఆసక్తి పెంచుకొని ప్రతి అంశంలో నైపుణ్యం సాధించాలని, విద్యాభ్యాసంతో పాటు క్రమశిక్షణ, సేవాభావాన్ని పెంపొందించుకోవడంలో పిల్లలు ముందుండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి, సూచించారు. అంతకు ముందు ప్రధాన రహదారి నుంచి మోడల్ స్కూల్ వరకు నిర్మించ తలపెట్టిన నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు, విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.,,,,

## రాజవొమ్మంగి మండలంలో వైసీపీ నేతలపై దాడి -- జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్ రాజుకు తీవ్ర గాయాలు



**రంపచోడవరంనియోజకవర్గం, జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి మండలంలోని కింద్ర జంక్షన్ వద్ద సోమవారం రాత్రి ఉద్రిక్తత చోటుచేసుకుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్ రాజు, రాజవొమ్మంగి ఎంపీపీ గోము వెంకటలక్ష్మి పై గుర్తు తెలియని వ్యక్తులు దారి మధ్యలో కారును అడ్డగించి విచక్షణ రహితంగా దాడి చేశారు. ఈ అకస్మాత్తు దాడిలో దాట్ల వెంకటేష్ రాజు తీవ్రంగా గాయపడ్డారు. దాడి కారణంగా ఆయన చేతి ఎముక విరగడంతో పాటు కంటి సమీపంలో తీవ్ర గాయాలు ఏర్పడి కుట్లు వేయాల్సి వచ్చింది. అదేవిధంగా ముక్కు ప్రాంతంలోనూ గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు, పార్టీ శ్రేణుల సహకారంతో ఆయనను గోకవరం లోని ఆదిత్య ఆసుపత్రికి తరలించగా ప్రస్తుతం అక్కడ చికిత్స పొందుతున్నారు. వైద్యులు ఆయన ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. దాడి విషయం తెలుసుకున్న వెంటనే గౌరవ ఎమ్మెల్సీ అనంత బాబు, గౌరవ మాజీ ఎమ్మెల్యే మరియు రంపచోడవరం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి ఆదిత్య ఆసుపత్రికి చేరుకొని వెంకటేష్ రాజు, గోము వెంకటలక్ష్మి ను పరామర్శించారు. బాధితులకు ధైర్యం చెప్పి, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఈ దాడిపై వైసీపీ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను డిమాండ్ చేశాయి. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు సమాచారం.

# మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

నామినేషన్ స్వీకరణ జనవరి 28 వ తేదీ నుండి

జనవరి 30వ తేదీ వరకు ..

2026 మునిసిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లకు

రెండవ సాధారణ ఎన్నికలు ..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని మున్సిపాలిటీలు మున్సిపల్ కార్పొరేషన్లకు సాధారణ ఎన్నికలు--2026 నిర్వహించేందుకు ఎన్నికల షెడ్యూల్?ను ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ్రూ లు, సంబంధిత అధికారులతో ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జీ కలెక్టర్ ఇలా త్రిపాఠి, కామారెడ్డి ఏసి ఎల్ బి మధుమోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, మున్సిపల్ కమిషనర్ లు నిజామాబాద్ కలెక్టరేట్ నుండి హాజరుకాగా, కామారెడ్డి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ వీణ, జెడ్పీ సీఈఓ చందర్ , సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ మేరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎం సి సి) తక్షణమే అమల్లోకి వచ్చినట్లు తెలియజేయడమైనది.

ఎన్నికల షెడ్యూల్..

నామినేషన్ల స్వీకరణ ప్రారంభ తేదీ: లి28.01.2026 (బుధవారం)

(ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు)లి

నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ: 30.01.2026 (శుక్రవారం)

(సాయంత్రం 5.00 గంటల వరకు)

నామినేషన్ల పరిశీలన తేదీ: 31.01.2026 (శనివారం)

(ఉదయం 11.00 గంటల నుండి)

చెల్లుబాటు అయ్యే అభ్యర్థుల జాబితా ప్రచురణ : 31.01.2026 (శనివారం)

(పరిశీలన పూర్తయిన వెంటనే)

అప్పీల్ దాఖలు చేసుకునే చివరి తేదీ: 01.02.2026 (ఆదివారం)

(సాయంత్రం 5.00 గంటల వరకు)

అప్పీల్స్ పరిష్కార తేదీ: 02.02.2026 ( సోమవారం)

(సాయంత్రం 5.00 గంటలకు ముందు)

నామినేషన్ ఉపసంహరణకు చివరి తేదీ: 03.02.2026 ( మంగళవారం)

(మధ్యాహ్నం 3.00 గంటల వరకు)

తుది అభ్యర్థుల జాబితా ప్రచురణ: 03.02.2026 (మంగళవారం)

(మధ్యాహ్నం 3.00 గంటల తర్వాత)

పోలింగ్ తేదీ: 11.02.2026 (బుధవారం)

(ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు)

ఫలితాల ప్రకటన: ఓట్ల లెక్కింపు పూర్తయిన వెంటనేలిల్..

ఎన్నికల ప్రక్రియ మొత్తం నిబంధనల ప్రకారం ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, అధికారులు , ప్రజలు సంపూర్ణ సహకారం అందించి ఎన్నికలను పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సంబంధిత మున్సిపాలిటీలకు మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎం సి సి) తక్షణమే అమల్లోకి వచ్చింది. ఎంసీసీ అమలులో ఉన్న కాలంలో ఎలాంటి ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలకు తావు లేకుండా, అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజాప్రతినిధులు అధికారులు ఎన్నికల నియమాలను కచ్చితంగా పాటించాలని, అదేవిధంగా, పట్టణ పరిధిలో ఉన్న అన్ని రాజకీయ బ్యానర్లు, ఫ్లెక్సీలు, పోస్టర్లు, ఫోటోలు, ఇతర అభ్యంతరకరమైన ప్రచార సామగ్రిని వెంటనే తొలగించాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించనైనది. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం పోరాడే శ్రీనివాసరావును గెలిపించాలి

ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి....

**రామన్నపేట జనవరి 27. (అఖండభూమి న్యూస్):** నిరంతరం న్యాయవాదుల సమస్యలపై పోరాడే మందడపు శ్రీనివాసరావు ను జనవరి 3న జరిగే తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలలో (క్రమ సంఖ్య 160) కి ఓటు వేసి గెలిపించాలని ఆల్ ఇండియా న్యాయవాదుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి న్యాయవాదులను కోరారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని న్యాయస్థానం సమీపంలో శ్రీనివాస్ రావు కు మద్దతుగా ముద్రించిన కరపత్రాలను సీనియర్ న్యాయవాది ఉయ్యాల హనుమంతు గౌడ్ న్యాయవాదులతో కలిసి ఆవిష్కరించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యలు, రక్షణ చట్టం, జూనియర్ న్యాయవాదులకు ఆరోగ్య బీమా సమస్యలపై శ్రీనివాసరావు చిన్నతనం నుండే పని చేసిన అనుభవం ఉందని గుర్తు చేశారు. న్యాయవాదుల సమస్యలపై అనుభవం కలిగిన వ్యక్తిని బార్ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నుకోవడం వలన న్యాయవాదులకు మెరుగైన ఫలితాలు అందుతాయని అన్నారు. న్యాయవాదులకు రక్షణ చట్టం లేకపోవడం వలన దేశవ్యాప్తంగా, తెలంగాణ రాష్ట్రంలో న్యాయవాదులపై దాడులు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దాడులను అరికట్టేందుకు రక్షణ చట్టమే మార్గం అని సూచించారు. న్యాయవాదులకు రక్షణ చట్టం కోసం, జూనియర్ న్యాయవాదులకు నెలకు పదివేల రూపాయల ఉపకార వేతనం, 2019 అనంతరం బార్ కౌన్సిల్లో నమోదు చేసుకున్న యువ న్యాయవాదులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని ఉద్యమాలు చేసిన చరిత్ర ఐలు నాయకులు శ్రీనివాసరావుకు ఉందని గుర్తు చేశారు. శ్రీనివాసరావుకు అత్యధిక ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన న్యాయవాదులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయిలు జిల్లా ఉపాధ్యక్షులు పాల్వంచ జగతయ్య, యా యాదయ్య, పాల రమేష్, జితేందర్, తదితరులు పాల్గొన్నారు....




## రైలు ఆలస్యం, 9 లక్షల పరిహారం చెల్లింపు




**లక్నో జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని బస్తీ జిల్లాకు చెందిన సమృద్ధి అనే విద్యార్థిని 2018లో బీఎస్సీ బయోటెక్నాలజీ పరీక్ష రాయాల్సి ఉంది. సదర్ విద్యార్థిని పరీక్ష కేంద్రానికి చేరుకోవడానికి ఇంటర్సిటీ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ రైలు ఎక్కింది. కానీ ఆ రైలు నిర్ణిత సమయం కంటే రెండున్నర గంటలు ఆలస్యంగా చేరడంతో సమృద్ధి ని పరీక్ష రాయలేకపోయింది. దీంతో ఆమె జిల్లా వినియోగదారుల కమిషన్ను ఆశ్రయించి, పోరాటం చేసింది. సమృద్ధి కోల్పోయిన విద్యా సంవత్సరానికి పరిహారంగా తొమ్మిది లక్షల రూపాయలు, కేసు ఖర్చుల నిమిత్తం మరో 12 వేల రూపాయలు రైల్వే శాఖ సమృద్ధికి చెల్లించాలని వినియోగదారుల న్యాయస్థానం ఆదేశించింది....

## రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘంలో సభ్యత్వం నమోదు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా పిఏసిఎస్ దోమకొండ లో రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘం లో సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళవారం రైతులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీ. పి. రామామోహన్ , క్లస్టర్ అధికారి రమేష్ , మాజీ జెడ్పిటిసి తిరుమల గౌడ్ , పున్న లక్ష్మణ్ గ, సంఘ మాజీ డైరెక్టర్ రఘు, రాములు , సహకార సంఘ కార్యదర్శి బాల్ రెడ్డి , సంఘం రైతులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో అనుచరులతో చేరిన ఆంజనేయులు.



**ఆలేరు జనవరి 27. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంచం ఆంజనేయులు తన అనుచరులతో కలిసి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు మెడలో కప్పి పార్టీలో ప్రసాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కోసం చేస్తున్న పాలనపై విశ్వాసంతోనే కాంగ్రెస్ పార్టీలో చేరానని అన్నారు. మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం శక్తి వంచన లేకుండా కృషిచేసి, మున్సిపల్ చైర్మన్ పదవిని దైవసం చేసుకునేందుకు అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మొదటి వార్డు అభ్యర్థి చింతలఫణి సునీత శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్వారపు శంకర్, దోనకొండ కృష్ణ, ఎండి పాషా, పూల సిద్దు, బోట్ల రాజేష్, కుంచం అజయ్, యాదగిరి, పాకాల రాకేష్, చింటూ, శివ, మధు, భాను, కొంగ రాకేష్, బొడ్డు తరుణ్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

## రోడ్డు ప్రమాదాల నివారణ కోసం చర్యలు తీసుకోవాలి

అక్రమ కట్టడాల తొలగింపుకు ఎమ్మెల్యే కుంభం ఆదేశాలు నిరంతరం కొనసాగాలి....

**భువనగిరి జనవరి 27. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జగదేవ్పూర్ చౌరస్తాలో గతంలో నిత్యం జరుగుతున్న ప్రమాదాల నివారణ కోసం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం మంజునాథ హోటల్ ముందు మాత్రం ఉంచుకుని ఏర్పాటుచేసిన చారి హోటల్ ను తొలగించేందుకు అధికారులు ఎందుకు చర్యలు తీసుకుంటూ లేరని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై గతంలో వార్తలు వచ్చిన హోటల్ యజమాన్యం నిమ్మకు నీరొచ్చినట్లు వ్యవహరించడం, తాత్కాలికంగా హడావుడి చేస అధికారులు చేతులు దులుపుకోవడాన్ని తప్పు తప్పు పడుతున్నారు. పట్టణంలోని అందరినీ ఒకే విధంగా చూడాలని కోరుతున్నారు....




## జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాదులో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ గారు సచివాలయంలో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని కామారెడ్డి, బాన్స్వాడ, ఎల్లారెడ్డి మున్సిపాలిటీల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా అనుసరించాల్సిన వ్యూహంపై పార్లమెంట్ ఇంచార్జి అజహరుద్దీన్ తో మంగళవారం సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్, ఎమ్మెల్యే లు పోచారం శ్రీనివాస్ రెడ్డి గారు, మదన్ మోహన్ గారు, డీసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ గారు, కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ గారు, మాజీ డీసీసీబీ చైర్మన్ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## నేనే విద్యాశాఖ మంత్రిని అయితే కార్పొరేటు విద్యాసంస్థలను మూసివేస్తా

మంత్రి కోమటిరెడ్డి సంచలన వ్యాఖ్యలు....



**ఆలేరు జనవరి 27. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా పనిచేసే అవకాశం ఉంటే రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలను మూసివేస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం నాడు నల్లగొండలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నారాయణ డిగ్రీ కళాశాలలో డిగ్రీ చేసిన వారు ఉంటే, ప్రభుత్వ కళాశాలలో పిహెచ్డి చేసిన వారు ఉంటారు అని అన్నారు. ఏ ఉద్యోగం రాకుండా లెక్చరర్ ఉద్యోగం చేస్తున్నారని చెప్పారు. కార్పొరేట్ కళాశాలలో విద్యార్థులతో భట్టి పట్టించి, చదివించడం ద్వారా అనేకమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే చదువుకొని బంగారు భవిష్యత్తుకు విద్యార్థులు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు...

## 28 నుండి మున్సిపాల్, కార్పొరేషన్ లకు నామినేషన్ల దాకలకు సర్వం సిద్ధం

ఒకటో విడతలోనే పోలింగ్..

రేపటినుండి నామినేషన్ల స్వీకరణ..

ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు..

ఫిబ్రవరి 16న ప్రమాణ స్వీకారం..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 27 (అఖండ భూమి న్యూస్);** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా రాష్ట్రంలో 116 మున్సిపాలిటీలు, ఏడు కార్పొరేషన్లలో ఎన్నికల నిర్వహించడానికి ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ మంగళవారం విడుదల చేసింది. జనవరి 28 నుండి 30వ తేదీ వరకు నామినేషన్లు వేయడం, 31న పరిశీలన, ఫిబ్రవరి 3న నామినేషన్ల ఉపసంహరణ, 11న ఎన్నికలు, 12న రీపోలింగ్, 13న ఓట్ల లెక్కింపు, 16న ప్రమాణస్వీకారం తో ఎన్నికలు ముగుస్తాయి. ఈ ఎన్నికలలో ప్రధాన పార్టీలతో పాటు అన్ని రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉంటారు. అధికార పార్టీ ఎన్నికల్లో పోటీ చేసి మెజార్టీ సీట్లు కైవసం చేసుకునేందుకు ఇన్చార్జిలో నియమించుకుంటున్నారు. ముఖ్యంగా ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు మెజార్టీ సీట్లను కైవసం చేసుకునేందుకు గెలుపు గుర్రాలను బారిలో ఉంచేందుకు సిద్ధమైనారు. పంచాయతీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు కాకుండా పట్టణ, నగర ప్రాంతాల్లో బిజెపి సైతం బలంగా ఉండడంతో త్రిముఖ పోటీ నెలకొంది.

## ఆలమూరు పోలీసు స్టేషను రైటర్ రాయుడు సుబ్రహ్మణ్యంకు ఉత్తమ సేవా పురస్కారం



**ఆలమూరు, జనవరి 27(అఖండ భూమి న్యూస్):** గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ సేవ పురస్కార్ అవార్డును ఆలమూరు పోలీసు స్టేషను రైటర్ రాయుడు సుబ్రహ్మణ్యం అందుకున్నారు. అమలాపురం జిఎంసి బాలయోగి స్టేడియంలో ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్,జిల్లా ఎప్పీ రాహుల్ మీనా ల చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు.ఈయన ఆలమూరు రైటర్ గా ఎంతో ఎంతో బాధ్యతగా సేవలందిస్తూ అందరి మన్నలను అందుకుంటున్నారు?. అహర్నిశలు కృషి చేస్తున్న ఆయన సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేశారు.పురస్కారం అందుకున్న సుబ్రహ్మణ్యంను రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్.విద్యాసాగర్,స్థానిక ఎసై నరేష్, తోటి పోలీసు సిబ్బంది తదితరులు అభినందించారు.

## జిల్లా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ అక్కు నాయుడు



**ఆలమూరు, జనవరి 27(అఖండ భూమి న్యూస్):** గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రభుత్వం అందించిన ఉత్తమ సేవ పురస్కార అవార్డును స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ బి అక్కు నాయుడు అందుకున్నారు. సోమవారం అమలాపురంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఆలమూరు, కపిలేశ్వరపురం మండలాలకు స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ గా సేవలందిస్తూ లా అండ్ ఆర్డర్ ను గౌరవిస్తూ, పోలీసుల ద్వారా నేరాలను నియంత్రిస్తూ ప్రశాంతతను నెలకొల్పుతూ ఖచ్చితమైన ముందస్తు సమాచారం సేకరించడంలో అలసత్వం లేకుండా అహర్నిశలు కృషి చేస్తున్న ఆయన సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ మేరకు అక్కు నాయుడును రెండు మండలాలకు చెందిన పలువురు అభినందించారు.

## పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి : ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి!








**వెలుగోడు శ్రీశైలం జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** వెలుగోడు పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి సూచించారు. మంగళవారం వెలుగోడు ప్రభుత్వ ఆసుపత్రిలో సుమారు రూ.10,లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఎక్స్- రే యూనిట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో కలియతిరిగి రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్లో త్రాగునీటి సమస్య, సీసీ కెమెరాలు ఏర్పాటు, ఆస్పత్రి ప్రాంగణంలో పాలు చోట్ల సీసీ రోడ్ల నిర్మాణం చెయ్యాలని వైద్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి తక్షణమే మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అలాగే చిన్నపిల్లల ×జఖ సెంటర్ ఇరుకుగా ఉందని దాన్ని హాస్పిటల్లో పైఅంతస్తుకు మార్చేందుకు అనుమతిప్పించాలని కోరగా సానుకూలత వ్యక్తం చేశారు.ఈ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు ఈ ఆస్పత్రి వైద్య బృందం అందించే ఉత్తమ సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కోరారు,,,,

## ఎలక్ట్రిషియన్ డే సందర్భంగా రంపచోడవరం లో ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ల ర్యాలీ




**రంపచోడవరం, జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా కేంద్రం రంపచోడవరం లో శ్రీ విజయసాయిదుర్గా ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ థ ప్లంబర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రిషియన్ డే సందర్భంగా ఘనంగా ర్యాలీ నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారిలో నిర్వహించిన ఈ ర్యాలీకి అసోసియేషన్ అధ్యక్షుడు వై. పోసిబాబు, ఉపాధ్యక్షుడు ఎన్. ప్రసాద్, కార్యదర్శి సురేష్ నాయకత్వం వహించారు. ర్యాలీలో పాల్గొన్న ఎలక్ట్రిషియన్లు ఐక్యతతో ముందుకు సాగుతూ తమ వృత్తి గౌరవాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అసోసియేషన్ సభ్యులంతా ఐకమత్యంతో పనిచేస్తూ వృత్తిలో నిబద్ధత పాటిస్తామని స్పష్టం చేశారు. గృహ వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని, కాలానుగుణంగా మారుతున్న ఆధునిక పరికరాలను వినియోగిస్తూ నాణ్యమైన సేవలు అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. వినియోగదారుల భద్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ బాధ్యతాయుతంగా పని చేస్తామని పేర్కొన్నారు. ఈ ర్యాలీలో అసోసియేషన్ అధ్యక్షుడు వై. పోసిబాబు, ఉపాధ్యక్షుడు ఎన్. ప్రసాద్, కార్యదర్శి సురేష్ తో పాటు కార్యవర్గ సభ్యులు, అనేక మంది ప్రైవేట్ ఎలక్ట్రిషియన్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డిని కలసిన బీజేపీ నేతలు

సొసైటీ డైరెక్టర్ రీమల చంద్రరావు, అరిమల రాజు




**కొయ్యూరు అల్లూరి జిల్లా జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** తరతరాలుగా గిరిజన ప్రాంత ప్రజలను పట్టిపీడిస్తున్న సమస్యలను పరిష్కరించాలని ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జిరెడ్డిని కలసి వివరించడం జరిగిందని కొయ్యూరు సొసైటీ డైరెక్టర్ రీ మల చంద్రరావు గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు అరిమెల రాజు అన్నారు. మంగళవారం విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో వారు మాట్లాడుతూ పాడేరు నియోజకవర్గం లో మారుమూల ప్రాంతాలకు రహదారి సౌకర్యం మంచినీరు పీఎం జన్మన్ గృహాలు అలాగే పెండింగ్లో ఉన్న వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరడం జరిగిందన్నారు. దీనిపై ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డి సానుకూలంగా స్పందించి శాఖల వారీగా సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రాధాన్యత క్రమంలో సమస్యలు పరిష్కరించాలని కృషి చేస్తానని తెలియజేశారని వారు అన్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని దానిలో భాగంగానే పైన తెలిపిన సమస్యలు పరిష్కారం అవుతాయని వారు ఈ సందర్భంగా తెలియజేశారు.

## నిత్యం జరుగుతున్న ప్రమాదాలలో మరణిస్తున్న గీత కార్మికులు



**ఆలేరు జనవరి 27 (అఖండభూమి న్యూస్):** నిత్యం జరుగుతున్న ప్రమాదాలలో గీత కార్మికులు మరణించడం బాధాకరం. ఇటీవల జరుగుతున్న వరుస ప్రమాదాలలో కార్మికులు మరణిస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించి, కాటమయ్య రక్షణ కవచాలు అందించకపోవడం దురదృష్టకరం. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన గీత కార్మికుడు యామకాని బక్కయ్య గౌడ్ రోజువారి వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి, కల్లు సేకరిస్తుండగా ప్రమాదవశాత్తు మోకుజారి కింద పడడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. స్పందించిన స్థానికులు ఆయనను చికిత్స నిమిత్తం హాస్పిటల్కు తరలిస్తున్న సమయంలో మరణించారని తెలిపారు. బక్కయ్య కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా గీత కార్మిక సంఘాల ప్రతినిధులు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశాయి. మరణించిన గీత కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం మెరుగైన ఎక్స్గ్రేషియా అందించేందుకు ముందుకు రావాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా కాటమయ్య రక్షణ కవచం సేఫ్టీ మోకులను లైసెన్సు కలిగిన ప్రతి గీత కార్మికునికి అందించాలని డిమాండ్ చేశారు.....

అఖండ భూమి

బుధవారం 28-01-2026

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు...!



**ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చండూరు మండల కేంద్రంలో స్థానిక మరియానికేతన్ పాఠశాలలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంగరంగ వైభవంగా జరిగాయి దీనికి ముఖ్యఅతిథిగా కరస్పాండెంట్ సిస్టర్ పద్మలత ఆహ్వానించడం జరిగింది..జాతీయ జెండాను పద్మలత గారు ఆవిష్కరించడం జరిగింది..తదనంతరం గణతంత్ర దినోత్సవ వేడుకల భారత రాజ్యాంగం గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం మన భారతదేశ స్వాతంత్ర సమరయోధుల గురించి తెలియజేశారు జరిగింది మరియు విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది..గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రిన్సిపాల్ సిస్టర్ కల్పన,సిస్టర్ సింధు,సిస్టర్ ట్రీసా,ఉపాధ్యాయ బృందం,మరియు వ్యాయామ ఉపాధ్యాయుడు గణేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది..

## జిల్లా 'ఉత్తమ' ఎం.పీ.డీవోగా చండూరు అధికారి బి.యాదగిరి...!

గ్రామీణాభివృద్ధిలో విశేష సేవలు



**ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** గ్రామీణాభివృద్ధిలో విశేషమైన సేవలు అందించినందుకు గాను చండూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) బి. యాదగిరి జిల్లా స్థాయి ఉత్తమ అధికారిగా ఎంపికయ్యారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ బడుగు చంద్ర శేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఇతర ఉన్నతాధికారుల చేతుల మీదుగా యాదగిరి ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు. చండూరు మండల పరిధిలోని గ్రామాల్లో అభివృద్ధి పనుల వేగవంతం, సంక్షేమ పథకాల అమలులో ఆయన చూపిన చొరవ, మరియు పరిపా లనా దక్షతను గుర్తించి జిల్లా యంత్రాంగం ఈ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ సంద ర్భంగా ఎంపీడీవో యాదగిరి మాట్లాడుతూ.. జిల్లా స్థాయి గుర్తింపు లభిం చడం ఎం తో సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెం చిందని, భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో పని చేస్తానని తెలిపారు. తన విధి నిర్వహణలో సహకరించిన తోటి సిబ్బందికి, ప్రజాప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపా రు. ఈ మేరకు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయనను అభినందించారు...

## చండూరు ఆర్డీఓకు 'ఉత్తమ' పురస్కారం...!




**ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా హైదరాబాద్లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వేడుకల్లో చండూరు రెవెన్యూ డివిజనల్ అధికారి వందనపు శ్రీదేవికి అరుదైన గౌరవం దక్కింది. మునుగోడు నియోజకవర్గ పరిధిలో ఎన్నికల నిర్వహణలో చూపిన ఉత్తమ పనితీరుకు గాను ఆమెకు 'నియోజకవర్గ స్థాయి ఉత్తమ అవార్డు' లభించింది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గత కొంతకాలంగా చండూరు డివిజన్ పరిధిలో ఓటరు జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది. ఈ క్రమంలో ఆర్డీఓ శ్రీదేవి ఆధ్వర్యంలో అధికార యంత్రాంగం విశేష కృషి చేసింది. ప్రధానంగా మూడు అంశాలలో ఆమె ఉత్తమ ప్రదర్శన కనబరిచారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంలో మరియు కొత్త ఓటర్లను భారీగా నమోదు చేయించడంలో కీలక పాత్ర పోషించారు. ఎన్ని కల ప్రక్రియను నిష్పక్షపాతంగా, సమర్థవంతంగా నిర్వహించడంలో ఆమె చూపిన చొరవను ఎన్నికల సంఘం గుర్తించింది. ఈ నేపథ్యంలో రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మరియు ఇతర ఉన్నతాధికారుల రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని చేతుల మీదుగా ఆర్డీఓ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భం గా పలువురు అధికారులు, సిబ్బంది ఆమెకు శు భాకాంక్షలు తెలిపారు..

## ఆలేరు నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రులతో చర్చించిన ప్రభుత్వ విప్ బీర్ల....






**ఆలేరు జనవరి 27. (అఖండభూమి న్యూస్/:** ఆలేరు నియోజకవర్గంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం విధులు కేటాయించాలని కోరుతూ మంగళవారం నాడు హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల,వృద్ధుల సంక్షేమ శాఖల ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్?చార్జి మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను వేరువేరుగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గంధమల్ల ప్రాజెక్టు నిర్మాణ పురోగతి, గంధమల్ల రైతుల సహా పలు కీలక అంశాలపై ఈ సందర్భంగా మంత్రులతో విస్తృతంగా చర్చించారు. నియోజకవర్గంలోని సాగునీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రులను కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రులు ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు..

## మహబూబ్ నగర్ జిల్లా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా కె. రాజేందర్ రెడ్డి బాధ్యతల స్వీకారం



**మహబూబ్ నగర్, జనవరి 27. (అఖండ భూమి న్యూస్ ) :** మహబూబ్ నగర్ జిల్లా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్?కు బదిలీపై నియమితులైన ఇన్?స్పెక్టర్ కె. రాజేందర్ రెడ్డి మంగళవారం జిల్లాకు హాజరై నూతన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. రెండువేల తొమ్మిదో బ్యాచ్?కు చెందిన కె. రాజేందర్ రెడ్డి నాగర్?కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండలానికి చెందినవారు. ఇంతకుముందు వికారాబాద్ జిల్లా తాండూరు ఇన్స్పెక్టర్?గా, నారాయణపేట జిల్లా మరికల్ సర్కిల్ ఇన్స్పెక్టర్?గా, గద్వాల్ జిల్లా తదితర పోలీస్ స్టేషన్లలో సమర్థవంతంగా విధులు నిర్వహించి మంచి గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహబూబ్?నగర్ జిల్లాలో ట్రాఫిక్ నిర్వహణను మరింత పటిష్టంగా అమలు చేస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియంత్రణలో ప్రజల సహకారంతో శాశ్వత పరిష్కారాలు సాధించడమే లక్ష్యంగా పని చేస్తానని స్పష్టం చేశారు. ఇంతకుముందు మహబూబ్?నగర్ జిల్లా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించిన భగవంత్ రెడ్డి నారాయణపేట జిల్లా మరికల్ సర్కిల్ ఇన్స్పెక్టర్?గా బదిలీ కావడంతో, ఆయన స్థానంలో కె. రాజేందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.

## రజస్వల కార్యక్రమంలో పాల్గొన్న నాగులపల్లి ధనలక్ష్మి



**రంపచోడవరం, జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గ కేంద్రం రంపచోడవరంలో కుంచే నాగు కుమార్తె రజస్వల కార్యక్రమం శుభకర వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ మాజీ ఎమ్మెల్యే, రంపచోడవరం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్?చార్జి నాగులపల్లి ధనలక్ష్మి హాజరై చిరంజీవిని ఆశీర్వదించారు. సాంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నాగులపల్లి ధనలక్ష్మి బాలికకు దీర్ఘాయుష్షు, ఆరోగ్యం, విద్యాభివృద్ధి కలగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబానికి ఈ శుభకార్యానికి సంబంధించిన ఏర్పాట్లపై అభినందనలు తెలియజేశారు.

## మాదారం గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు



గ్రామ సమస్యల పరిష్కారంలో ప్రజల భాగస్వామ్యం

అవసరం ఎస్సై వెంకటేష్

**మహబూబ్ నగర్. జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** గ్రామంలో రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సై వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై, రోడ్డు భద్రతతో పాటు గ్రామంలో నెలకొన్న పలు ప్రజా సమస్యలపై గ్రామస్తులకు విలువైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని, సరైన డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండటం ఎంతో అవసరమని స్పష్టం చేశారు. విద్యార్థులు, యువత రోడ్డు భద్రత విషయంలో మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు అలాగే గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అత్యంత కీలకమని పేర్కొన్నారు. రాత్రి వేళల్లో జరిగే అసాంఘిక కార్యకలాపాలు, దొంగతనాలను అరికట్టేందుకు గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు చాలా అవసరమని వివరించారు. గ్రామ భద్రత కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఎస్సై వెంకటేష్ చూపిన ఆదర్శానికి స్పందించిన గ్రామస్తులు స్వచ్ఛందంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు లక్ష రూపాయల విరాళాన్ని అందించేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎస్సై వెంకటేష్?కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సర్పంచ్ ఏ. సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజలు చేసిన ఈ స్వచ్ఛంద విరాళానికి తమ వంతు సహకారంగా మరో లక్ష రూపాయల నిధులను సమకూర్చి త్వరలోనే గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రామ భద్రతను మరింత పటిష్టం చేయడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వెంకటేష్ నాయక్, వెంకటరెడ్డి, ఆంజనేయులు గౌడ్, రామలింగం, బాలకృష్ణయ్య, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## యెన్నం హెల్త్ కార్డుల పంపిణీ






**మహబూబ్ నగర్, జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** ఐఎంఎ సౌజన్యంతో రూపొందించిన యెన్నం హెల్త్ కార్డుల పంపిణీ కార్యక్రమం మహబూబ్?నగర్ నగరంలోని అల్మాస్ ఫంక్షన్ హాల్?లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహబూబ్?నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ఐఎంఎ ప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు హెల్త్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ఈ హెల్త్ కార్డులు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. సామాన్య ప్రజల ఆరోగ్య భద్రతే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని, ఇటువంటి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకొస్తాయని అన్నారు. ఐఎంఎ వైద్యులు ప్రజారోగ్య పరిరక్షణలో చేస్తున్న సేవలు అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ జె రాంమోహన్, డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ చైతన్య రెడ్డి, డాక్టర్ అపర్ణ, డాక్టర్ రాఘవేందర్, డాక్టర్ మయూరి, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ మీనాక్షి, డాక్టర్ విజయకాంత్, డాక్టర్ రేణుక, డాక్టర్ శిల్ప, డాక్టర్ మదన్ మోహన్, డాక్టర్ సుదీర్, డాక్టర్ రూపా భార్గవి, డాక్టర్ సుస్మిత, డాక్టర్ మనోహర్, డాక్టర్ శైలజ, డాక్టర్ శ్రీనిధి, డాక్టర్ చేతన, డాక్టర్ రోజామణి, డాక్టర్ మమత, డాక్టర్ హుసేన్, డాక్టర్ రఘు, డాక్టర్ ప్రవల్లిక, డాక్టర్ మధు, డాక్టర్ మువ్వ ప్రకాశ్, డాక్టర్ అనిల్, డాక్టర్ హరిప్రియ, డాక్టర్ పల్లవి, డాక్టర్ పరుషరాం, డాక్టర్ వినీష్ తదితర వైద్యులు పాల్గొన్నారు. అలాగే హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సహకారాన్ని అందించారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరితంగా సాగగా, లబ్ధిదారులు హెల్త్ కార్డులు అందుకున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు.

## క్యాన్సర్ బాధిత యువకుడికి కంబాల చేయూత



**గోకవరం, జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం లో క్యాన్సర్ వ్యాధితో పోరాడుతున్న ఓ యువకుడి ప్రాణాలను కాపాడేందుకు మానవత్వంతో ముందుకొచ్చారు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు. సోమవారం రాత్రి ఆ యువకుడి ఆపరేషన్ ఖర్చుల కోసం ఆయన లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించి ఉదారత చాటుకున్నారు. సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన పీర్ల గండియా కుమారుడు జగదీష్ బీటెక్ చదువుతున్న యువకుడు. కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న అతడి పరిస్థితి ఇటీవల మరింత విషమంగా మారింది. ప్రస్తుతం అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జగదీష్?కు వారం రోజుల్లో శస్త్రచికిత్స చేయాల్సి ఉండగా, వైద్య ఖర్చులకు సుమారు 30 లక్షల రూపాయలు అవసరమవుతాయని వైద్యులు తెలిపారు. పేద కుటుంబానికి చెందిన జగదీష్ కుటుంబ సభ్యులు ఈ భారీ వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితిలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామ పెద్దలు, మాజీ ప్రజాప్రతినిధులు, స్నేహితులు---పేదల కోసం కంబాల శ్రీనివాసరావు చేస్తున్న సేవా కార్యక్రమాలపై విశ్వాసంతో---సోమవారం రాత్రి గోకవరం సీఎండీ కార్యాలయంలో ఆయనను కలిసి సహాయం కోరారు.యువకుడి పరిస్థితిని విన్న కంబాల శ్రీనివాసరావు వెంటనే స్పందించి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అంతేకాకుండా, భవిష్యత్తులో కూడా అవసరమైన సహకారం అందిస్తానని తెలిపారు. తనకు తెలిసిన పెద్దలను సంప్రదించి, మరింత ఆర్థిక సహాయం సమకూర్చేలా చర్యలు తీసుకుంటానని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. కంబాల శ్రీనివాసరావు చూపిన ఈ మానవతా దృక్పథం గ్రామస్థుల మనసులను కదిలించింది. కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన సేవ అని ఆయన చర్య మరోసారి నిరూపించింది.

## కార్మిక నాయకుడు మచ్చా మురళీ మోహన్ 14వ వర్ధంతి



**యానం జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** యానాం రీజెన్సీ సిరామిక్ వర్కర్స్ యూనియన్ నాయకుడు మచ్చా మురళీమోహన్ 14వ వర్ధంతి కార్యక్రమాన్ని యానం రీజెన్సీ కర్మాగారం మెయిన్ గేట్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ నాయకులు కాకినాడ సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషు బాబ్జి మరియు కార్మికులు పాల్గొన్నారు మచ్చా మురళి మోహన్ భార్య దుర్గ జెండా ఆవిష్కరణ చేయడం జరిగినది. అనంతరం మచ్చా మురళీమోహన్ చిత్రపటానికి దువ్వా శేషు బాబ్జి మరియు కార్మికులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శేషు బాబ్జి మాట్లాడుతూ రీజెన్సీ కార్మికుల ఉన్నంతకాలం మురళీమోహన్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించాలని, మురళీమోహన్ మనందరిలో బ్రతికే ఉన్నాడని ఆయన ఆశయం కోసం మనందరం కృషి చేయాలని,రీజెన్సీ కర్మాగారం అధినేత జి.ఎన్ నాయుడు కార్మికులకు ఇవ్వాల్సిన బకాయి భూమును త్వరగా ఇవ్వాలని,కార్మికు లందరికీ ఇండ్లస్థలాలు ఇచ్చిన భూమిని త్వరలో పంచి పెట్టాలని తెలిపారు. పాండిచ్చేరి ప్రభుత్వం ఈరోజు వరకు మచ్చా మురళి కుటుంబానికి నష్టపర చెల్లించక పోవడం దురదృష్ట కరమని,యానం పాలకులు-అధికారులు నష్టపరిహారం ఇప్పించడంలో విపులమయ్యారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రెటరీ విల్సన్, జాయింట్ సెక్రటరీ సాంబశివరావు,జి. దుర్గా ప్రసాద్, రామేశ్వరరావు, దుర్గారావు,మురళీమోహన్,వర్మ, వీరబాబు, సత్యనారాయణ,బంగా రాజు,ఏడుకొండలు, తదితర కార్మికులు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన తంటికొండ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు





**గోకవరం, జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం పరిధిలో తంటికొండ గ్రామంలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో నిర్వహించిన బ్రహ్మోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వైభవంతో కొనసాగాయి. బ్రహ్మోత్సవాల్లో ఐదవ రోజు అయిన ఈరోజు స్వామివారికి ఉదయం మహా పూర్ణాహుతి, చక్రస్నానం, ఆశీర్వచనం వంటి ముఖ్య పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం వేళ ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. బాణా సంచార కాల్పులతో ఉత్సవాలకు మరింత శోభ చేకూరింది. ఎస్?ఎంఆర్ స్కూల్ విద్యార్థుల భరతనాట్య ప్రదర్శనలు, మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామివారి తెప్పోత్సవం భక్తులను అలరించింది. ఆధ్యాత్మికతతో పాటు సాంస్కృతిక కళలు సమ్మిళితమైన ఈ కార్యక్రమాలు విశేష ఆకర్షణగా నిలిచాయి. ఈ ఉత్సవాల్లో దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర, సువర్ణ తులసి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ధర్మకర్తల మండలి సభ్యులు చింతల నాగేశ్వరరావు, బొట్టా రామకృష్ణ, చప్పిడి పెంట రాజు, మల్ల అమ్మాజీ, సుంకర వీరమణి, వేగి దుర్గాదేవి, వల్లూరి ప్రసాద్ తదితరులు హాజరై కార్యక్రమాల విజయవంతానికి సహకరించారు. దేవస్థానం కార్యనిర్వాహణాధికారి చల్లా ఉదయ బాబు నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాట్లు సక్రమంగా జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శనంతో పాటు ఉత్సవాల ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించారు.

## క్రీడాకారులకి అండగా ఉంటా శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్.




**యానం జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** యానంలో ప్రతీరోజు సుమారు 40 మందికి పైగా యానాం క్రికెట్ క్లబ్ ద్వారా క్రికెట్ కోచింగ్ తీసుకుంటున్న అండర్ 14 మరియు 16 యువతీ యువకులకి గొల్లపల్లి శ్రీనివాస అశోక్ సొంత డబ్బులతో లక్షరూపాయల విలువచేసే క్రికెట్ కిట్లు యూనిఫామ్ లను పంపిణీ చేయడం జరిగినది..యువతీ- యువకులకు శిక్షణ అందిస్తున్న కొట్నాల జయచంద్ర మరియు కొండ తదితరులకు గొల్లపల్లి అభినందించారు.ఈ సందర్భంగా గొల్లపల్లి మాట్లాడుతూ భావితరాలకు యువతీ-యువకులు విద్యలో-క్రీడల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని క్రమశిక్షణతో శిక్షణ పొంది ముందుకు సాగాలని యువకులను గొల్లపల్లి ఆశీర్వదించారు. యువతకు ఆదర్శంగా ఉండి అడిగినవెంటనే శాసనసభ్యులు గొల్లపల్లి సొంత డబ్బులతో క్రీడాకారులకు సహకారం అందించిన గొల్లపల్లి ని క్రీడాకారుల తల్లిదండ్రులు మరియు కోచ్ జయచంద్ర ,కొండ కృతజ్ఞతలు తెలిపారు.

## రవాణా శాఖ సిబ్బంది పేరు మీద అక్రమ వసూళ్లు చేస్తే వాహన డీలర్ లైసెన్స్ రద్దు చేస్తాము:ఎం ,వీర్రాజు ఉప రవాణా కమిషనర్



**జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** అనంతపురం ( ఏబీ నెట్వర్క్ ఉప రవాణాకమిషనర్ అనంతపురం వారి కార్యాలయంలో జిల్లాలో గల అందరు వాహన డీలర్లతో ఒక సమావేశ ఏర్పాటు చేయడం అయినది. జీవిత కాల పన్ను చెల్లించే వాహనాల పై 13.01.26 నుండి జీవిత కాల పన్ను పై 10% రోడ్ సేఫ్టీ సెస్ ను వసూలు చేయాలని మరియు 01.01.26 నుండి అన్ని ట్రాన్స్పోర్ట్ వాహనాలకు వెహికల్ లోకేషన్ ట్రాకింగ్ డివైస్ అమరిక గూర్చి ఉప రవాణా కమిషనర్ ఎం వీర్రాజు వివరించడం జరిగింది. అదేవిధంగా వాహన రిజిస్ట్రేషన్ ప్రక్రియ లో పెండింగ్ వివరాలను రివ్యూ చేయడమైనది. ముఖ్యంగా వాహన రిజిస్ట్రేషన్ సమయంలో రవాణా శాఖ సిబ్బంది పేరిట అదనపు వసూళ్లు చేస్తే ఆయా డీలర్ల యొక్క లైసెన్సులను సస్పెండ్ చేయడం జరుగుతుందని తెలియజేసారు. ఎవరైనా వాహన డీలర్లు, రవాణా శాఖ సిబ్బంది పేరిట అదనపు వసూళ్లు చేస్తే 085542 44383 నెంబర్ కు ఫోన్ చేసి, తగిన ఆధారాలతో నేరుగా ఫిర్యాదు చేయవచ్చని ఉప రవాణా కమిషనర్ ఈ ప్రకటనలో తెలియజేశారు. జిల్లాలోని అన్ని వాహన షో రూమ్ లలో పైన తెలిపిన నంబర్ వాహన కొనుగోలుదారులకు స్పష్టంగా కనబడేట్లు ఉంచాలని కోరడమైనది. ఈ సమావేశంలో ఆర్టీవో సురేష్ నాయుడు, రవాణా శాఖ సిబ్బంది, జిల్లాలోని అందరు వాహన డీలర్లు పాల్గొన్నారు.

## అడవి సంపదతో గ్రామాభివృద్ధి సాధ్యం గ్రామసభలో ఎంపీటీసీ వంశి కుంజం






**రంపచోడవరం, జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** రంపచోడవరం మండలం తామరపల్లి పంచాయతీ పరిధిలోని గోపవరం బీర స్కూల్?లో సర్పంచ్ మిర్తివాడ ఆనంద్ రెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశానికి ముసురుమిల్లి ఎంపీటీసీ సభ్యుడు వంశి కుంజం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గోపవరం మరియు ఈతలపాడు గ్రామాల పరిధిలో సుమారు 638 ఎకరాల అడవి ప్రాంతం ఉందని తెలిపారు. ఆ అడవి ప్రాంతంలో ఉన్న వెదురు, పలాస వంటి అటవీ ఉత్పత్తులను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు గ్రామస్థులే ఒక కమిటీగా ఏర్పడి ఆదాయం పొందవచ్చని సూచించారు. ఈ విధంగా లభించే ఆదాయం ద్వారా గ్రామ అభివృద్ధిని వేగవంతం చేయవచ్చని ఆయన అన్నారు. అటవీ ఉత్పత్తుల సేకరణ, నిర్వహణ కోసం వెంటనే గ్రామస్థులతో సమావేశాలు నిర్వహించి, కమిటీల ఏర్పాటుపై ఒక స్పష్టమైన నిర్ణయానికి రావాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే అడవి ప్రాంతాల్లో నివసిస్తూ సాగు చేసుకునే హక్కుల విషయమై ఉన్నతాధికారులకు వినతులు సమర్పించాలని సూచించారు. గ్రామస్థుల హక్కుల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. గ్రామసభలో వార్డ్ మెంబర్లు బాపన్నమ్మ, చిట్టీదొర, ఇంచార్జి పంచాయతీ కార్యదర్శి కామరాజు, పీసా ఉపాధ్యక్షుడు చెల్లబ్బాయి, వేమన్న, పీసా కార్యదర్శులు బందం రవి, కొండయ్య, మాజీ సర్పంచ్ బాపిరాజు, మాజీ ఎంపీటీసీ తురసం వీర్యమ్మ, ఫారెస్ట్ గార్డ్ శుభద్ర, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నందీశ్వరస్వామికి విశేషపూజ



**శ్రీశైలం జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి,శనగల బసవన్న స్వామివారికివిశేషార్చనలను నిర్వహించనున్నది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలనుచేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

# గోదావరి ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ 7వ వార్షికోత్సవం మరియు ఎలక్ట్రీషియన్ డే శుభాకాంక్షలు





**రాజమహేంద్రవరం; జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** ఎలక్ట్రికల్ బల్బును కనిపెట్టి యావత్ ప్రపంచానికి వెలుగు నింపిన పితామహుడు శాస్త్రవేత్త థామస్ ఆల్వా ఎడిషన్ విద్యుత్ బల్బును ఆవిష్కరించిన జనవరి 27 ఎలక్ట్రీషియన్స్ డే మొదటగా తీన్మార్ డప్పులతో గోకవరం బస్టాండ్ దేవిచౌక్ కంబాల చెరువు మీదుగా రాజా థియేటర్ వారి మార్కెట్ వద్ద శ్రామిక భవనము నందు సమావేశం జరిగింది ఈ ఎలక్ట్రీషియన్ డే మరియు ఏడవ వార్షికోత్సవ శుభ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ, ఎలక్ట్రికల్ సోదరులకు మరియు ఎలక్ట్రికల్ షాపులు యాజమాన్యానికి, కార్మిక సంఘాల నాయకులకు కమిటీ మెంబర్స్ కు గోదావరి ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ గౌరవ అధ్యక్షులు శ్రీ ఎం వి ప్రసాద్, ప్రెసిడెంట్ బొజ్జ రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఆశపు శ్రీనివాస్ బుజ్జి అధ్యక్షతన ఘనంగా జరిగింది. ప్రెసిడెంట్ బొజ్జ రామకృష్ణ మాట్లాడుతూ ప్రపంచానికి వెలిగినిచ్చిన థామస్ ఆల్వా ఎడిషన్ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఎలక్ట్రికల్ వృత్తుల లక్షలాదిమందికి ఉపాధి కల్పించిన మహానుభావుడు అలాగే ఆంధ్రప్రదేశ్లో ఉన్నటువంటి ఎలక్ట్రికల్ సోదరులు గుర్తింపు కార్డు ఉండి దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు కాబట్టి కార్మిక శాఖ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ జనవరి సంక్రాంతి కానుకగా భవన నిర్మాణ కార్మికులందరికీ కూడా స్కిల్ డెవలప్మెంట్ క్రింద 3 బెనిఫిట్స్ విడుదల చేస్తామని మీడియా ముఖంగా తెలియజేశారు కానీ ఈరోజు వరకు కూడా ఏ విధమైన బెనిఫిట్స్ కార్మికులకు రాలేదు ఇటీవల వైజాగ్ లో కూడా ఈ కార్యక్రమం జరిగింది తర్వాత రామచంద్రపురం లో రెండు రోజుల్లో ఈ బెనిఫిట్స్ను విడుదల చేస్తామన్నారు అది జరగలేదు , మా యొక్క డిమాండ్స్; కార్మికులతో చెలగాటమాడొద్దు, చేతకాకపోతే రాజీనామా చెయ్యండి, ప్రభుత్వం మాయొక్క డిమాండ్స్ నెరవేర్చని పక్షంలో ఫిబ్రవరి లో రోడ్లపైకి వచ్చి మా యొక్క నిరసనను తెలియజేస్తూ పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం,సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేయాలి, చెస్ విధానాన్ని కార్మికులకే వర్తింపజేయాలి కార్మికులకు యాక్సిడెంట్ అయినచో పరిహారం రెండు లక్షలు అందజేయాలికార్మికుడు సహజ మరణం ఆయనచో లక్ష రూపాయలు పరిహారం అందజేయాలి కార్మికులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి కార్మికులకు సంబంధించి 46 వేల క్లెయిమ్స్ నిలిచిపోయి ఉన్నవి అవి వెంటనే విడుదల చేయాలి కార్మికులకు సంబంధించి ప్రభుత్వం చెస్ విధానాన్ని వసూలు చేస్తున్నటువంటి సొమ్మును కార్మికులకు వర్తింపజేయాలికార్మికులకు టూల్ కిట్స్ అందజేయాలి నగరపాలక సంస్థ ద్వారా కార్మికులకు మెప్మా లోన్లు వెంటనే రిలీజ్ చేయాలిబి ఓ సి కార్డులు రిజిస్ట్రేషన్ ను రెన్యువల్ చేయాలి ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ వీరవల్లి గంగ ఆచార్యులు, గౌరవ సలహాదారులు కాకి రవి బాబు, బోరా వెంకట గోపాలకృష్ణ , ప్రధాన కార్యదర్శి ఆసపు శ్రీనివాస్, జాయింట్ ప్రధాన కార్యదర్శి స్వేర్ కమిటీ చైర్మన్ గోవాడ కొండబాబు, కోశాధికారి లక్ష్మణరావు, సార్వకోట స్టాండింగ్ కమిటీ చైర్మన్, ఆముదాలపల్లి కామేశ్వరరావు, యూనియన్ ఆర్గనైజర్ చల్ల వరప్రసాద్, యూనియన్ కన్వీనర్ సేమాల వీరభద్రరావు, కమిటీ మెంబర్స్ నిమ్మలపూడి రవివర్మ, బల్ల హేమంత్, ఉత్తరాల సోమేశ్వరరావు, గంగా వెంకట చందు, జనుపే పూర్ణచంద్రరావు, విజయభాస్కర్, రవి గొల్ల, పోలిపల్లి విజయభాస్కర్, నీలాద్రి సురేష్ కుమార్, ఊర్ల శ్రీరాములు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల విశ్వాసమే భాష్యం ఎదుగుదలకు దోహదం చేసింది - భాష్యం ఛైర్మన్ భాష్యం రామకృష్ణ






**రాజమహేంద్రవరం; అఖండ భూమి;** భాష్యం అనే విత్తనాన్ని నాటి అది శాఖోప శాఖలుగా విస్తరించి మహా వృక్షంలా ఎదగడానికి కారకులైన తల్లిదండ్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. సోమవారం స్థానిక జె.కె.గార్డెన్స్ లో భాష్యం 25 విద్యా వసంతాలు రజతోత్సవ వేడుకల్లో భాగంగా రాజమహేంద్రవరం దానవాయిపేట లో భాష్యం ఇంగ్లీష్ మీడియం స్కూల్ ని స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 2001-02 విద్యా సంవత్సరం మొదటి బ్యాచ్ విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో భాష్యం విద్యాసంస్థలను స్థాపించి 25 వసంతాలను పూర్తి చేసుకుని ఇంతమంది ఆత్మీయుల సమక్షంలో రజతోత్సవ వేడుకలను జరుపుకోవడం నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. మాపై నమ్మకం ఉంచి తమ పిల్లలను భాష్యంలో చేర్పించిన తల్లిదండ్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. రాజమహేంద్రవరం దానవాయిపేటలో మొదటి బ్రాంచ్ ను ప్రారంభిస్తున్నామని పత్రికా ముఖంగా తెలియజేయడం జరిగిందన్నారు. ఇదే సమయానికి నా కుమారుడు భాష్యం సాకేత్ రామ్ గుంటూరులో జన్మించడం జరిగిందన్నారు. అందుకే రాజమహేంద్రవరం బ్రాంచ్ అంటే తనకు ప్రత్యేకమైన అభిమానమన్నారు. తల్లిదండ్రుల ఆధారాభిమానాలతో భాష్యం విద్యాసంస్థలు ఉభయ గోదావరి జిల్లాల్లో వేగంగా విస్తరించాయన్నారు. ఎంత ఎదిగినా మూలాలను మర్చిపోకూడదన్న విలువలను అనుసరించి ఈ విజయానికి కారకులైన తల్లిదండ్రులను సన్మానించుకోవడం నా గురుతర బాధ్యతగా భావిస్తున్నానన్నారు. భాష్యం విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ భాష్యం హనుమంతరావు మాట్లాడుతూ తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు ఎంతో శ్రమకోర్చి రాజమహేంద్రవరం దానవాయిపేటలో మొదటి బ్రాంచ్ ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సమయంలో మాకు వెన్నుదన్నుగా నిలిచిన మిత్రులకు, శ్రేయోభిలాషులకు, మా అకడమిక్ కోర్ టీం కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా మొదటి బ్యాచ్ విద్యార్థుల తల్లిదండ్రులైన 126 మందిని భాష్యం రామకృష్ణ, భాష్యం హనుమంతరావులు దుశాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ ఛైర్మన్ భాష్యం హనుమంతరావులను ఈస్ట్ 1, 2, 3, వెస్ట్ జోన్ల జెడ్ ఈ వో లు, ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. సభకు భాష్యం విద్యాసంస్థల ముఖ్య సలహాదారు మైఖేల్ రాజ్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఉభయగోదావరి జిల్లాల జెడ్ ఈ ఓ లు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# రీమల గంగాధర్ కు ఇంటర్నేషనల్ యూనివర్సిటీ అవార్డు



**కొయ్యూరు అల్లూరి జిల్లా జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** బాలల హక్కుల పరిరక్షణ కమిటీ జిల్లా కో కన్వీనర్ రీ మల గంగాధరకు ఇంటర్నేషనల్ యూనివర్సిటీ అవార్డు ను గణతంత్ర దినోత్సవ వేడుకల్లో డిస్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ వైస్ ట్రాన్స్లేట్ చేతుల మీదుగా అందజేశారు. శ్రీకాకుళంలో నిర్వహించిన చేయూత ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన దాదాపు 13 సంవత్సరాల క్రితం ప్రజలకు అనేక రకాల సేవలు అందిస్తూ విద్యార్థులకు ప్రతి ఏటా పదో తేదీ పరీక్షలు సమయంలో ప్లాంట్స్ పెన్నులు పెన్సిల్స్ స్కేల్స్ ఎరైజర్స్ వాటర్ బాటిల్స్ ప్రతి సంవత్సరం ఇస్తున్నందున ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఉపాధ్యాయులను తల్లిదండ్రులను గౌరవిస్తూ సమాజం పట్ల ఎలా ఉండాలి ఎలా బ్రతకాలి అని మంచి ఆలోచనలు కలిగేలా విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు చెప్పడం జరుగుతుందన్నారు బాలల హక్కుల పరిరక్షణ కమిటీ ద్వారా బాల్య వివాహం జరగకుండా వివిధ గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు గిరిజన ప్రాంతం నుండి అనారోగ్యంతో విశాఖపట్నం లో చికిత్స నిమిత్తం జాయిన్ అయిన పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించాలని అక్కడ డాక్టర్లతో మాట్లాడడం జరుగుతుందని తెలియజేశారు కేజీహెచ్ లో ఎవరైనా మరణించిన తర్వాత బాడీని స్వగ్రామానికి తీసుకురావడానికి అంబులెన్స్ అందుబాటు లేకపోతే సంబంధిత ఐటీడీఏ పీవో మాట్లాడి అంబులెన్సులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు రాష్ట్రంలో ఏ ప్రభుత్వ ఉన్నప్పటికీ అన్ని శాఖల అధికారులతో సత్సంబంధాలు కలిగి ప్రజలకు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తూ ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యే వ్యక్తిగా అధికారులతో మాట్లాడడం జరుగుతుందని తెలిపారు పట్టణాల్లో రోడ్లమీద పేదలు ఆకలితో ఉన్నవారికి అప్పుడప్పుడు భోజన పట్లలో అందడం జరుగుతుందన్నారు పట్నాల్లో అర్ధరాత్రి మున్సిపల్ కార్మికులు రోడ్లు శుభ్రం చేసే సమయంలో వారికి భోజనం పట్ల పాటు మజ్జిగ ప్యాకెట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు అలాగే సొంత పార్టీ నాయకులతోనే కాకుండా మతభేదం కుల బేధం లేకుండా అన్ని రాజకీయ పార్టీ నాయకులతో సత్సంబంధాలు ఏర్పరచుకొని మంచి నేతగా రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదుగుతూ ఉన్నారు గిరిజన ప్రాంతం నుండి పట్నానికి ఆసుపత్రి పని మీద వే కానీ పరీక్షల నిమిత్తం ఎవరైనా వస్తే వారికి ఉండడానికి షెల్టర్లు. ఈ అవార్డును గణతంత్ర దినోత్సవం రోజున తీసుకోవడం ఆనందాన్నిచ్చిందని తెలిపారు ఈ అవార్డు అందుకోవడంతో రాష్ట్ర బాలల హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు జి దామోదర్ రాష్ట్ర కమిటీ కో కన్వీనర్స్ కాంగ్ శు భశర్మ స్వర్ణ కుమారి ఆనందం వ్యక్తం చేశారు



## స్వతంత్ర జనతా పార్టీ రిపబ్లిక్ వ్యవస్థాపకులు, బర్రె ఆనంద్ కుమార్, ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర ఉత్సవ వేడుకలు




**రాజమహేంద్రవరం; జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని స్థానిక గోకవరం బస్టాండ్ అంబేద్కర్ కాంస్య విగ్రహము వద్ద, స్వతంత్ర జనతా పార్టీ రిపబ్లిక్ వ్యవస్థాపకులు, బర్రె ఆనంద్ కుమార్, ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర ఉత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బర్రె ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాల అయినప్పటికీ, ఇంకా కుల వివక్ష అట్టడుగు తరగతులు, పేద, బడుగు బలహీన వర్గాలు, వెనుకబడి ఉన్నాయి, అభివృద్ధి సంక్షేమం ప్రతి సామాజిక వర్గానికి, అందినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం,ఈ నేపథ్యంలో స్వతంత్ర జనతా పార్టీ రిపబ్లికన్, ఆవిర్భవించి మూడు వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో, మొదటగా బైక్ ర్యాలీ గొప్పగా జరిగిందన్నారు, జై భీమ్ నినాదాలు చేస్తూ ర్యాలీగా అంబేద్కర్ కాంస్య విగ్రహం దగ్గరకు చేరుకొని ఆనంద్ కుమార్ మాట్లాడుతూ,భారత రాజ్యాంగం రూపొందించి భారతదేశ సంక్షేమ రాజ్యంగా తీర్చిదిద్దాలని దూర దృష్టితో ఆ సామాజిక న్యాయం సమానత్వం వంటి ఉన్నతమైన విలువలను రాజ్యాంగంలో పొందుపరిచిన మహనీయులుమీరు, కలలు కన్న సంక్షేమ భారతదేశం వైపు దేశం ఎంతో సర్వోన్నతమైన అభివృద్ధి సాధిస్తూ ప్రపంచ దేశాల మధ్య ప్రత్యేక స్థానం ప్రత్యేక గౌరవం కలిగి ఉంది, భారత స్వాతంత్ర్య సాధన కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలు త్యాగం చేసి అందించిన ఈ స్వేచ్ఛ స్ఫూర్తి ప్రపంచవ్యాప్తంగా విరజిల్లాలని సంకల్పంతో రాజ్యాంగ స్ఫూర్తితో పునరంకితం అవ్వాలని స్వతంత్ర జనతా పార్టీ రిపబ్లిక్ వ్యవస్థాపక అధ్యక్షులు బర్రె ఆనంద్ కుమార్ పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో ప్రశాంత్ కుమార్, ప్రదీప్, అనిల్, బి శ్రీను, ఈ రాంబాబు, పల్లకడియం, టి.గోపి, మునగాల, డి నాగేశ్వరరావు రామచంద్రపురం, కే శాంతి స్వరూప్, ఎస్ విజయ రాజు, గొర్రెల కన్నబాబు దోసకాయలపల్లి, హనుమంతు కె తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నవాబుపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి హనుమ కి జిల్లా ఉత్తమ సేవా పురస్కారం.



**ఆలమూరు, జనవరి 27(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం నవాబుపేట గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న వి.హనుమ జిల్లా ఉత్తమ సేవా పురస్కారం అవార్డుకు ఎంపికయ్యారు.భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు అందించే సేవల విభాగంలో హనుమను ఎంపిక చేసింది.ఈ మేరకు కార్యదర్శి హనుమ అమలాపురంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, ఎస్పీ రాహుల్ మీనా చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.నవాబుపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి జిల్లా ఉత్తమ సేవా పురస్కారం అవార్డు స్వీకరించడం పట్ల ఎంపీడీఓ ఏ రాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య హర్షం వ్యక్తం చేసారు.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను మర్యాదపూర్వకంగా కలిసినశివశక్తి మినీ గూడ్స్ వ్యాన్స్ అసోసియేషన్



**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట శివశక్తి మినీ వ్యాన్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు పీలా మహేష్, ఉపాధ్యక్షుడు మండపాక వెంకటేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడిగా మందపాక సత్యనారాయణ కమిటీ సభ్యులందరూ కలిసి జగ్గంపేట మండలం ఇర్రిపాక ఎమ్మెల్యే స్వగృహంలో జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నూతన కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు పీల మహేష్ మాట్లాడుతూ జగ్గంపేటలో శివశక్తి మినీ వాన్స్ అసోసియేషన్ ఏర్పడి 30 సంవత్సరాలు అవుతుందని మాకు వ్యాన్లు నిలుపుదల చేసుకునేందుకు స్థలం లేదని ప్రభుత్వం ద్వారా స్థలం ఏర్పాటు చేసి అసోసియేషన్ భవనం కట్టుకునేందుకు సహకరించాలని ఎమ్మెల్యే నెహ్రూకువిన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శివశక్తి మినీ వ్యాన్స్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు గంగాధర్ , దుర్గాప్రసాద్, రాంబాబు, రవి, రామకృష్ణ, ఆది, శ్రీను, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం



**శ్రీశైలం జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణం కోసం దేవస్థానం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి కుమారస్వామి వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా సర్కారిసేవగా నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు,పెరుగు,తేనె,నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## ఎల్.వో.సి అందజేసి ఆదుకున్న ఎమ్మెల్యే బుడ్డా!



**ఆత్మకూరు: శ్రీశైలం జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** ఆత్మకూరు : అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చేరిన వ్యక్తి చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఎల్.వో.సి మంజూరు చేసి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఓ నిండు ప్రాణాన్ని కాపాడారు. ఆత్మకూరు మండలం శ్రీపతిరావుపేట గ్రామానికి చెందిన నవురు చంద్రారెడ్డి గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ.. గుంటూరులోని రమేష్ హాస్పిటల్స్ నందు చికిత్స పొందుతున్నారు. ఓపెన్ హార్ట్ సర్జరీ అవివర్యం కావడంతో ఆర్థికంగా ఇబ్బందిపడుతున్న వారు తమ సమస్యను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి దృష్టికి తీసుకురావడంతో తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి రూ.3,05,038/- ల ఎల్.వో.సి ని మంజూరు చేయించారు. ఈ మేరకు మంగళవారం వారి కుటుంబ సభ్యులకు ఎల్ ఓ సి, పత్రాన్ని శ్రీశైలం నియోజకవర్గం టిడిపి నాయకులు వై.యుగంధర్ రెడ్డి అందజేశారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందని, వైద్యం కోసం అడిగిన వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద నిధులు విడుదల చేసిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి కి బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

## విశ్వనాధపురం వెల్లంపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది




**త్రిపురాంతకం జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలం లోని విశ్వనాధపురం మరియు వెల్లంపల్లి గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి బి సంగమేశ్వరరెడ్డి అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం అయినది ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి బి సంగమేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో పండించే పంటల గురించి అడిగి తెలుసుకున్నారు.అలాగే వెల్లంపల్లి గ్రామంలో వరి పంటలు పరిశీలించడం జరిగింది. పంటలను పరిశీలిస్తూ పంటలు వేసిన ప్రతి రైతు రబీ సీజన్ కు సంబంధించి పంట నమోదు చేపించు కోవాలి అని రైతులకు తెలియచేసారు. అదే విధముగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకొని వాళ్ళు ఉంటే తప్పనిసరిగా చేపించు కోవాలి అని తెలియచేసారు. అదేవిధంగా యూరియా నిల్వలు సమృద్ధిగా త్రిపురాంతకం మండలంలో ఉన్నాయి అని రైతులకు కావలసిన మెరికే యూరియా మాత్రమే తీసుకోగలరని,తొందరపడి యూరియా దొరకదు అని అధికముగా యూరియా కోని నిల్వ చేసుకొనరాదు అని తెలియ చేసారు. వరి పంటలో అధికంగా యూరియా వాడటం వలన ఆకు చుట్టూ పురుగు, అగ్గి తెగ్గులు వృధిత్తి ఎక్కువ అయ్యి పంటలు దెబ్బ తింటాయి అని తెలియ చేసారు. వరి పంటలో 3 దఫలుగా యూరియా వెయ్యాలి అని ఒక్కో దఫాకు ఎకరానికి 35 కిలోల మెరికే వెయ్యాలి అని తెలియ చేసారు. అదే విధముగా చిరు పొట్ట దశలో ఉన్నపుడు యూరియా బదులుగా అమోనియం సల్ఫేట్ మరియు పోటాష్ వేసుకోవాలి అని ,సూచించారు. అదే విధముగా ప్రైవేట్ ఎరువుల దుకాణాలు, రైతు సేవ కేంద్ర లల్లో కలిపి 153 టన్నులు యూరియా నిల్వలు ఉన్నాయి అని ఇంకా వచ్చే 2 రోజులల్లో ఇంకా యూరియా వస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు రమణ రెడ్డి, జాషువా మరియు గ్రామ రైతులు, పెద్దలు పాల్గొన్నారు.

## బాలికలు స్వయంరక్షణ నైపుణ్యం, మానసిక, శారీరక దృఢత్వం కలిగి ఉండాలి. క్ అజయ్ కుమార్.సిఐ

విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి.

సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి.




**యర్రగొండపాలెం, జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థులు ఇష్టపడి, కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని యర్రగొండపాలెం సీఐ కే అజయ్ కుమార్ అన్నారు.మంగళవారం నాడు యర్రగొండపాలెంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రిన్సిపల్ ఎస్ తిరుమలదేవి అధ్యక్షతన జరిగిన పదవ తరగతి విద్యార్థుల వార్షికోత్సవ మరియు వీడ్కోలు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఐ కే అజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి మార్కు లు సాధించి తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు,పాఠశాలకు,మంచి పేరు తీసుకురావాలని అన్నారు.అలాగే బాలికలు తప్పనిసరిగా స్వీయ రక్షణ నైపుణ్యం కలిగి ఉండాలని,ఎదుటి వారి నుంచి తమను తాము రక్షించుకోవడం నేర్చుకోవాలని తెలిపారు.స్వీయరక్షణ నైపుణ్యాలు,మానసిక, శారీరకంగా దృఢంగా ఉండాలని,ఆదేవిధంగా సైబర్ భద్రత నియమాలు గురించి వివరిస్తూ మొబైల్ ఫోన్స్ ఎక్కువగా వాడటం వల్ల సైబర్ క్రైమ్ లాంటి నేరాలు జరగడానికి అవకాశం ఉందని తెలిపారు.అనాధరైస్డ్ యాప్స్, మొబైల్స్ వచ్చే లింకులు ఓపెన్ చేయవద్దని సూచించారు.అనంతరం ప్రిన్సిపల్ ఎస్ తిరుమల దేవి ఉత్తమ ఎంఈఓ గా అవార్డు అందుకున్న ఎంఈఓ పి ఆంజనేయులు ఘనంగా సన్మానించారు.ఎంఈఓ సేవలను కొనియాడారు.అలాగే ఉత్తమ కానిస్టేబుల్ గా ఎంపికైన డి మౌలాలి సన్మానించారు.ఈ కార్యక్రమంలో సీఐ కే అజయ్ కుమార్, ఎంఈఓ పి ఆంజనేయులు, ఎంఈఓ 2 మల్లు నాయక్, ఎస్సై పి చౌడయ్య,కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో ఘనంగా జరిగిన ఫేర్వెల్ డే

అమ్మలాంటి రక్షణ కేజీ బేబీ ప్రిన్సిపాల్ లీల్లీ ప్రకాష్ పాణి





**పుల్లల చెరువు జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** పుల్లల చెరువు మండల పరిధిలోని కేజీబీవీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో మంగళవారం విద్యార్థుల షేర్వాల్స్ డే ప్రిన్సిపల్ లీల్లీ ప్రకాష్ వాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రిన్సిపాల్ మేడం ఉపాధ్యాయుని లను వేదికపైన సన్మానించారు. ప్రిన్సిపల్ మేడం ఉపాధ్యాయనీలు విద్యార్థులని తమ సొంత పిల్లల్లాగా చేసుకున్నారని ప్రిన్సిపల్ మేడం కాదు మా అమ్మ ! అని విద్యార్థులు వాపోయారు. ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు వందరోజుల స్టడీ అవర్స్ క్రమం తప్పకుండా విద్యార్థులు వారి సంకల్పంతో చదువుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని మంచి మార్కులు లభించాలని ముందుగా టెన్త్ క్లాస్ విద్యార్థులకు నేను వివరిస్తున్నానని ప్రిన్సిపాల్ మేడం చెప్పారు. అలాగే పుల్లలచెరువు కేజీబీవీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులు చదవాలంటే ఆసక్తి చూపిస్తున్నారని విద్యార్థులు తమ ఇళ్ల వద్ద కంటే విద్యాలయంలోని ఉండటానికి ఇష్టపడుతున్నారని విద్యార్థులని తల్లిదండ్రుల కంటే ఎక్కువగా కంటికి రెప్పలా చూస్తూ క్రమశిక్షణలో చూసుకుంటున్న మా ఉపాధ్యాయులకి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. అలాగే విద్యార్థులకు అతి కష్టమైన సబ్జెక్ట మ్యాక్స్ కానీ విద్యార్థులకి మ్యాక్స్ సబ్జెక్ట అంటే కష్టంగా కాకుండా ఇష్టంతో చదవాలని విద్యార్థులకి కష్టమైన సులభమైన తమ పట్టుదలతో విజయాలను సాధించాలని విద్యార్థులను ప్రోత్సహిస్తూ సబ్జెక్ట విద్యార్థులకి అర్థం అయ్యేలా బోధిస్తున్న మాక్స్ మేడానికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు..

## స్వాతంత్ర సమరయోధుల చేతిలో మద్యం బాటిల్, ఇదీ రాజమండ్రి సిటీ నడిబొడ్డున తాగుబోతుల తతంగం

చోద్యం చూస్తున్న ప్రభుత్వ యంత్రాంగం ....

గణతంత్ర దినోత్సవ మరుసటి రోజున జరిగిన దారుణం చోద్యం చూస్తున్న కూటమి ప్రభుత్వ నిర్వాకం ....

ఇరవైనాలుగు గంటల మధ్యం అమ్మకం కు నిలువెత్తు నిదర్శనం ....

కంబాల చెరువు, దండి మార్చ్ విగ్రహాల వద్ద మాజీ ఎంపీ భరత్ బైఠాయింపు ....



**రాజమహేంద్రవరం; జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** రాజమండ్రి సిటీ, కంబాల చెరువు, దండి మార్చ్ స్వాతంత్ర సమరయోధుల విగ్రహాల వద్ద వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ బైఠాయింపు... గణతంత్ర దినోత్సవం నాడు మహనీయుడు డాక్టర్ అంబేద్కర్ గారిని విస్మరించిన ప్రభుత్వం, మరుసటి రోజు ఇవాళ కంబాల చెరువు, దండి మార్చ్ స్వాతంత్ర సమరయోధుల చేతిలో మద్యం బాటిల్ పెట్టిన ఘటన, ఇదీ కూటమి ప్రభుత్వం మరియు యంత్రాంగం నిర్వాకం.. తూర్పు గోదావరి జిల్లా హెడ్ క్వార్టర్స్ రాజమండ్రి నగరంలో మద్యం ఏరులై పారుతుంది తాగిన మత్తులో ఏమి చేస్తున్నామో కూడా తెలియని మైకంలో మహనీయుల చేతిలో మద్యం సీసాను పెట్టి మన దేశ కీర్తిని అగౌరవ పరుస్తుంటే చోద్యం చూస్తున్న యంత్రాంగం... భరత్ మాట్లాడుతూ విషయం తెలిసి ఇక్కడకు వచ్చి గంటన్నర కావస్తున్నా పోలీస్ యంత్రాంగం చోద్యం చూస్తున్నారు తప్ప కనీసం ఆ మహనీయులు చేతిలో ఉన్న మద్యం సీసాను తొలగించని పరిస్థితి, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, ఆరుగురు ప్రజాప్రతినిధులు ఇక్కడ ఉన్నా ఈ తరహా అసాంఘిక కార్యక్రమాలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు అంటే ఎంత సిగ్గు చేటు, అక్కడ సి సి ఫుటేజ్ ద్వారా నిందితున్ని పట్టుకోవాలని వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది అని లేని పక్షంలో నిరసన ఉధృతం చేస్తామని భరత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రేణులు పాల్గొన్నారు

## తెలుగుదేశం విశ్వవిద్యాలయమైతే.. పార్టీ సిద్ధాంతాలు, చరిత్ర తిరుగులేని రాజకీయ సిలబస్ : ప్రత్తిపాటి

టీడీపీ కమిటీల శిక్షణా తరగతుల్లో పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షులకు పార్టీ విధులు-బాధ్యతలు, పార్టీ బలోపేతం, పార్టీ కేడర్ నడవడిక అంశాలపై దిశానిర్దేశం చేసిన సీనియర్ నాయకులు, మాజీమంత్రి ప్రత్తిపాటి

ప్రత్తిపాటి శిక్షణావిధానాన్ని, సామాన్య కార్యకర్తలా పార్టీ శ్రేణులతో కలిసి కూర్చొని గమనించిన టీడీపీ అధినేత,ముఖ్యమంత్రి చంద్రబాబు

నూతన సభ్యులు మెచ్చేలా, వారి మెదళ్లలో నాటుకుపోయేలా పార్టీ విధివిధానాలు, సిద్ధాంతాలు చక్కగా వివరించారని ప్రత్తిపాటిని ప్రశంసించిన చంద్రబాబు





**చిలకలూరిపేట జనవరి 27 (అఖండ భూమి న్యూస్);** స్వర్గీయ నందమూరి తారకరామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ రాజకీయరంగంలో తిరుగులేని విశ్వవిద్యాలయమని, ఆ మహనీయుడు నిర్దేశించిన పార్టీ సూత్రాలు, సిద్ధాంతాలు, చరిత్ర తిరుగులేని గొప్ప రాజకీయ సిలబస్ అని మాజీమంత్రి, సీనియర్ నాయకులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీల శిక్షణా తరగతుల్లో భాగంగా మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ప్రారంభించిన వర్క్ షాప్ లో ప్రత్తిపాటి పాల్గొన్నారు. పార్లమెంటరీ ఉపాధ్యక్షుల యొక్క విధులు-బాధ్యతలు, పార్టీ బలోపేతం, సుస్థిరతకు వారు తీసుకోవాల్సిన చర్యలు, అనుబంధ సంఘాల బలోపేతం అంశాలపై పార్టీ పార్లమెంటరీ కమిటీల ఉపాధ్యక్షులకు నిర్వహించిన తరగతుల్లో ఆయన పార్టీ శ్రేణులకు పలు కీలక సూచనలు అందచేసి, వారితో తన అనుభవం, ఆలోచనలు పంచుకున్నారు.దేశంలో మరే ప్రాంతీయ పార్టీకి లేని గుర్తింపు, మనుగడ టీడీపీకే సొంతమని, ఒకప్రాంతీయ పార్టీ దేశ రాజకీయాలను శాసించే స్థాయికి ఎదగడం సామాన్య విషయం కాదని ప్రత్తిపాటి నూతనకమిటీ సభ్యులకు సూచించారు. దేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం వచ్చినా, రాష్ట్ర ప్రయోజనాలు.. తెలుగు ప్రజల శ్రేయస్సు, సంక్షేమానికే టీడీపీ అధికప్రాధాన్యత ఇచ్చిందన్నారు. పార్టీ కేడర్ ప్రజల తలలో నాలుకలా ఉండాలని, ప్రజలకు టీడీపీ అంటే ఎనలేని గౌరవం, అభిమానం ఉంటాయని, క్రమశిక్షణ, నైతికత, నిబద్ధతతో ప్రతి కార్యకర్త వ్యవహరిస్తారని, వాస్తవాలను గుర్తించి క్షేత్రస్థాయిలో నూతన కమిటీలు మసలుకోవాలని ప్రత్తిపాటి తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేస్తుంది

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న అంబేద్కర్ మహాశయులకు, విజ్ఞాపన పత్రం



**రాజమహేంద్రవరం; జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** తమ జీవితం ప్రజాసేవకే అంకితం చేసిన ఉద్యోగులకు నెలాఖరులో జీతం చెల్లిం పే అనిశ్చితంగా మారడం తీవ్ర అన్యాయం, కొందరు వ్యక్తిగత చర్యలు వల్ల భారత రాజ్యాంగ స్ఫూర్తి కొల్లగొట్టబడుతూ దాని లక్ష్యాలకు విరుద్ధమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదనను మీ దృష్టికి తీసుకురావాల్సిన అవసరం ఏర్పడింది, రాష్ట్రంలో కొన్ని అంశాలు మాకు అత్యంత బాధాకరంగా మారాయి పరిశీలించి న్యాయం జరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి మీ ద్వారా చేరవేయాలని మా ఆకాంక్ష, భారత రాజ్యాంగ విలువలు పరిరక్షణతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు విజ్ఞప్తి. భారత రాజ్యాంగం రూపొందించి భారతదేశాన్ని సంక్షేమ రాజ్యంగా తీర్చిదిద్దాలని దూర దృష్టితో సామాజిక న్యాయం సమానత్వం వంటి ఉన్నతమైన విలువలను రాజ్యాంగంలో పొందుపరిచిన మహనీయులు మీరు, మీరు కలలు కన్నా సంక్షేమ భారతదేశం వైపు ఎంతో సర్వోన్నతమైన అభివృద్ధి సాధిస్తూ ప్రపంచ దేశాల మధ్య ప్రత్యేక స్థానం ప్రత్యేక గౌరవం సంపాదించడంలో మీ కృషి అపారమైనది, భారత స్వాతంత్ర సాధన కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేసి అందించిన ఈ స్వేచ్ఛ స్ఫూర్తి ప్రపంచవ్యాప్తంగా విరుజిల్లాలని సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సేవలో నిబద్ధతతో పనిచేస్తుంది, గౌరవనీయులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు అహర్నిషలకు కృషి చేస్తూ రాజ్యాంగానికి లోబడి ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థలో లక్షల మంది ఉద్యోగులు నిత్యం ప్రజలకు సేవలు అందిస్తున్నారు ఇటీవల కాలంలో ఈ ఉద్యోగుల అధిక పని భారం మోపబడుతూ పనివంతుడు తీవ్రత పెరిగి సమస్యలు పరిష్కరించాలని ఉద్దేశంతో పలు వేదికల ద్వారా ఆందోళన వ్యక్తం చేయగా ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యలు పరిష్కారానికి హామీ ఇవ్వగా కానీ నేటికీ ఈ హామీలకు స్పష్టమైన కార్యాచరణ కనిపించకపోవడం ఆందోళనకరం తూర్పుగోదావరి జిల్లాలో కొందరు అధికారులు పనులు పూర్తి చేయకపోతే జీతాలు నిలబదలు చేస్తామంటూ వాట్సాప్ సందేశాల ద్వారా సచివాలయం బెదిరించడం భారత రాజ్యాంగ విలువలకు పూర్తిగా విరుద్ధమైన చర్యగా మేము భావిస్తున్నాం తమ జీవితం ప్రజాసావకి అంకితం చేసిన ఉద్యోగులకు నెలాఖరులో జీతం చెల్లె లినికే అనేచితంగా మారడం తీవ్ర అన్యాయం, ఉద్యోగులు తమ విధుల్లో ఎక్కడైనా వెనుకబడితే వారి సమస్యలను అధ్యయనం చేసి పరిష్కరించి ఉత్సాహపరిచి ముందుకు నడిపించాల్సిన బాధ్యత పరిపాలనపై ఉంటుంది, భయభ్రాంతులకు గురి చేసే విధంగా చర్యలు తీసుకోవడం వల్ల ఉద్యోగులు కుటుంబాలు ఆవేదనకు లోనఅవుతున్నాయి, దీనికి విరుద్ధంగా జీతాలు చెల్లింపులు నిరాకరించిన అధికారులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని మా సంఘ విజ్ఞప్తి చేస్తుంది. మేము రాజ్యాంగ విలువలకు రాజ్యాంగ లక్ష్యాలకు లోబడి క్రమశిక్షణతో ప్రజలకు సేవ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషిస్తాము 77 గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఈ హామీని మీకు ఇస్తూ మీరు కోరుకున్న విధంగా భారత రాజ్యాంగం ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాము, ఈ కార్యక్రమంలో పి గిరి ప్రసాద్ వర్మ, డిస్టిక్ ప్రెసిడెంట్ ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్, వెంకటేశ్వరరావు వి సి, అనిత పోస్మా కుమారి, ఉమెన్స్ డిస్టిక్ చైర్మన్ వింగ్, సిహెచ్ సీతా రాఘవులు, ఎస్ కే బాబి, పి నాగ సత్య వేణి, డిస్టిక్ వైస్ చైర్మన్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

# ఘనతంత్ర దినోత్సవం రోజున గైరాజరైన ఉపాధ్యాయుడు పై చర్యలు తీసుకోలి

నిత్యం పాఠశాలకు డుమ్మా కొడుతున్న ఉపాధ్యాయుడు పై చర్యలు తీసుకోలి...?

మండల స్థాయి ఎంఈఓ పర్యవేక్షణ లేకపోవడమే

**అల్లూరి జిల్లా అనంతగిరి జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** అనంతగిరి మండలం లో పెదకోట పంచాయతీ చింతలపాలెం గ్రామంలో ఎంపీపీ పాఠశాల లో 77వ ఘనతంత్ర దినోత్సవం వేడుకలు రోజున కూడా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు డుమ్మా కొట్టి ఇంటికి పరిమితం అయ్యాడంటే ఈయన ఎంత బాధ్యతగా విధులు నిర్వహిస్తున్నాడు అంటే అర్థం చేసుకోవచ్చు ఇది ఇలా ఉండగా పెద్దకోట పంచాయతీ చింతలపాలెం పాఠశాలలో 35 మంది విద్యార్థులు చదువుతుండగా వారికీ నిత్యం విద్యా బోధన అందడం లేదని డుమ్మా కొడుతున్న ఉపాధ్యాయుడుని గ్రామస్తులు తెలుసుకొని 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణంలో జెండా ఎగరేవేస్తూ విద్యార్థులతో జాతీయగీతం పాడిస్తూ ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు, పాఠశాలకు డుమ్మా కొట్టిన ఉపాధ్యాయులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు, అయితే స్థానిక గ్రామస్తులు మాట్లాడుతూ గత 2025 సంవత్సరం నుంచి ఉపాధ్యాయుడు లేక 35 మంది విద్యార్థులు విద్యకు దూరమయ్యారు, అయితే కొత్తగా ఉపాధ్యాయుడు నియమించినప్పటికీ చింతలపాలెం పాఠశాలలో విద్యాబోధన విద్యార్థులకు అందడం లేదని గ్రామస్తులు ఉపాధ్యాయుడు పై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, అలాగే చింతలపాలెం ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయుడు ఘనతంత్ర దినోత్సవం రోజులే కాదు నిత్యం పాఠశాల కు గైరాజరవుతూ తనకంటూ ఒక ప్రదేశమించుకొని మొబైల్ ఆన్లైన్ హాజరు వేసుకుంటూ ఇంటికి తిరిగి ప్రయాణం అవుతున్నాడు ఈ విషయంపై మండల స్థాయి ఉన్నత అధికారులకు తెలియజేసినప్పటికీ డుమ్మా కొడుతున్న ఉపాధ్యాయుడు పై కనీసం శాఖ పరమైన చర్యలు కూడా తీసుకోకపోవడం విడ్డూరమని గ్రామస్తులు తెలిపారు, పాఠశాల ఉపాధ్యాయుడుని మీరు పాఠశాలకు ఎందుకు రావడం లేదని అడగగా పెద్దకోట నుంచి చింతలపాలెం గ్రామం వరకు రహదారి సౌకర్యం లేక నేను మీయొక్క గ్రామంలో రాలేకపోతున్నాను అని సమాధానం బదిలించారు అని గ్రామస్తులు విలేకరులకు తెలిపారు, ఉదాహరణకు ఇటువంటి పాఠశాల ఒకటే కాదు మండలంలో అనేక పాఠశాలలలో ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ మండల విద్యాశాఖ అధికారి చూసి చూడనట్టు వ్యవహరించడం, వల్ల మండలంలో విద్యకు దూరమవుతున్న విద్యార్థులు కనీసం ఉపాధ్యాయులపై మండల స్థాయి సంబంధిత ఉన్నత విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ లేకపోవడమే ఇటువంటి పరిణామం జరుగుతుందని చింతలపాలెం గ్రామస్తులు అలాగే అనంతగిరి




మండల ఆయా గ్రామాల ప్రజల నుండి గుసగుసలు వినిపిస్తున్నాయి, కాబట్టి ఇప్పటికైనా జిల్లాస్థాయి ఉన్నత అధికారులు చొరవ తీసుకుని పెద్దకోట పంచాయతీ చింతలపాలెం పాఠశాలలో డుమ్మా కొట్టుతున్న ఉపాధ్యాయుడు పై అలాగే మండలంలో ఇటువంటి డుమ్మ్మ కొడుతున్న ఉపాధ్యాయులపై శాఖ పరమైన చర్యలు తీసుకుని పర్యవేక్షణ లేని మండల విద్యాశాఖ అధికారిపై కూడా చర్యలు తీసుకోవాలని చింతలపాలెం గ్రామస్తులు అనంతగిరి మండల ప్రజలు కోరారు, ఇప్పటికైనా అల్లూరి జిల్లా సంబంధిత ఉన్నత అధికారులు చొరవ తీసుకుని ఇటువంటి బాధ్యత లేని ఉపాధ్యాయులపై అలాగే పర్యవేక్షణ లేని మండల స్థాయి ఉన్నత అధికారులకు చర్యలు తీసుకోవాలని చింతలపాలెం గ్రామస్తులు మండల ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## యువగళం' లోకేశ్ జీవితంలో.. రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపు : ప్రత్తిపాటి



లోకేశ్ మన నాయకుడు.. మనకు న్యాయంచేస్తాడనే నమ్మకాన్ని ప్రజలకు కలిగించింది....

నాటి యాత్రలో ఆయనతో సాగించిన ప్రయాణం ఎప్పటికీ నాకొక మధుర జ్ఞాపకం....

లోకేశ్ తో నాకున్న అనుబంధం ఆ సమయంలో మరింత బలపడింది :



**చిలకలూరిపేట జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** 2023 జనవరి 27న కుప్పంలో మొందలైన యువగళం పాదయాత్ర, నారా లోకేష్ ను ప్రజల హృదయాల్లో బలమైనా నాయకుడిగా ప్రతిష్టింపచేసింది. ఆయన పట్టుదల, సంకల్పాన్ని ప్రజలకు పరిచయం చేసింది. ఆ పాదయాత్ర లోకేశ్ జీవితానికి, రాష్ట్ర రాజకీయాయలకు కీలక మలుపుగా నిలిచింది. ప్రజా చైతన్యంతో పాటు, పతనమైన రాష్ట్ర భవిష్యత్తు పున:నిర్మాణమే తన లక్ష్యంగా లోకేశ్ నాడు ప్రారంభించిన యువగళం పాదయాత్ర, అతి తక్కువ కాలంలోనే అన్నివర్గాల ప్రజలకు చేరువైంది. రైతుల బాధలు.. నిరుద్యోగులు సమస్యలు. మహిళల కష్టాల పరిష్కారం దిశగా నాడు లోకేశ్ వేసిన అడుగులు నేడు కేవలం 18 నెలల్లోనే కార్యరూపం దాల్చాయి.

**కొన్ని తరాల ఆశలు, ఆశయాలకు లోకేశ్ ఇచ్చిన బలమైన హామీ...**

యువగళం కేవలం పాదయాత్ర కాదు.. భావి నాయకుడు లోకేష్ కొన్ని తరాల ఆశలు, ఆశయాలకు ఇచ్చిన బలమైన హామీ. సాఫ్ట్ లీడర్ నుంచి మాస్ లీడర్ గా లోకేష్ ఎదిగిన తీరు... ఎందరో దేశ యువ రాజకీయనాయకులకు ప్రేరణగా, స్ఫూర్తిగా నిలిచింది. యువగళం యాత్రతో.. ఇతను మన నాయకుడు. మన మాట వింటాడు.. మనకు న్యాయం చేస్తాడనే నమ్మకం ప్రజల్లో కలిగించడంలో లోకేష్ విజయం సాధించారు. యువగళంతో అటు పార్టీ కార్యకర్తలతో పాటు.. 5 కోట్ల ప్రజల అభిమానాన్ని, విశ్వాసాన్ని, అంతులేని నమ్మకాన్ని లోకేష్ చూరగొన్నారు. నమ్మకమైన ప్రజానాయకుడిగా జనహృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించారు. ఏపీని ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా మార్చడంలో లోకేష్ తనకు తానే సాటిగా నిలిచాడు. తాత పట్టుదల. తండ్రి మార్గదర్శకత్వం.. ఆలోచనా ధృక్పథంతో పెట్టుబడిదారుల్ని ఆకట్టుకోవడంలో లోకేష్ పాదరసం కంటే చురుగ్గా వ్యవహరిస్తున్నారు. ప్రపంచ ప్రతిష్టాత్మక కంపెనీలు..సంస్థల్ని ఏపీ వైపు మళ్లించడంలో నిష్ణాతులైన, తలపండిన రాజకీయ నాయకులకే ఆయన దిక్సూచిగా నిలుస్తున్నారు.

**లోకేశ్ తో సాగించిన ప్రయాణంలో ఆయనతో నా అనుబంధం మరింత బలపడింది : ప్రత్తిపాటి**

యువగళం యాత్రలో లోకేశ్ తో కలిసి నడిచిన నాటి మధుర క్షణాలు నాకు ఎప్పటికీ గుర్తుంటాయి. ఆయనతో నాకున్న అనుబంధం ఆ సమయంలో మరింత బలపడింది. వయసులో చిన్నవాడైనా. ఆలోచనల్లో.. రాజకీయ పరిశీలన.. విశ్లేషణలో ఆయన ఎంతో మెరుగ్గా ఉండేవారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, చాలా లోతుగా, భవిష్యత్ పరిస్థితులు కు తగినట్టుగా ఆలోచించేవారు. యువగళం యాత్ర అద్దంకిలోకి వచ్చాక లోకేశ్ తో పాదం కలిపాను. విశాఖపట్నం చేరేవరకు యువనేతతో ముందుకు సాగాను." అని పత్రిపాటి మంగళవారం ఒక ప్రకటనలో నాటి అనుభవాలను గుర్తుచేసుకున్నారు.

## బిజెపి పార్టీ కార్యాలయంలో విస్తృత స్థాయి సమావేశం

ఏఎంసీ చైర్మన్ మచ్చలి మంగ తల్లి



**కో య్యూరు అల్లూరు జిల్లా జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** మన్యంలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడానికి అందరూ కష్టించి పని చేయాలని రాష్ట్ర జిల్లాస్థాయి నాయకులు సూచించడం జరిగిందని పాడేరు ఏఎంసి చైర్మన్ మచ్చలి మంగ తల్లి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రమైన పాడేరు పార్టీ కార్యాలయంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు రానున్న స్థానిక ఎన్నికల్లో విజయాలపై చర్చించడం జరిగిందన్నారు. అనంతరం పాడేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మంగతల్లి రాష్ట్ర మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షురాలుగా ఎంపిక కావడంతో శుభాకాంక్షలు తెలియజేస్తూ అందించి సాలువతో జిల్లా పార్టీ అధ్యక్షురాలు శాంతి కుమారి రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు పాంగి రాజారావు ప్రధాన కార్యదర్శి పెనుమాకుల రవికుమార్ ఎస్సీ ఎస్టీ మోనిటర్ ఆఫీసర్ దేవదాసు రాష్ట్ర మరియు జిల్లా ముఖ్య నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంగతల్లి మాట్లాడుతూ స్వర్గీయ లోకుల గాంధీ ఆశీస్సులు ఎల్లప్పుడూ తనపై ఉండాలని ఆకాంక్షించారు అనంతరం తమను సన్మానించిన వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు

## వైస్సార్సీపీ నియోజకవర్గ క్షేత్ర స్థాయి పార్టీ సంస్తిత నిర్మాణ సమావేశం..





**డోన్ ప్రతినిధి గణేష్, జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎ ం జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి నేడు నియోజకవర్గ క్షేత్రస్థాయి పార్టీ సంస్థత నిర్మాణ సమావేశం నిర్వహించడం జరిగింది. నూతనంగా ఎర్పాటు ఐనటువంటి కమిటీ సభ్యులు లను ఉద్యశించి ప్రశసంగించటం జరిగింది.ప్రతి ఒక్క కార్యకర్త గతము కంటే దీటుగా రేట్టింపు ఉత్సాహంతో పని చేయాలని ఆకాంక్షిస్తూ కార్యకర్తను ఉద్దేశించి ప్రసంగిస్తూ కార్యకర్తల్లో జోష్ నింపారు గతంలో అభివృద్ధి చూసారు రాబోవు రోజుల్లో కార్యకర్త కు ఉన్న స్థాయిలో కూర్చోబెడతాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ,నంద్యాల జిల్లా మాజీ జడ్పిటిసి చైర్మన్ పాపి రెడ్డి , డోన్ నియోజకవర్గం అబ్జర్వర్ దేశం సుధాకర్ రెడ్డి , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,మద్దతుదారులు, సానుభూతిపరులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రెవెన్యూ ఆదాయ లక్ష్యాలను వందశాతం అధిగమించాలి

జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా

**నంద్యాల, జనవరి 27 (అఖండ భూమి న్యూస్) :** జిల్లాలో ప్రధాన ఆదాయ వనరులైన ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, రిజిస్ట్రేషన్, రవాణా శాఖలకు కేటాయించిన వార్షిక ఆదాయ లక్ష్యాలను వందశాతం సాధించడమే కాకుండా అధిగమించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్?లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్?లో ఆదాయ వనరుల పెంపుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని శాఖల వారీగా ఆదాయ సాధన పురోగతిని సమీక్షించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్?తో పాటు ఎక్సైజ్, మైనింగ్, వాణిజ్య పన్నులు, రిజిస్ట్రేషన్, రవాణా శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆదాయం సృష్టించే శాఖల్లో వనరుల సమర్థ వినియోగం, క్షేత్రస్థాయి పర్యవేక్షణ, లక్ష్య సాధనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కేటాయించిన లక్ష్యాలను సాధించడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకుండా కఠిన చర్యలు తీసుకుంటూ ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు. మైనింగ్ శాఖకు సవరించిన ఆర్థిక లక్ష్యం రూ.250.50 కోట్లుగా ఉండగా, డిసెంబర్ వరకు కేవలం రూ.178 కోట్లు మాత్రమే సాధించారని కలెక్టర్ తెలిపారు. మిగిలిన






లక్ష్యాన్ని చేరుకునేందుకు మైనింగ్ శాఖ అధికారులు ప్రత్యేక కార్యాచరణతో కృషి చేయాలని సూచించారు. వాణిజ్య పన్నుల శాఖలో గత ఏప్రిల్ నుండి జనవరి వరకు నిర్ణయించిన రూ.618.31 కోట్ల లక్ష్యానికి గాను రూ.496.02 కోట్లు మాత్రమే సాధించారని, ఇంకా సుమారు రూ.120 కోట్ల లక్ష్యం మిగిలి ఉన్నందున దానిని త్వరితగతిన సాధించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రిజిస్ట్రేషన్ శాఖ విషయానికి వస్తే, రూ.202 కోట్ల లక్ష్యాన్ని మించి రూ.210 కోట్లు సాధించినట్లు అధికారులు కలెక్టర్?కు నివేదించారు. మార్చి నెలాఖరుకు ఈ ఆదాయాన్ని రూ.230 కోట్లకు పెంచగలమని సబ్-రిజిస్ట్రార్?లు ఆశాభావం వ్యక్తం చేశారు. రవాణా శాఖ ద్వారా 2025--26 ఆర్థిక సంవత్సరంలో డిసెంబర్ వరకు రూ.120.40 కోట్ల లక్ష్యానికి గాను రూ.88.42 కోట్లు మాత్రమే వసూలైనట్లు రవాణా శాఖ అధికారులు కలెక్టర్?కు వివరించారు. మిగిలిన లక్ష్య సాధనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎక్సైజ్ శాఖకు కేటాయించిన రూ.1200 కోట్ల వార్షిక లక్ష్యాన్ని అధిగమించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గత ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటూ రెవెన్యూ ఆదాయ శాఖల్లో వృద్ధి సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆదాయం తెచ్చిపెట్టే వనరులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ, లక్ష్య సాధనలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా కట్టుదిట్టంగా పనిచేయాలని స్పష్టం చేశారు.

# బాల కార్మికులను పూర్తిగా నిర్మూలించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి



జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** బాల కార్మికులను పూర్తిగా నిర్మూలించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత శాఖల అధికారులను కలెక్టరేట్ కార్యాలయంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, పునరావాసం పై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ వారి ఆదేశాల మేరకు జనవరి 26 వ తేది నుండి మార్చి 31 వ తేదీ వరకు నిర్వహించే చైల్డ్ లేబర్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా బాల కార్మికులను గుర్తించి వారిని పునరావాస కేంద్రాలకు పంపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా సంబంధిత యాజమాన్యాలను సెక్షన్ 3ఎ ప్రకారం కోర్టులో హాజరుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. రక్షించబడిన పిల్లలకు కౌన్సెలింగ్ ఇచ్చి, అవసరమైతే సోషల్ వెల్ఫేర్, బి.సి. వెల్ఫేర్ లేదా ఎడ్యుకేషన్ డిపార్ట్?మెంట్ హాస్టళ్లలో చేర్పించాలన్నారు. అలాగే వారికి మెడికల్ ఎగ్జామినేషన్ మరియు సైకియాట్రిస్ట్ ద్వారా కౌన్సెలింగ్ ఏర్పాటు చేయాలన్నారు. బాలకార్మికులను సరఫరా చేసే మధ్యవర్తుల మీద కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గత 3 నెలల్లో తనిఖీలు నిర్వహించి ఎన్ని కేసులు నమోదు చేశారని కలెక్టర్ కార్మిక శాఖ అధికారిని ప్రశ్నించగా, ప్రతి బుధవారం 'ఆపరేషన్ ముస్కాన్' మరియు ఇతర తనిఖీలు నిర్వహిస్తున్నామని, ఇద్దరిని పట్టుకున్నామని కార్మిక శాఖ అధికారి కలెక్టర్ కి వివరించారు.. కేవలం బుధవారం మాత్రమే కాకుండా, వారంలో వేర్వేరు రోజుల్లో ఆకస్మిక తనిఖీలు చేయాలని కలెక్టర్ కార్మిక శాఖ అధికారిని ఆదేశించారు.. కార్మిక శాఖ అధికారులు వారానికి ఎన్ని తనిఖీలు చేశారనే ఫోటోలు, వివరాలను డేట్ మరియు టైమ్ స్టాంప్?తో సహా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారికి సమర్పించాలని కలెక్టర్ కార్మిక శాఖ అధికారిని ఆదేశించారు. కార్మిక సిబ్బంది పనితీరు సరిగ్గా ఉండాలని, ఏదైనా తేడా జరిగితే కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ కార్మిక శాఖ అధికారిని హెచ్చరించారు.. సమావేశంలో కార్మిక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ పిడి విజయ, డిఈఓ సుధాకర్, సాంఘిక సంక్షేమ అధికారి రాధిక, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ జుబేదాబేగం, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద, తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించాలి

రిజిస్ట్రేషన్ ప్రక్రియలో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలి

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించాలని, అదే విధంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియలో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి రిజిస్ట్రేషన్ అధికారులను ఆదేశించారు.. మంగళవారం స్థానిక అబ్బాస్ నగర్ లోని కర్నూలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా సెల్ డీడ్?ల స్వీకరణ, డాక్యుమెంట్ల నమోదు విధానం, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, ఫైళ్ల భద్రత, కంప్యూటరైజ్డ్ ఎంట్రీలు, ప్రజలకు అందుతున్న సేవల తీరును కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.. డబుల్ రిజిస్ట్రేషన్ లాంటివి జరగకుండా రిజిస్ట్రేషన్ చేసే సమయంలో ఈసీ వెరిఫికేషన్



తో పాటు ప్రతి డాక్యుమెంట్?ను ఒకటి, రెండు సార్లు జాగ్రత్తగా పరిశీలించి, ఎటువంటి పొరపాట్లు జరగకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేయాలని కలెక్టర్ రిజిస్ట్రేషన్ అధికారులను ఆదేశించారు. డాక్యుమెంట్లలో వివరాలు సరిగా నమోదు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రిజిస్ట్రేషన్ అధికారులను ఆదేశించారు... రిజిస్ట్రేషన్ కోసం వచ్చే ప్రజలకు అనవసర జాప్యం లేకుండా నిర్ణీత సమయంలో సేవలు అందజేయాలన్నారు.స్లాట్ బుకింగ్ లో సర్వర్ సమస్యలు లేకుండా చూసుకోవాలన్నారు. అనంతరం అక్కడే ఉన్న ప్రజలతో కలెక్టర్ మాట్లాడుతూ స్లాట్ బుకింగ్, రిజిస్ట్రేషన్ పనులు ఏ విధంగా చేస్తున్నారు, ఏమైనా సమస్యలు ఉన్నాయా, స్లాట్ బుకింగ్ చేసుకున్న వెంటనే పిలిపిస్తున్నారా, లేదంటే ఎక్కువ సమయం వేచి ఉండే విధంగా చేస్తున్నారా అని కలెక్టర్ ప్రజలను ఆరా తీశారు.. స్లాట్ బుకింగ్ చేసిన వెంటనే నిర్దేశించిన సమయానికి పిలుస్తున్నారని, పూర్తి అవ్వగానే డాక్యుమెంట్ లు కూడా ఇస్తున్నారని కలెక్టర్ కి తెలిపారు. సమావేశంలో కర్నూలు ఇన్చార్జి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ భార్గవ్, కర్నూలు ఇన్చార్జి సబ్ రిజిస్ట్రార్ వర ప్రసాద్, రిజిస్ట్రేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చర్చి ఫాస్టర్ నిందితుడు

-ఓనర్ ఇంట్లో-పాస్టర్ దొంగతనం.

-ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన..

-అరెస్టు చేసి రిమాండ్ చేసిన పోలీసులు.




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, చర్చిలో క్రైస్తవులకు బైబిల్ కీర్తనలు, స్తోత్రములు నేర్పించే చర్చి ఫాస్టర్ రే దొంగగా మారిన సంఘటన ఆలస్యంగా ఆర్మూర్ పట్టణంలో సంచలనం సృష్టించింది. ఆర్మూర్ నియోజక వర్గం ఆలూరు మండలం మిర్ధపల్లీ గ్రామ చర్చిలో పనిచేసే రంజిత్ అనే ఫాస్టర్ ఆర్మూర్ పట్టణం లో ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. ఇంటి ఓనర్ ఇంటికి తాళం వేసి బయటికి వెళ్లారు. ఇదే అదనుగా భావించిన పాస్టర్ ఇంటి తాళాలు పగలగొట్టి ఓనర్ ఇంట్లో నుండి 5 లక్షల నగదును దొంగిలించాడు. ఇంటి యజమానికి అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి ఫాస్టర్ రంజిత్ ను విచారించగా దొంగతనం చేసినట్లు ఒప్పుకోవడంతో పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్ చేసినట్లు ఎస్ హెచ్ ఓ తెలిపారు.

# జిల్లాలో రవాణా శాఖ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ లో రవాణా శాఖ 'ఎ' గ్రేడ్ సాధించాలి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా






**నంద్యాల, జనవరి 27 (అఖండ భూమి న్యూస్) :** జిల్లాలో రవాణా శాఖ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్?లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు కలెక్టర్ రాజకుమారి గణియా, రవాణా శాఖ ప్రజలకు అందించే సేవలపై డిటిసి, ఆర్టిఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.... నంద్యాల జిల్లాలో రవాణా శాఖ తరపున ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు. గతంలో పాద పద్ధతి ప్రకారం వాహన రిజిస్ట్రేషన్లు ఏజెంట్ల ద్వారా చేయించి వాహనదారుల నుంచి అధిక డబ్బులు వసూలు చేయరాదన్నారు. జిల్లాలో వివిధ వాహనాలకు సంబంధించిన ప్రతి ఒక్కటి ఆన్లైన్ ప్రక్రియ ద్వారా జరగాలన్నారు. రవాణా శాఖ ద్వారా ప్రజలకు అందించే సేవలపై ఆర్టిజిఎస్ ద్వారా ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలుస్తోందన్నారు. కావున రవాణా శాఖ అధికారులు సిబ్బంది తమ పరిధిలో జరిగే వాహన రిజిస్ట్రేషన్లు, ఫిట్నెస్ సర్టిఫికెట్లు జారీ చేయడం, వాహనాలకు ట్యాక్స్ విధించడం, లైసెన్సులు మంజూరు చేయడం,తదితర పనులకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం వాహనదారుల నుంచి చలానా కట్టించాలన్నారు. కొంతమంది నిబంధనలకు విరుద్ధంగా పనిచేయడం వల్ల జిల్లా పర్ఫార్మెన్స్ తగ్గిపోయే అవకాశం ఉందన్నారు. రవాణా శాఖ అధికారులు, సిబ్బంది ప్రభుత్వ నిబంధనల ప్రకారం విధులు నిర్వహించి నంద్యాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రవాణా శాఖ పరిధిలో జరిగే పలు అంశాల గురించి ఆర్టీవోలకు కూలం కూషంగా వివరిస్తూ దిశ నిర్దేశం చేశారు.


# గిరిజన ఆశ్రమ పాఠశాల, ఏపీ మోడల్ స్కూల్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి





**నంద్యాల, జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** మహానంది మండలంలోని ట్రైబల్ గిరిజన ఆశ్రమ పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, వంటగది, మరుగుదొడ్లు, వసతి గదులు తదితర మౌలిక వసతులను సమగ్రంగా పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా సౌకర్యాలు, భోజన ఏర్పాట్లు, పారిశుద్ధ్య పరిస్థితులపై కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ వారికి ఏవైనా సమస్యలు ఉన్నాయా, భోజనం, వసతి, విద్య సంబంధిత ఇబ్బందులు ఏమైనా ఎదురవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను తెలియజేయాలని సూచించారు. అనంతరం నంద్యాల పట్టణంలోని బొమ్మల సత్రం ప్రాంతంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్?ను కూడా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడి వంటగదిని పరిశీలించి పరిశుభ్రత, భోజన నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన పథకం అమలుపై వివరాలు అడిగి తెలుసుకుని, విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందేలా తగిన సూచనలు జారీ చేశారు. పాఠశాలలలో విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, విద్యా ప్రమాణాలు అత్యంత ప్రాధాన్యతగా పేర్కొంటూ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టి ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవానికి డా. వెన్న ఈశ్వరప్ప రూ.10 వేల భారీ విరాళం



**గండీడ్. జనవరి 27.( అఖండ భూమి న్యూస్ ) :** గండీడ్ మండలం వెన్నచేడ్ గ్రామ ముద్దుబిడ్డ, సేవారత్న అవార్డు గ్రహీత, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. వెన్న ఈశ్వరప్ప మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. గ్రామంలో త్వరలో నిర్వహించనున్న శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవానికి ఆలయ కమిటీ ఆర్థిక సహాయం కోరగానే ఆయన సానుకూలంగా స్పందించారు. ఆలయ కార్యక్రమాలు మరింత వైభవంగా నిర్వహించాలనే ఉద్దేశంతో డా. వెన్న ఈశ్వరప్ప రూ.10,000/- (అక్షరాల పది వేల రూపాయలు) నగదును విరాళంగా అందజేశారు. ఆయన చేసిన ఈ సేవాభావాన్ని గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు హర్షాతిరేకాలతో ప్రశంసించారు. ఈ విరాళం అందజేత కార్యక్రమంలో ఓబీసీ మోర్చా పరిగి అసెంబ్లీ కన్వీనర్ తుప్ప విజయకుమార్, మండల ఉపాధ్యక్షులు గడ్డమీద మల్కయ్య, మాజీ మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు చాకలి బాలయ్య, గ్రామ బూత్ అధ్యక్షులు భూకలి శ్రీనివాస్, శక్తి కేంద్రం ఇంచార్జ్ నరేందర్ పాల్గొన్నారు. అలాగే భారతీయ జనతా పార్టీ నాయకులు గోపాల్, రామలింగం, కేశవులు, ప్రవీణ్ కుమార్, ఈశ్వరయ్య, నవీన్ తదితరులు హాజరయ్యారు. డా. వెన్న ఈశ్వరప్ప చేసిన ఈ విరాళం ఆలయ కళ్యాణోత్సవానికి మరింత శోభను చేకూరుస్తుందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు.

# భట్రాజుల కుటుంబీకుల ఆధ్వర్యంలో ఘనంగా శ్రీశ్రీశ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి 47వ జాతర మహోత్సవాలు



**ప్రత్తిపాడు,(జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ సత్తెమ్మ తల్లి 47వ జాతర మహోత్సవాలు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో కన్నుల పండుగగా జరుగుతున్నాయి.ఆఖరి రోజు బుధవారం శ్రీశ్రీశ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి భారీ ఊరేగింపు (సాగనంపే) కార్యక్రమం కేరళ వాయిద్యాలతో,పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.అలాగే 5 రోజుల పాటు జరిగే కార్యక్రమాలకు సహకరించిన గ్రామ ప్రజలకు ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియచేశారు.ఈ మహిమ గల శ్రీశ్రీశ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారిని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా,ప్రత్తిపాడు ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం,భట్రాజుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు చక్రాల ఫకీర్ రాజులతో పాటు పలువురు ప్రముఖులు దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.వీరికి ఆలయ కమిటీ సభ్యులు కంఠంస్ఫూర్తి సత్తిపండు,రాజబాబు,బుజ్జి,సత్తిరాజు, వీరవెంకట,హరిబాబు, శ్రీనివాసరాజు,జనపనేని చెలంరాజు తదితరులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు.శ్రీశ్రీశ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్న భట్రాజుల కుటుంబీకులను పలువురు అభినందించారు.

# పుష్ప సురేష్ శర్మకు ఉత్తమ నటుడు అవార్డు



**కాత్రేనికోన జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** కాత్రేనికోనకు చెందిన ప్రముఖ సినీ కళాకారుడు "పుష్ప " సురేష్ శర్మ ఆల్ ఇన్ వన్ టాలెంట్ కేటగిరిలో బెస్ట్ ఆర్టిస్ట్ అవార్డుకు ఎంపికయ్యారు. రుద్ర బెస్ట్ హెల్పింగ్ ఫౌండేషన్ నిర్వహించిన అవార్డులలో భాగంగా సురేష్ శర్మ కు ఈ పురస్కారం దక్కింది . హైదరాబాద్ సత్యసాయి నిగమామగమ్ లో జరిగిన కార్యక్రమంలో వివిధ రంగాల్లో రాణిస్తున్న నిష్ణాతులకు రుద్ర ఫౌండేషన్ అవార్డులు అందజేసింది. ప్రముఖ సినీ నటుడు సమీర్ ఈ పురస్కారాన్ని సురేష్ శర్మ కు బంగారు నంది అవార్డు అందజేయడంతో పాటు ఘనంగా సత్కరించారు . అందజేసారు . రేడియో , టీవి , సినీ , డబ్బింగ్ కళారంగాలతో పాటు ఫోటోగ్రఫీలో ప్రతిభ చూపిన పుష్ప సురేష్ శర్మను ఈ యేడాది ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ చైర్మన్ పి. భూలక్ష్మీ తెలిపారు . ఈ సందర్భంగా బంగారు నందితో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేసారు . గత నాలుగు దశాబ్దాలుగా కళారంగాన్నే నమ్ముకున్న తనకు రుద్ర ఫౌండేషన్ అందించిన పురస్కారం మరువలేనిదని పుష్ప సురేష్ శర్మ అన్నారు . ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాసరావు,కార్యదర్శి అరుణ కుమారి , డిప్యూటి కమీషనర్ రామదాసు పలువురు టీవీ సిని కళాకారులు , రాజకీయ నాయకులు ?అధికారులు పాల్గొన్నారు .

# షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం...!



**కొయ్యూరు, అల్లూరి జిల్లా జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని షార్ట్ సర్క్యూట్ కారణంగా రెండు పూరిల్లు దగ్ధమయ్యాయి. బంగారంపేట పంచాయితీ బంగారం పేటలో ఉదయం నాలుగు గంటల సమయంలో కొప్పు సన్యాసిరావు కి చెందిన పురిల్లు దగ్ధమై సర్వం కోల్పోయారు . అలాగే నల్లగొండ పంచాయితీ నల్లగొండ కొత్త వీధి గ్రామానికి చెందిన సంపరి నూక రత్నం ఉపాధి పనుల నిమిత్తం వెళ్ళగా సుమారు ఎనిమిది గంటల సమయంలో పురిల్లు దగ్ధమై కట్టుబట్టలతో మిగిలారు . వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

# శాంతి భద్రతలకు ఆటంకం కలిగించదు...!

గిరిజనులకు పలు సూచనలు ఇస్తున్న కొయ్యూరు సీఐ,ఎస్ఐ



**కొయ్యూరు, అల్లూరి జిల్లా జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** శాంతి భద్రతలకు ఆటంకం కలిగించవద్దని కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు, ఎస్సై కిషోర్ వర్మ అన్నారు. మంగళవారం మండలంలోని కొమ్మిక పంచాయితీ తుమ్మల బంధ గ్రామాన్ని సందర్శించి గిరిజనులతో సమావేశమయ్యారు ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసరావు ఎస్సై కిషోర్ వర్మ మాట్లాడుతూ... రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై, మహిళలపై జరుగుతున్న ఆదిత్యాలపై జరుగుతున్న దాడులను, గంజాయి వంటి మత్తు పదార్థాల వైపు యువత దూరంగా ఉండాలని, వాటి వల్ల బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని, వాటి వల్ల వచ్చే అనర్థాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కొమ్మిక సర్పంచ్ సూరిబాబు, వైయస్సార్సీపి నేత సుధాకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక నాయకుడు మచ్చా మురళీ మోహన్ 14వ వర్ధంతి.



**యానం జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** యానాం రీజెన్సీ సిరామిక్ వర్కర్స్ యూనియన్ నాయకుడు మచ్చా మురళీమోహన్ 14వ వర్ధంతి కార్యక్రమాన్ని యానం రీజెన్సీ కర్మాగారం మెయిన్ గేట్ వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి యూనియన్ నాయకులు కాకినాడ సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషు బాబ్జి మరియు కార్మికులు పాల్గొన్నారు మచ్చా మురళి మోహన్ భార్య దుర్గ జెండా ఆవిష్కరణ చేయడం జరిగినది. అనంతరం మచ్చా మురళీమోహన్ చిత్రపటానికి దువ్వా శేషు బాబ్జి మరియు కార్మికులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శేషు బాబ్జి మాట్లాడుతూ రీజెన్సీ కార్మికుల ఉన్నంతకాలం మురళీమోహన్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించాలని, మురళీమోహన్ మనందరిలో బ్రతికే ఉన్నాడని ఆయన ఆశయం కోసం మనందరం కృషి చేయాలని,రీజెన్సీ కర్మాగారం అధినేత జి.ఎన్ నాయుడు కార్మికులకు ఇవ్వాల్సిన బకాయి భూమును త్వరగా ఇవ్వాలని,కార్మికు లందరికీ ఇండ్లస్థలాలు ఇచ్చిన భూమిని త్వరలో పంచి పెట్టాలని తెలిపారు. పాండిచ్చేరి ప్రభుత్వం ఈరోజు వరకు మచ్చా మురళి కుటుంబానికి నష్టపర చెల్లించక పోవడం దురదృష్ట కరమని,యానం పాలకులు-అధికారులు నష్టపరిహారం ఇప్పించడంలో విఫులమయ్యారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రెటరీ విల్సన్, జాయింట్ సెక్రటరీ సాంబశివరావు,జి. దుర్గా ప్రసాద్, రామేశ్వరరావు, దుర్గారావు,మురళీమోహన్,వర్మ, వీరబాబు, సత్యనారాయణ,బంగా రాజు,ఏడుకొండలు, తదితర కార్మికులు పాల్గొన్నారు.

# 20 మంది యువకులు పల్నాడు జిల్లా అధ్యక్షులు ఏలూరి శశి కుమార్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరిక



**చిలకలూరిపేట జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా బిజెపిలోకి నూతన చేరికలు చిలకలూరిపేట పట్టణ నుండి నరసరావుపేట వరకు సుమారు 15 కార్లలో ర్యాలీగా వెళ్లి పల్నాడు జిల్లా అధ్యక్షులు ఏలూరు శశి కుమార్ సమక్షంలో పల్నాడు జిల్లా బీజేపీ కార్యాలయంలో సుమారు 20 మంది బచ్చు శరణ్ కుమార్ నాయకత్వంలో బిజెపిలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా అధ్యక్షులు ఏలూరి శశికుమార్ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శివ నాగేశ్వరరావు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నభట్ల ఆదిత్య మరో ప్రధాన కార్యదర్శి ఘంటా విజయ్ భాస్కర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు ఆదిలక్ష్మి చిలకలూరిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు వరికూటి నాగేశ్వరరావు బీజేవైఎం ఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుల్లుగుజ్జు మహేష్ చిలకలూరిపేట పట్టణ ఉపాధ్యక్షులు కోట చంద్ర నాయుడు బీజేవైఎం నాయకులు బీజేవైఎం పట్టణ అధ్యక్షులు తెల్లబాటి మనోహర్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ వంకాయలపాటి వంశీ పట్టణ మాజీ అధ్యక్షుడు దడబడ పుల్లయ్య బీజేపీ నాయకులు కోమటి వాసు మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ మహబూబ్ సుభాని పట్టణ కార్యదర్శి గుమ్మా బాలకృష్ణ బీజేపీ పార్టీ లో నూతనంగా చేరిన బచ్చు శరణ్ కుమార్ మరియు వారి మిత్ర బృందం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గాయపడ్డ విలేకరిని పరామర్శించిన సీఐ ఎస్ఐ సిపిఐ నేతలు



**కొయ్యూరు అల్లూరు జిల్లా జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** మండలంలో ప్రముఖ దినపత్రికలో విధులు నిర్వహిస్తున్న పాలపర్తి సత్యనారాయణ వారం రోజుల క్రితం కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న వ్యక్తిని కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్సై కిషోర్ వర్మ భారత కమ్యూనిస్టు పార్టీ అల్లూరు జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ సిపిఐ బృందం పరామర్శించారు. మండలంలో నడింపాలెం గ్రామంలో నివాసముంటున్న పాలపర్తి సత్యనారాయణ ను మంగళవారం పరామర్శించి ఓదార్చారు. కారు ప్రమాదం గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిఐ మాట్లాడుతూ డాక్టర్లు ఇచ్చే సూచనలు సలహాలు తప్పనిసరిగా పాటిస్తూ ఉండాలని అన్నారు. తమ నుండి ఏ అవసరం ఏర్పడిన తమకు సమాచారం అందివ్వాలని సత్యనారాయణకు సూచించారు.గాయపడ్డ విలేకరిని పరామర్శించిన సీఐ ఎస్ఐ సిపిఐ కొయ్యూరు సిపిఐ కార్యదర్శి ఉల్లి సూరిబాబు అల్లూరి జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరవాడ దేముడు వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు వియ్యపు నానాజీ మాజీ సర్పంచ్ గుమ్మా రాంబాబు పాల్గొన్నారు


Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

అఖండ భూమి

బుధవారం 28-01-2026

## మున్సిపల్ నామినేషన్ కేంద్రంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ డి.జానకి ఐపీఎస్




**మహబూబ్ నగర్. జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ బుధవారం ప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ మున్సిపల్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ ప్రక్రియను శాంతియుతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా సజావుగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన భద్రతా చర్యలపై జిల్లా ఎస్పీ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా నామినేషన్ కేంద్రం మరియు పరిసర ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాట్లు పకడ్బందీగా అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు. నామినేషన్ కేంద్రానికి వచ్చే అభ్యర్థులు, ప్రతిపాదకులు, మద్దతుదారులు వేర్వేరు మార్గాల ద్వారా రాకపోకలు సాగించేలా ప్రణాళిక రూపొందించాలని, అనధికార గుంపులు చేరకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా తగిన పోలీస్ సిబ్బందిని నియమించాలని తెలిపారు. అలాగే సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. నామినేషన్ ప్రక్రియ నిబంధనల ప్రకారం జరగాలని, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అధికారులకు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.రామాంజుల రెడ్డి, ఎలక్షన్ సెల్ డీఎస్పీ గిరి బాబు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్యతో పాటు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో మున్సిపల్ నామినేషన్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో బందోబస్తు ఏర్పాట్లతో సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ డి.జానకి ఐపీఎస్ తెలిపారు.

## కృష్ణ తాత జాతరలో సేవా భారతి సేవలు



**గండీడ్, జనవరి 27 . (అఖండ భూమి న్యూస్ ) :** మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం పగిడ్యాల్ గ్రామంలో మూడు రోజుల పాటు నిర్వహించిన కృష్ణ తాత జాతరలో సేవా భారతి ఆధ్వర్యంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ సభ్యులు సేవాభావంతో పాల్గొన్నారు.జాతరకు హాజరైన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సుమారు ముప్పై మంది స్వయంసేవకులు క్రమశిక్షణతో సేవలు అందించారు. దర్శనానికి వచ్చిన భక్తులను క్యూలో నిలబెట్టి సజావుగా దర్శనం కల్పించారు. అలాగే అన్నదాన కార్యక్రమంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా స్వయంసేవకులు దగ్గరుండి ఏర్పాట్లు చేశారు. జాతర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో కూడా వారు ప్రత్యేక శ్రద్ధ చూపించారు. ఈ సేవా కార్యక్రమంలో బోయిని కృష్ణయ్య, భీమేష్, మన్సూర్పల్లి రఘు తదితరులతో పాటు మొత్తం ముప్పై మంది స్వయంసేవకులు పాల్గొని జాతరను విజయవంతం చేశారు.ప్రతి ఆదివారం మండలంలోని ఒక దేవాలయాన్ని సందర్శించి ఆ దేవాలయ ప్రాశస్త్యాన్ని వివరించడం, పరిసరాలను పరిశుభ్రం చేయడం, ప్రార్థనలు నిర్వహించడం ఈ బృందం నిత్య కార్యక్రమంగా కొనసాగిస్తోంది. ఈ సేవలకు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బోయిని కృష్ణయ్య, బండారి రఘు, కావలి నర్సింలు, భీమేష్, ఏ కేశవులు, బి రాజు, కటికే హరివర్ధన్, బాలయ్య, బోయిని ప్రకాష్, బంటు గణేష్ తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు




**రాజపేట జనవరి 27. (అఖండభూమి న్యూస్):**యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని పాముకుంట గ్రామానికి చెందిన వెంకటాపురం ఎల్లయ్య ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రంగ నరేష్ గౌడ్ మంగళవారం నాడు ఎల్లయ్య నివాసానికి వెళ్ళి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు....

## 28న కన్యాకపరమేశ్వరి ప్రథమ వార్షికోత్సవం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 28 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి జిల్లా బీబీపేట మండల కేంద్రంలో శ్రీ నగేశ్వర దేవాలయ ఆవరణలో కన్యాక పరమేశ్వరి దేవి ప్రతిష్టించిన విషయం తెలిసిందే. కన్యక పరమేశ్వరి దేవి ప్రథమ వార్షికోత్సవం ఉత్సవాలను ఈనెల 28న వేద బ్రాహ్మణుల మంత్రోత్సవాల మధ్య అంగరంగ వైభవంగా బుధవారం నిర్వహించబడుతుంది. అగ్నిప్రదిష్ట, హోమం, రుద్ర హోమం నిర్వహిస్తారు. ఆలయంకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. మధ్యాహ్నం ఆలయంకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ దైవకార్యాన్ని విజయవంతం చేయాలని ప్రతినిధి బాశెట్టి నాగేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## జై శ్రీమన్నారాయణ భక్త బృందాన్ని సన్మానించిన అర్చకులు



**రాజపేట జనవరి 27. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ మంగళవారం నాడు శ్రీమన్నారాయణ భక్త బృందానికి ఘన సత్కారం చేశారు. ఆలయంలో ప్రతి శనివారం లలిత సహస్ర పారాయణం, శ్రీ వెంకటేశ్వర స్వామి గోవింద నామాలు, హనుమాన్ చాలీసా, సహస్ర పారాయణాలు చేయడంతో పాటు ప్రతి పౌర్ణమిథితిలో భక్తురాలిని వాసగృహంలో సామూహిక పారాయణం, మండలం, పట్టణంలోని పలు దేవాలయాలలో విశేష కార్యక్రమాల సమయంలో పారాయణం చేస్తూ, చిన్నారులల్లో భక్తి భావం పెంపొందిస్తూ, ఆధ్యాత్మిక నిలవుగా రాజపేటను తీర్చిదిద్దేందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న సందర్భంగా చలివేతుల రామకృష్ణ ప్రసాద్ శర్మ చేనేత శాలువాలతో లలిత సహస్ర పారాయణం, ప్రత్యేక పుస్తకాలను అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లాలని కోరారు....

## తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**రాజపేట జనవరి 27. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామానికి సమీపంలో ఉన్న యాదగిరిగుట్ట మండలంలోని చిన్న గౌరాయపల్లి గ్రామానికి చెందిన గుజ్జ సంకీర్తన, వర్షిని లు ఇటీవల కాలంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా మారిన విషయం తెలుసుకున్న రఘునాథపురం బిఆర్ఎస్ పార్టీ కమిటీ తరపున ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని చిన్నారులకు అందజేశారు. చిన్నారుల కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని గ్రామ సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కొండం రాజు, వార్డు సభ్యులు తుంగ అక్షయ్, సతీష్, మాజీ సర్పంచ్ గుర్రం సిద్ధి రాములు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నల్ల అశోక్, బింగి బాలరాజు, భోగ రాజు, కటకం చిన్న వెంకటేష్, పోట్టబత్తిని మల్లికార్జున్, బింగి పాండు, బత్తిని పరుశరాములు, గంజి పాండు, బత్తెం సిద్ధి రాములు, యువజన నాయకులు నాగరాజు, మార్క శివ, సంగిశెట్టి అనిల్, కటకం పృథ్వీరాజ్, గొర్రెంకల అనిల్, మార్క కరుణాకర్, బత్తిని లక్ష్మణ్, గ్రామ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు...

# మోగిన మున్సిపల్ ఎన్నికల నగారా

-షెడ్యూల్ విడుదల చేసిన రాష్ట్ర ఎన్నికల కమిషన్..

-ఓటు హక్కును వినియోగించుకోనున్న 63.976 మంది ఓటర్లు..

-ఈనెల 28 నుండి 30 వరకు నామినేషన్ల స్వీకరణ..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మున్సిపల్ ఎన్నికలకు నగర మోగింది. మంగళవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ కౌముదిని మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేశారు. ఈనెల 28 నుండి 30 సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్ల స్వీకరణ, 31న నామినేషన్ల పరిశీలన, అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తారని, నామినేషన్ల ఉపసంహరణ ఫిబ్రవరి 3 వరకు ఉంటుందని, 11న ఎన్నికలు, 13న ఉదయం 8 నుండి ఓట్ల లెక్కింపు, 16న చైర్మన్, వైస్ చైర్మన్, ఎన్నిక ఉంటుందని ఎస్ ఈ సి షెడ్యూల్ ను విడుదల చేసింది. ఈ ఎన్నికల్లో ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో ఉన్న 63, 976 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

**చైర్మన్ ఆశావహులకు నిరాశే**

19వ వార్డు బీసీ జనరల్ మహిళ రిజర్వేషన్ రావడంతో కాంగ్రెస్ పార్టీ ఆర్మూరు నియోజకవర్గం ఇంచార్జ్ వినయ్ రెడ్డి సతీమణి 19వ వార్డు నుండి కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నట్లు తెలిసింది. ఒకవేళ వినయ్ రెడ్డి సతీమణి విజయం సాధించి కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ సీట్లు వస్తే వినయ్ రెడ్డి సతీమణి చైర్ పర్సన్ అవుతారని కాంగ్రెస్ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతుంది. దీంతో చైర్ పర్సన్ రేసులో ఉన్న ఆశావహులకు నిరాశే మిగులుతుంది.

**నరాలు తెగే ఉత్కంఠ**

ఏ వార్డులో ఏం రిజర్వేషన్ వస్తుందోనని కౌన్సిలర్ గా పోటీ చేసే అభ్యర్థులు ఒక్కొక్కరు రెండు, మూడు సెట్లు వేసి దరఖాస్తు చేసుకున్నారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూలు వచ్చిన ఏ వార్డు నుండి ఎవరికి టికెట్ ఇస్తారో నని కాంగ్రెస్, బిజెపి పార్టీల అభ్యర్థులు బీపీలు పెంచుకుంటున్నారు. ముందుగా టికెట్ ను కన్ఫామ్ చేస్తే టికెట్ రానివారు వేరే పార్టీలు మారకుండా ఉంటారని నామినేషన్ల ఉపసంహరణ రోజు 3 న, పార్టీ బీఫాం ఇస్తారని సమాచారం.

**2026 ఎన్నికల్లో స్పీడు తగ్గిన కారు**

మున్సిపల్ ఎన్నికల్లో కారు స్పీడు చాలా మట్టుకు తగ్గింది. ఎక్స్ లెటర్ ఇచ్చిన కారు పరిగెత్తడం లేదు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో






కాంగ్రెస్, బిజెపి పార్టీల అభ్యర్థులు ఒక్కో వార్డు నుండి ఇద్దరు, ముగ్గురు పోటీ పడుతుంటే బిఆర్ఎస్ పార్టీకి పోటీ చేసే అభ్యర్థులు లేక కారు స్పీడు తగ్గింది. ఎన్నికల నగారా మోగిన చాలా వార్డుల్లో బిఆర్ఎస్ నుండి పోటీ చేయడానికి అభ్యర్థులు కరువయ్యారు. ఇలాంటి పరిస్థితుల్లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఎంత వరకు కారును రిపేర్ చేస్తారో చూడాల్సిందే.

# కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా నల్లగొండ ప్రభుత్వ పాఠశాల

విద్యలో విప్లవానికి నాంది పలికి

నల్లగొండ బొట్టుగూడ పాఠశాల...

**నల్లగొండ జనవరి 27. (అఖండభూమి న్యూస్):** నల్లగొండ నడి బొడ్డున ఉన్న బొట్టుగూడలో ఒక చరిత్ర మంగళవారం నాడు తిరగ రాయబడింది. దెబ్బ ఏళ్ళుగా సొంత భవనం లేని ఆ ప్రభుత్వ పాఠశాల ప్రస్తుతం కార్పొరేట్ పాఠశాలలకే సవాలు విసిరేస్తాయికి ఎదిగింది. ఆట బొమ్మలతో శిశు తరగతులు, కంప్యూటర్ ల్యాబ్ లతో ఉన్నత విద్య, ఆడియో, వీడియో పాటలతో ఆధునిక బోధనలు, విలువలు, సృజనాత్మకత అనుభవాత్మక విద్యకు పెద్దపీట వేస్తుంది. ఇవన్నీ ఇకపై నల్లగొండ బొట్టు కూడా లోని కోమటిరెడ్డి ప్రభుత్వ పాఠశాలలో సాధారణమే కాబోతున్నాయి. ప్రభుత్వ పాఠశాలలో తొలిసారిగా వాల్డర్ఫ్ విద్యా విధానం విద్య అనేది పాఠ్యపుషాకాలకే పరిమిత కాకుండా, విద్యార్థి వ్యక్తిత్వాన్ని మలిచే ప్రక్రియ గా ఉండాలన్న ఆలోచనతో ప్రభుత్వ పాఠశాలలో తొలిసారిగా వాల్డర్ఫ్ విద్యా విధానాన్ని ఇక్కడ అమలు చేయబోతున్నారు. సృజనాత్మకత, అనుభవం, విలువల ఆధారిత బోధనతో విద్యార్థుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ఈ విధానం రూపుదిద్దుకుంటుంది. 8 కోట్లతో నాలుగు అంతస్తుల ఆధునిక భవనం కోమటిరెడ్డి ప్రతీక్ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో




బొట్టుగూడ (ప్రకాశం బజార్) జి ప్లస్ త్రీ అంతస్తులతో ప్రాథమిక భవనాన్ని నిర్మించారు. సుమారు 600 మంది విద్యార్థులు చదువుకునేలా ప్రతి అవసరాన్ని ముందే అర్చన వేసి ఈ నిర్మాణం చేపట్టారు. 36 ఏసీ గదులు, కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాల అయినప్పటికీ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో సౌకర్యాలు కల్పించడం గొప్ప విషయం. కంప్యూటర్లతో కూడిన డిజిటల్ బోర్డులు, ఆధునిక ల్యాబ్ లు, మినీ ఆడిటోరియం, విశాలమైన గ్రంథాలయం పై అంతస్తులు ఆడిటోరియం, వ్యాధులను ఏర్పాటు ద్వారా విద్యార్థులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది అని చెప్పడంలో సందేహం లేదు. చిన్నారులకు ఆటతో కూడిన విద్య శిశు తరగతుల కోసం ప్రత్యేకంగా ఆట బొమ్మలతో లాభాలను ఏర్పాటు చేయడం గమనార్హం. ఆటలోనే విద్య, విద్యలోనే ఆనందం అనే భావనకు ఇది ప్రత్యక్ష ఉదాహరణగా నిల్వనుంది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే సంకల్పంతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ పాఠశాల భవనానికికి ఈ రకంగా వ్యవహరించారు. పనుల పర్యవేక్షణ బాధ్యతను ఈ పాఠశాల ఉపాధ్యాయులు సలీంకు అప్పగించగా, గత 16 నెలలుగా ఆయన ప్రతిరోజు పనులను పర్యవేక్షిస్తూ ఈ భవనాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దారు. వేలాది జీవితాలకు వెలుగులు నింపిన విద్యాలయం ఇప్పటికే ఈ పాఠశాలల నుండి చదువుకొని దేశ, విదేశాలలో ఉన్నత హోదాలో ఉన్న వేలాది మంది విద్యార్థులు ఉన్నారు. ప్రస్తుతం సొంత భవనం కల నెరవేయడంతో పాటు ఈ పాఠశాల నుండి మరింత ప్రతిభవంతులు రాబోతున్నారు నమ్మకాన్ని ప్రతి ఒక్కరు వ్యక్తం చేస్తున్నారు. రేపటి భవిష్యత్తుకు మంగళవారం నాడు ఉదయం 9 గంటలకు మంత్రి వెంకటరెడ్డి ఈ అత్యాధునిక పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. ఇది కేవలం ఒక పాఠశాల భవనం కాదు, ప్రభుత్వ విద్యకు కొత్త దిశను చూపించే విద్యా విప్లవం అనడంలో సందేహం లేదు. ఇంతటి మహోన్నతమైన పాఠశాల రూపకల్పన చేసిన మంత్రి వెంకటరెడ్డి సేవలను ప్రతి ఒక్కరు కొనియాడుతున్నారు...


# దేవరకద్రలో ఇసుక మాఫియా రాజ్యం

కోయిల్ సాగర్ కింద వాగుల్ని ఖాళీ చేస్తున్న ఇసుక మాఫియా

పగలు హిటాచీలు... రాత్రి భారత్ బెంజ్?లు...

దేవరకద్రలో ప్రభుత్వ సంపద దోపిడీపై ఎమ్మెల్యే జీఎంఆర్ మౌనం

పెద్ద రాజమూర్, బండర్ పల్లి వాగుల్లో అక్రమ తవ్వకాలు




**మహబూబ్ నగర్. జనవరి 27 . (అఖండ భూమి న్యూస్) :** మహబూబ్?నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలో ఇసుక మాఫియా ఆగడాలు రోజురోజుకు తీవ్రరూపం దాలుస్తున్నాయి. కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ పరిధిలోకి వచ్చే ఊక చెట్టు వాగు, పెద్ద రాజమూర్ వాగు, బండర్?పల్లి వాగు ప్రాంతాలు ప్రస్తుతం అక్రమ ఇసుక తవ్వకాలకు అడ్డాగా మారినట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. పగటిపూటలో హిటాచీలు, భారీ యంత్రాలతో వాగుల్ని నిబంధనలు, అనుమతులు లేకుండానే తవ్వేస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి.వాగుల నుంచి తీసిన ఇసుకను సమీపంలోని వ్యవసాయ పొలాల్లో డంపింగ్ చేస్తున్నా సంబంధిత శాఖల నుంచి స్పందన లేకపోవడంపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీని వల్ల వాగుల సహజ ప్రవాహం దెబ్బతిని, భూగర్భ జలమట్టం గణనీయంగా పడిపోతోందని చెబుతున్నారు. రాత్రి వేళల్లో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారుతోంది. భారత్ బెంజ్ లారీలు, టిప్పర్లతో ప్రతిరోజూ కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్టు సమాచారం. చెక్?పోస్టులు, పర్యవేక్షణ వ్యవస్థలు ఉన్నప్పటికీ ఈ వాహనాలు ఎలాంటి అడ్డంకులు లేకుండా తిరుగుతుండటం అనేక సందేహాలకు తావిస్తోంది. ఈ అక్రమ ఇసుక దందా దేవరకద్ర నియోజకవర్గంలో బహిరంగంగానే కొనసాగుతుండటంతో, స్థానిక ఎమ్మెల్యే పాత్ర, పర్యవేక్షణ బాధ్యతలపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధిగా, నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ కార్యకలాపాలపై స్పందించడం, అధికార యంత్రాంగాన్ని కదిలించడం ఎమ్మెల్యే యొక్క ప్రాథమిక బాధ్యతగా స్థానికులు పేర్కొంటున్నారు. ఇంత పెద్ద స్థాయిలో పగలు--రాత్రి ఇసుక తవ్వకాలు, రవాణా జరుగుతున్నా ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు కనిపించకపోవడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోంది. ఎమ్మెల్యే ఈ అంశంపై ఏ విధంగా స్పందిస్తారు అధికారులతో సమీక్షలు, తనిఖీలు ఎందుకు జరగడం లేదు అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. కోయిల్ సాగర్ కింద ఉన్న వాగుల్లో జరుగుతున్న అక్రమ తవ్వకాల వల్ల పర్యావరణ సమతుల్యత తీవ్రంగా దెబ్బతింటోంది. వాగులు ఖాళీ కావడంతో వర్షాకాలంలో వరద ప్రమాదం పెరుగుతుందని, మరోవైపు ఎండాకాలంలో తాగునీరు, సాగునీటి సమస్యలు తీవ్రతరమవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది కేవలం చట్ట ఉల్లంఘన మాత్రమే కాకుండా, భవిష్యత్తు తరాలపై పడుతున్న ప్రభావంగా ప్రజలు భావిస్తున్నారు. దేవరకద్ర నియోజకవర్గంలో ఇసుక మాఫియాపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ తవ్వకాల్లో పాల్గొన్న హిటాచీలు, లారీలను సీజ్ చేయడంతో పాటు, బాధ్యత వహించాల్సిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ముఖ్యంగా స్థానిక ఎమ్మెల్యే స్వయంగా చొరవ తీసుకొని ఈ అక్రమాలకు చెక్ పెట్టాలని ప్రజలు ఆశిస్తున్నారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించకపోతే, కోయిల్ సాగర్ కింద ఉన్న వాగులు పూర్తిగా నశించి, ప్రాంత భవిష్యత్తే ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

## బిజెపి వార్డు సభ్యులకు ఘన సన్మానం

'సేవరత్న' డా. వెన్న ఈశ్వరప్ప చేతుల మీదుగా అభినందనలు



**గండీడ్. జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** గండీడ్ మండలం, వెన్నచేడు గ్రామానికి చెందిన బిజెపి పార్టీ వార్డు సభ్యులుగా ఎన్నికైన కాకి ఆంజనేయులు స్వామి, ఒగ్గు నరేష్?లను 'సేవరత్న' అవార్డు గ్రహీత, ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. వెన్న ఈశ్వరప్ప శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డా. వెన్న ఈశ్వరప్ప మాట్లాడుతూ, రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. గ్రామాభివృద్ధి కోసం అందరూ ఐక్యంగా పనిచేస్తేనే నిజమైన ప్రగతి సాధ్యమవుతుందన్నారు. పార్టీ భేదాలు పక్కనపెట్టి ప్రతి ఒక్కరూ గ్రామ సంక్షేమంలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా పరిగి నియోజకవర్గ కన్వీనర్ తుప్ప విజయకుమార్, మండల ఉపాధ్యక్షులు గడ్డమీద మల్కయ్య, మాజీ మండల ఓబిసి మోర్చా అధ్యక్షులు చాకలి బాలయ్య, గ్రామ బూత్ అధ్యక్షులు భూకలి శ్రీనివాస్, శక్తి కేంద్రం ఇంచార్జి నరేందర్, బిజెపి నాయకులు గోపాల్, రామలింగం, మండల సోషల్ మీడియా ఇంచార్జి వనపల్లి నవీన్ కుమార్?తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించండి

మాజీ ఎమ్మెల్యే గొంగిడి....



**యాదగిరిగుట్ట జనవరి 27.(అఖండభూమి న్యూస్):** ఫిబ్రవరి 11న జరిగే మున్సిపల్ ఎన్నికలలో నిరంతరం ప్రజల పక్షాన నిలబడి, పట్టణాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో గల ప్రశాంత్ నగర్, యాదవ్ నగర్ లో ఆమె బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల పక్షాన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయలేక కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. నిరంతరం ప్రజల పక్షాన నిలిచే బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు ద్వారానే పట్టణం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## రామారెడ్డిలో ఆరోగ్య రక్త పరీక్ష శిబిరం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా రామారెడ్డిలో గ్రామ పంచాయతీ సహకారంతో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి పర్యవేక్షణలో వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్ స్కీమ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో మంగళవారం ఆరోగ్య, రక్త పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పి హెచ్ సి వైద్యులు సురేష్, లింకు వర్కర్ స్కీమ్ డిఆర్పి సుధాకర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. సుఖ వ్యాధులపై నిర్లక్ష్యం చేయరాదన్నారు. హెచ్ఐవి వ్యాధిగ్రస్తులపై చిన్న చూపు చూడరాదన్నారు. శిబిరంలో 79 మంది రక్త పరీక్షలు చేసుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచ్ హన్మోల్ల నవీన్, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, ల్యాబ్ టెక్నీషియన్ పవన్, వార్డు సభ్యులు, వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్ వరలక్ష్మి, ఆరోగ్య సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కాల్వపల్లి గ్రామాన్ని సందర్శిస్తాను

గ్రామ సర్పంచ్కు హామీ ఇచ్చిన ఎస్పీ ఆకాంక్ష యాదవ్....



**రాజపేట జనవరి 27.(అఖండభూమి న్యూస్):** రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాల ద్వారా విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని ఈ సందర్భంగా ఎస్పీ పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తలకు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనాలను నడిపేటప్పుడు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు చరవాణిలో సంభాషణ చేయకూడదని అన్నారు. ప్రభుత్వ నియమాలను పాటిస్తూ వాహనాలను నడపడం వలన ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించవచ్చునని చెప్పారు. ఈ సందర్భంగా రాజపేట మండలంలోని కాల్వపల్లి సర్పంచ్ ఇంజ లక్ష్మి నరేష్ ఎస్పీతో మాట్లాడుతూ గ్రామంలో నిర్వహించే ఇంజ నరసయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఇంజ నరసయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన దారులకు ఉచితంగా హెల్మెట్ పంపిణీ చేనున్నట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎస్పీ హాజరవుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు మెందు రత్నమాల భాస్కర్ రెడ్డి, రంగ నరేష్, రాంజీ, నరేష్, తదితరులు పాల్గొన్నారు....

# ఇస్కాన్ ఆధ్వర్యంలో భగవద్గీత పుస్తకాల పంపిణీ

**ప్రతిభావంతులకు ఎలక్ట్రికల్ సైకిళ్లు, విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాల అందజేత....**





**రాజపేట జనవరి 27. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని బేగంపేట గ్రామంలో గల శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో మంగళవారం నాడు హరే రామ, హరే కృష్ణ భక్త బృందం అధ్యక్షులు చెడదీప్ సత్యనారాయణ ఆధ్వర్యంలో పెంపొందించే లక్ష్యంతో ఒక విశేష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇస్కాన్ హ్యాబిట్స్ నుండి ముఖ్య అతిథులుగా సరితా మాతాజీ, సుభాషిని హాజరై విద్యార్థులకు భగవద్గీత ప్రాముఖ్యతను వివరించారు. ఇస్కాన్ బృందం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం చేపట్టిన భగవద్గీత గంధం ఆధారిత వ్యాల్యూ ఎడ్యుకేషన్ ఓపెన్ బుక్ ఎగ్జామినేషన్ను నిర్వహించనున్న సందర్భంగా బేగంపేట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో పాటు రాజపేట ప్రభుత్వ గురుకుల పాఠశాల చదువుతున్న విద్యార్థులకు భవద్గీత గ్రంథాలను అందజేశారు. ఈ ఓపెన్ బుక్ ఎగ్జామును జనవరి 30వ తేదీలోపు హైదరాబాదు నుండి ఇస్కాన్ హ్యాబిట్స్ కార్యాలయానికి పంపించాలని నిర్వాహకులు సూచించారు. భగవద్గీతను చదువుతూ సమాధానాలు రాసే విధానంలో నిర్వహించే ఈ పరీక్ష పై విద్యార్థులు విశేష ఆసక్తి చూపారని తెలిపారు. ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లాకు ఒక పాఠశాల నుండి ఎంపికైన విద్యార్థులకు ఎలక్ట్రికల్ సైకిలు బహుమతిగా అందించనున్నట్లు చెప్పారు. పరీక్షల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి వ్యాల్యూ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ అందించనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ చిన్న వయసునుండే భగవద్గీత బోధనలు విద్యార్థుల జీవితాలలో నైతిక విలువలు, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. భౌతిక విద్యుత్ తో పాటు విలువాదారిక ఆధ్యాత్మిక విద్య కూడా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# 100% ఉత్తీర్ణతే లక్ష్యం కృషి చెయ్యాలి:జిల్లా విద్యాశాఖాధికారి.రేణుక.



**యర్రగొండపాలెం,జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని జి హెచ్ యస్ యర్రగొండపాలెం పాఠశాలలో మంగళవారం నాడు వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.జిల్లా విద్యా శాఖాధికారి రేణుక ముఖ్య అతిధిగా హాజరై ఉపాధ్యాయులు చెప్పే సూచనలు పాటించాలని ఒక క్రమబద్ధమైన టైంటేబుల్ ఏర్పాటు చేసుకుని చదివితే మంచిఫలితాలు సాధించవచ్చన్నారు.ఇప్పటికే 100 రోజుల కార్యక్రమం జిల్లా లో చక్కగా నిర్వహించారనీ, ఇక మిగిలిన కొన్నిరోజులు చక్కటి ప్రణాళికతో చదవాలనీ 100% ఉత్తీర్ణతే లక్ష్యంగా చదవాలనీ , ఉపాధ్యాయులు చక్కని శిక్షణనివ్వాలన్నారు.పరీక్షలంటే భయం లేకుండా చదివిన విషయాలన్నీ బాగా గుర్తుకు తెచ్చుకోవాలనీ,తోటి విద్యార్థులతో వివాదాలకు వెళ్లకుండా,స్నేహపూర్వక వాతావరణం ఉండేలా చూసుకోవాలన్నారు.విద్యార్థులయొక్క కృషి అంతా ఫలితాలలో వ్యక్తమవుతుందని రాష్ట్రంలోనే ప్రధమ స్థానంలో నిలిచి మంచిఫలితాలతో జిల్లాకు,మండలానికీ పాఠశాలకు, తల్లిదండ్రులకుమంచిపేరు తీసుకుని రావాలనీ పిలుపునిచ్చారు.అనంతరం జిల్లా ఉప విద్యాధికారి యం. శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు ఎంత బాగా చదివినా పరీక్షలలో చూపే ప్రదర్శన ద్వారానే ఫలితాలు వస్తాయనీ,వార్షికోత్సవ కార్యక్రమంలో చక్కని ప్రతిభ చూపించారనీ కార్యక్రమంలో చిన్నారులు వినూత్న ప్రదర్శనలు ఆకట్టుకున్నాయనీ,ఇక్కడ చూపిన ఉత్సాహం పరీక్షలలో కూడా చూపించి మంచి ఫలితాలు తీసుకుని రావాలన్నారు.ఇప్పుడున్న కొద్ది సమయం ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు.ఎంఈఓఆంజనేయులు మాట్లాడుతూ సంవత్సరమంతా ఎంత చదివామన్నదికాదు మంచి ఫలితాలు సాధించామన్నది ముఖ్యమనీ,చదవటం అందరూ చదువుతారు కానీ పరీక్షలు కొందరే బాగా రాయగలుగుతారు.అదే ఫలితాలు వస్తాయన్నారు.విద్యార్థులు ఒక ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని,టీవీలు,సెల్ ఫోన్లు,సినిమాలతో సమయాన్ని వృధా చేసుకోరాదని మంచి ఫలితాలతో బంగారు భవితకు బాటలు వేసుకోవాలన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాశిం మాట్లాడుతూ పాఠశాలకు వచ్చి చిన్నారులను ఆశీర్వదించిన డిఇఓ రేణుకా దేవి,డివైఇఓ యం . శ్రీనివాసులు,యంఇఓలు ఆంజనేయులు,మల్లూ నాయక్,భాస్కర్,ఇందిరా ప్రసాద్ ప్రధానోపాధ్యాయులు హేమ్లానాయక్,సీ హెచ్ వెంకటేశ్వర్లు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాశిం మాట్లాడుతూ సంవత్సరమంతా ఎన్నో అల్లర్లు,తమాషాగా సాగినప్పటికీ పరీక్షలు రాయాల్సిందేననీ , ఆ ఫలితాలే భవిష్యత్తుకు బాటలు వేస్తాయనీ,మంచి ఫలితాల కోసం ఈ వున్న కొద్దికాలం ఉపయోగించుకోవాలనీ,ఉపాధ్యాయుల సూచనలు పాటించాలనీ తెలిపారు.వివిధ మండల విద్యాధికారులు , పాఠశాలసిబ్బంది హాజరై విద్యార్థులు మంచిఫలితాలతో మంచి భవిష్యత్తు కు బాటలు ఏర్పాటు చేసుకోవాలని ఆశాభావం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు,వేషధారణలు , నాటికలు చాలా సందేశాత్మకంగా,ఉత్సహవంతంగా ప్రదర్శించి చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాలలో ఎస్ఎంసి చైర్మన్ రసూల్ ఖాన్,వైస్ చైర్మన్,పాఠశాలల సిబ్బంది,ఉపాధ్యాయులు విద్యార్థులపై చూపిన శ్రద్ధ,సహకారం మరిచిపోలేనిదని ప్రధానోపాధ్యాయులు సిబ్బందిని అభినందించారు.

# ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు, శుభాకాంక్షలు తెలిపిన తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ శ్రీ డి. నరసింహ కిషోర్ ఐ.పీ.ఎస్

**రాజమహేంద్రవరం; జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** ఇన్ ఛార్జి జిల్లా కలెక్టర్ శ్రీ వై. మేఘా స్వరూప్ గౌరవ వందనం స్వీకరణ, జాతీయ జెండా ఆవిష్కరణ. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రాజమహేంద్రవరం ఆర్ట్స్ కాలేజ్ మైదానంలో నిర్వహించిన రిపబ్లిక్ డే పరేడ్-2026 కార్యక్రమం ఘనంగా జరిగింది. ముందుగా ఆర్ట్స్ కాలేజ్ సభా ప్రాంగణానికి చేరుకున్న జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ డి. నరసింహ కిషోర్ ఐ.పీ.ఎస్., పోలీసు దళాలు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం సభా ప్రాంగణానికి చేరుకున్న ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇన్?ఛార్జి జిల్లా కలెక్టర్ శ్రీ వై. మేఘా స్వరూప్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తదనంతరం పరేడ్ కమాండర్ జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్?స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ పి. సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరేడ్?ను పరిశీలించి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై మేఘా స్వరూప్ జిల్లా ప్రగతి పై సందేశం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ... ఈరోజు భారత దేశానికి రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు మాత్రమే కాదు.. దేశం సర్వసత్తాక, సార్వభౌమత్వ దేశంగా మారిన రోజు కూడా. ఇదో చరిత్రాత్మక ఘట్టం. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత పౌరులుగా ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా, ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా నడుచుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ "గణతంత్ర దినోత్సవ" శుభాకాంక్షలు... తెలియజేశారు. ఈ సందర్భంగా మన దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ. సమానత్వం,



సౌభ్రాతృత్వం, ఐక్యత ,సామాజిక న్యాయం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. పరేడ్ నిర్వహణ బాధ్యతలు నేపథ్యంలో పరేడ్ నిర్వహణకు మొత్తం ఇన్?చార్జిగా శ్రీ ఎల్. చెంచి రెడ్డి (ఆఎసిశ్రీ. ఆ=) గారు, పరేడ్ ఇన్?ఛార్జిగా శ్రీ టి.వి.ఆర్.కె. కుమార్, (డిఎస్పీ,ఆ=) గారు బాధ్యతలు నిర్వర్తించారు.లి ఈ కార్యక్రమం ద్వారా పోలీసు, హోమ్ గార్డ్స్, ఎన్?సీసీ, ఎన్?ఎస్?ఎస్, రెడ్ క్రాస్ బృందాల క్రమశిక్షణ, సేవాభావం, దేశభక్తి స్పష్టంగా ప్రతిబింబించిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎమ్మెల్యే శ్రీ జ్యోతుల నెహ్రూ గారు, రుడా చైర్ పర్సన్ శ్రీ బొడ్డు వెంకటరమణ చౌదరి గారు, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ టి సీతారామ మూర్తి గారు, న్యాయ మూర్తులు, పలువురు ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఘోర రోడ్డు ప్రమాదం






**పుల్లలచెరువు జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలంలోని గారపెంట గ్రామానికి చెందిన చెంచు గిరిజన తాటి బై స్వామి , తాటి సాంబయ్య అనే వ్యక్తులు మంగళవారం సాయంత్రం ఐదు గంటలకి పుల్లలచెరువు నుంచి గారపెంటకి వెళుతుండగా రహదారిపై ఘోర ప్రమాదం జరిగినది. రహదారిపై బ్రిడ్జి వద్ద బైక్ అదుపుతప్పి కింద పడటంతో తాటి బై స్వామి, తాటి సాంబయ్య అనే వ్యక్తులకి తీవ్రంగా గాయాలయ్యాయి స్థానిక ప్రజలు వన్ జీరో ఎయిట్ ఎమర్జెన్సీ అంబులెన్స్ కి కాల్ చేయవాగా వెంటనే అంబులెన్స్ సిబ్బంది పుల్లల చెరువు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వెంటనే ప్రభుత్వ సిబ్బంది చికిత్స చేశారు. మెరుగైన వైద్యం కోసం ఎర్రగొండపాలెం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కి తరలించారు. ఈ ఘటనపై ప్రాంత ప్రజలు వివరిస్తూ అతివేగం ప్రమాదకరమని హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని మన జాగ్రత్తలో మనం అదుపు తప్పకుండా రోడ్డు క్రాస్ చేయకుండా ఎదురు వాహనాలు వచ్చేటప్పుడు జాగ్రత్తగా వహించి టూ వీలర్ గానీ ఫోర్ వీలర్ గాని డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ఫోన్ మాట్లాడకుండా హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని పలు సూచనలు వివరించారు.

## ధర్మవరంలో కల్తీ వంట నూనె గుట్టురట్టు చేసిన ప్రత్తిపాడు పోలీసులు

**--చాకచక్యంగా వ్యవహరించి పట్టుకున్న ఎస్సై లక్ష్మీకాంతంను అభినందించిన ఉన్నతాధికారులు**



**ప్రత్తిపాడు, జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం శివారున అక్రమంగా తయారీ చేస్తున్న కల్తీ వంట నూనె తయారీ కేంద్రంపై ప్రత్తిపాడు పోలీసులు దాడులు నిర్వహించారు.జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఆదేశాలతో పెద్దాపురం డిఎస్పీ శ్రీహరిరాజు,సిఐ బిఎస్ అప్పారావు పర్యవేక్షణలో ఎస్సై లక్ష్మీకాంతం ఆధ్వర్యంలో కల్తీ వంట నూనె తయారీకి పాల్పడుతున్న నిందితుని అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుండి 75 కల్తీ నూనె డబ్బాలను,తయారీకి ఉపయోగిస్తున్న 4 క్రూడాయిల్ డబ్బాలు,తయారీకి ఉపయోగిస్తున్న పరికరాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేస్తున్న మీడియా సమావేశంలో డిఎస్పి శ్రీహరి రాజు మాట్లాడుతూ అక్రమ ధనార్జనే ధ్యేయంగా ఎఫ్ కె పాలెం గ్రామానికి చెందిన బండారు ఫణి ప్రసాద్,ధర్మవరం శివారున జంతువుల కొవ్వు,క్రూడ్ ఆయిల్ కలిపి మరగబెట్టి కల్తీ వంట నూనె తయారు చేసి,ఇచ్చాపురంకి చెందిన వెంకటేశ్వర ట్రేడర్స్,యజమాని సంతోషి శ్రీనివాస్ దాస్,రాజమండ్రికి చెందిన యండి ఇర్ఫాన్ లతో ఒప్పందం కుదుర్చుకొని గత నాలుగు నెలలుగా ఆప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నట్లు తెలిపారు.నిందితుడితో పాటు మరో 8మంది ఈ అక్రమ దందాలో కొనసాగుతున్నారని వారిని త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని తెలిపారు.నిందితుడిని రిమాండ్ కు తరలిస్తామని అన్నారు.ప్రత్తిపాడు సిఐ బిఎస్ అప్పారావు సూచనలతో అక్రమ కల్తీ వ్యాపార దందాను చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై లక్ష్మీకాంతం మరియు సిబ్బందిని డిఎస్పి శ్రీహరి రాజు అభినందించారు.ప్రజలు నకిలీ పదార్థాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు.అక్రమ వ్యాపారాలకు ఎవరు పాల్పడినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## గంగవరం గ్రామ పంచాయతీ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**రౌతులపూడి జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** రౌతులపూడి మండలం గంగవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ సైపురెడ్డి కనకలక్ష్మీ రమణ హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కనకలక్ష్మీ రమణ మాట్లాడుతూ ఎందరో స్వతంత్ర సమరయోధుల పోరాట పటిమతో భారతదేశానికి స్వతంత్రం సిద్ధించిందని అనంతరం 1950లో భారతదేశానికి రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు గా భారతదేశ గణతంత్ర దినోత్సవం,జరుపుకుంటున్నామని ప్రతి ఒక్కరు దేశానికి ఎంతో కొంత సేవ చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాశాల సూర్యనారాయణ మూర్తి మరియు సోమారౌతు చెంచుబాబు పంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్ డిజిటల్ అసిస్టెంట్ మల్లిబాబు వెటర్నరీ అసిస్టెంట్ రాము ఏఎన్ఎం అనార్కలి వెల్ఫేర్ అసిస్టెంట్ రాజేశ్వరి అగ్రికల్చర్ అసిస్టెంట్ కిషోర్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ రగ్బీ కోచ్ గా తొగర్చేడు ఉపాధ్యాయుడు



**క్రిష్ణగిరి జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** జాతీయ రగ్బీ క్రీడ కోచ్ గా తొగర్చేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులు ఎంపికయ్యారని యుటిఎఫ్ మండల శాఖ కమిటీ సభ్యులు తెలిపారు.2025-26 సంవత్సరానికి సంబంధించి 69వ జాతీయ పాఠశాల క్రీడా పోటీలు దేశ రాజధాని ఢిల్లీలోని త్యాగరాయ స్టేడియం లో ఈ నెల 30 నుండి ఫిబ్రవరి 3వ తేది వరకు జరగనున్నాయి. అండర్ -19 బాల బాలికల విభాగంలో జరిగే పోటీలకు కోచ్ గా పిఈటి శ్రీనివాసులు వ్యవహరిస్తున్నారు. యుటిఎఫ్ శాఖ సభ్యులుగా ఉన్న పిఈటి శ్రీనివాసులు జాతీయ రగ్బీ మ్యాచ్ లకు కోచ్ ఎంపిక అవడం పట్ల మండల యూటీఎఫ్ శాఖ గౌరవాధ్యక్షులు నాగరాజు మండల శాఖ సీనియర్ నాయకులు డి. రాములు, కె. తాయప్ప, హమీద్ భాష, మండల ప్రధాన కార్యదర్శి రాజేష్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు నాగరాజు, చిన్న శేషన్న తదితరులు అభినందనలు తెలిపారు.

## వైయస్సార్సీపి ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర మహోత్సవములు



**రాజమహేంద్రవరం జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని స్థానిక గోకవరం బస్టాండ్ అంబేద్కర్ కాంస్య విగ్రహము వద్ద, వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షులు వాసంశెట్టి గంగాధర్, బిల్డర్ చిన్న ఆధ్వర్యంలో, గణతంత్ర ఉత్సవాలు ఘనంగా జరిగాయి, బ్రిటీష్ పాలకుల పరిపాలన నుండి విముక్తి పొందిన తరువాత ఎభారతదేశ పౌరులందరిని ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో నడిపించడానికి, హక్కులు తో పాటు సంపూర్ణ స్వేచ్ఛను, సమానత్వాన్ని, లౌకికత్వాన్ని, న్యాయాన్ని పూర్తిస్థాయిలో ఒక హక్కుగా కల్పిస్తూ ప్రతి పౌరుడు దేశ సేవకు, దేశాభివృద్ధికి పాటుపడేలా దిశ నిర్దేశం చేసింది.పవిత్ర గణతంత్ర దినోత్సవ శుభ సందర్భంగా దేశ రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మరియు రాజ్యాంగ నిర్మాణంలో భాగస్వాములైన ఇతర ప్రముఖులను స్మరించుకుంటూ దేశ సమైక్యత, సమగ్రత, సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు జాతి, కుల, మత, ప్రాంత, భాషా భావనలకు అతీతంగా దేశాభివృద్ధికి ఐక్యంగా కృషి చేసేందుకు మనందరం రాజ్యాంగ స్ఫూర్తితో పునరంకితం అవుదాం అన్నారు, ఈ కార్యక్రమంలో సిటీ సెక్రెటరీ కట్ట వెంకటేష్, 24 వ వార్డు ఇన్చార్జ్ ఖడ్గం చిన్న, గుడివాడ అప్పారావు 6వ వార్డు, బూర కనక లింగేశ్వరరావు, గౌరీ శంకర్, ఉండ్రాజు వరపు సూర్య, యూత్ మండల ప్రెసిడెంట్, సంకు సత్యరాజు 2వ వార్డ్ ప్రెసిడెంట్, తదితరులు పాల్గొన్నారు,

## దేశవ్యాప్తంగా చేసే సమ్మెని జయప్రదం చేయండి





**బూర్గంపాడు, జనవరి 27 (అఖండ భూమి న్యూస్):** ఫిబ్రవరి 12 న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని బూర్గంపాడు మండలంలో సమ్మె నోటీసులు గ్రామపంచాయతీ సారపాక కార్యదర్శి మహేష్ కు సర్పంచ్ కు గుగులోత్ కిషోర్ శివరాం నాయక్ సమ్మె నోటీసు అందించటం జరిగింది.సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శిఏజే రమేష్,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, సిఐటియు కన్వీనర్ పాండవుల రామనాథం, మంగళవారం సారపాక పంచాయతీలో సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఏజే రమేష్ మాట్లాడుతూ...29 కార్మిక చట్టాలని నాలుగు లేబర్ కోడ్ లతో కార్మికులపై పెనుబారం మోపుతున్న మోడీ సర్కార్, అదేవిధంగా మహాత్మా గాంధీ పేరుతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పేదలకు అందకుండా ఉపాధిని మరుగున పడేస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును మార్చి విబి జి రామోజీ అనే పేరుతో తీసుకొచ్చి ఉపాధి కార్మికులకు నిధులు లేకుండా చేస్తున్న మోడీ సర్కార్,అంతేకాదు విత్తన చట్టం ద్వారా రైతులపై కనపడని దాడి చేస్తున్న మోడీ ఆ విధానాలకు వ్యతిరేకంగా ప్రతిఘటిద్దం మోడీ సర్కార్ లేబర్ కోడ్స్ అమలు విత్తనం చట్టం ఉనికిలోకి గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు దేశంలోనే మొత్తం కష్టజీవులు పై ఒక్కుమ్మడిగా దాడికి ఒడికట్టింది మోడీ ప్రభుత్వం విధానాలని తిప్పి కొట్టడం తప్ప మరో ప్రత్యయం లేదు మనం అందుకు సన్నద్ధంమవుదాం 15 కార్మిక రంగాలు పిలుపునిచ్చాయి. ఈ సమ్మె విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి కార్మికుల పైన ఉందని బత్తుల వెంకటేశ్వర్లు ఆర్థిక సంక్షోభంలో ప్రజల కొనుగోలు శక్తి రోజు రోజుకి దిగజారి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక హక్కులని విధానాలని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు యాకోబు,సురేష్,భాష,వెంకటమ్మ శ్రీను,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ పిఆర్వో ఆదిమూలం సురేష్ జన్మదిన వేడుకలు



**యాదగిరిగుట్ట జనవరి 27. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణం, తుర్కపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పిఆర్వో ఆదిమూలం సురేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. యాదగిరిగుట్ట పట్టణంలోని బీర్ల ఐలయ్య కార్యాలయ సిబ్బంది, తుర్కపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, ఆత్మీయులు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించి, శాలువా కప్పి, కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు.....

## పని దినాల సమస్యలను పరిష్కరించాలి

**బ్యాంకు ఉద్యోగుల సమ్మె...**



**ఆలేరు జనవరి 27. (అఖండభూమి న్యూస్):** యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్ పిలుపుమేరకు బ్యాంకు ఉద్యోగులు మంగళవారం నాడు సమ్మెకు దిగారు. ఐదు రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని గ్రామీణ బ్యాంకు రీజినల్ బిజినెస్ కార్యాలయం ఎదురుగా బ్యాంకు ఉద్యోగులు సమ్మె చేశారు, జిల్లాలోని వివిధ ప్రాంతాలలో చేపట్టిన సందర్భంగా ప్రజలకు ఇబ్బంది కలిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వారానికి ఐదు రోజుల పని దినాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత 14 సంవత్సరాలుగా ఐదు రోజుల పని విధానం ఉన్నదని గుర్తు చేశారు. 12వ వేతన ఒప్పందంలో ఇండియన్ బ్యాంకు అసోసియేషన్ ఆమోదించినప్పటికీ భారత ప్రభుత్వం నేటికీ ఆమోదించకుండా జాప్యం చేయడం తగదని అన్నారు. ఐదు రోజుల పని దినాన్ని వెంటనే అమలు చేసి, బ్యాంకు ఉద్యోగులకు లైఫ్ బ్యాలెన్స్ను సమన్వయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి ఆఫీస్ రీజినల్ కార్యదర్శి ఎం విక్రమ్, ఏసీ ఎంప్లాయి రీజినల్ కార్యదర్శి చిరంజీవి, ఆఫీస్ అటెండెన్స్ రీజినల్ కార్యదర్శి జే ఆంజనేయులు, అధికారులు, కమిటీ సభ్యులు ఎన్ అన్వర్లాల్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేసిన డౌటే ఫౌండేషన్



**రాజపేట జనవరి 27. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన శ్రీరాముల ఎల్లమ్మ ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న గౌటే ఫౌండేషన్ అధినేత గౌటే లక్ష్మణ్ మంగళవారం నాడు మృతురాలి నివాసానికి వెళ్లి బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు ఎర్ర గోకుల కృష్ణ, చింతలకోటయ్య, కొత్త కనకయ్య, కూతురు లింగం, శ్రీరాములు మల్లేశం, మల్యాల భరత్, పీర్లపల్లి భానుచందర్, గౌడ నాగరాజు, గుర్రం శ్రవణ్ కుమార్, రేగు రాములు, గౌటే అరుణ్, ప్రశాంత్, కోయ కనకయ్య, భాస్కర్, గౌటె కృష్ణ, మృతురాలి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## వీధి కుక్కల దాడిలో చిన్నారికి గాయాలు




**హైదరాబాద్ జనవరి 27. (అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని ఖైరతాబాద్ లో వీధి కుక్కల దాడిలో యూకేజీ చదువుతున్న చిన్నారి పాక శౌర్వి తీవ్రంగా గాయపడి రాంబో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా చిన్నారి తల్లిదండ్రులు వీధి కుక్కలను నిషేధించాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు బహుమతులను అందజేసిన సర్పంచ్ మధు




**రాజపేట జనవరి 27. (అఖండభూమి న్యూస్):** 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వయోవృద్ధుల కోసం బాధ్యత ఎవరిది అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు మంగళవారం నాడు బహుమతులను ప్రధానం చేశారు. మొదటి బహుమతిని పదవ తరగతి చదువుతున్న రిషిత, ద్వితీయ బహుమతిని ఎనిమిదవ తరగతి చదువుతున్న శేరీష్మ, తృతీయ బహుమతిని పదవ తరగతి చదువుతున్న స్నేహలతలు గెలుపొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ కోయ మధు, ఉప సర్పంచ్ నమిల కేదారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తడక రాజు, మాజీ ప్రధానోపాధ్యాయులు మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ లు విజేతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు దాచేపల్లి రాజు, టాస్కా మండల అధ్యక్షుడు వల్ల దామోదర్, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు....

## లారీ ఢీకొని గర్భిణీ వైద్యురాలు మృతి



**వరంగల్ జనవరి 27. (అఖండభూమి న్యూస్):** వరంగల్ జిల్లా హంటర్ రోడ్డులో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో 9 నెలల గర్భిణీ అయిన వైద్యురాలు మరణించిన విషయం పలువురిని కంటతడి పెట్టించింది. ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు డాక్టర్ను లారీ ఢీకొట్టడంతో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. వివరాల ప్రకారం కొలంబియా హాస్పిటల్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మమత (33) విధులు ముగించుకుని తన నివాసానికి తిరిగి వెళుతున్న సమయంలో హంటర్ రోడ్డులో వేగంగా వచ్చిన లారీ ఆమెన్ ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన డాక్టర్ మమతను స్థానికులు వెంటనే వైద్యం కోసం హాస్పిటల్ కు తరలించినప్పటికీ, చికిత్స పొందుతూ ఆమె మరణించారు. డాక్టర్ మమత 9 నెలల గర్భిణీ కావడంతో ఈ ఘటన మరింత విషాదంగా మారింది. విషయం తెలుసునా వెంటనే ఆమె కుటుంబ సభ్యులు, సహచర్లు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. సంఘటన ఆ స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. లారీ డ్రైవర్ను అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు. ఈ ప్రమాదం పట్ల వైద్య వర్గాలు, స్థానికులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. హంటర్ రోడ్డులో ట్రాఫిక్ నియంత్రణ, భద్రత చర్యలు మరింత కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు....